మనసు చెప్పినట్లు
మనం వినడం కాదు,
మనం చెప్పినట్లు మనసు
వినేలా చేసుకోవాలి

\- గౌతమ బుద్ధుడు

TS-11-0036701

# నేటి చర్చ

జాతీయ తెలుగు దిన పత్రిక

**విలేకరులు కావలెను**

ప్రజా సమస్యలపై స్పందించే తత్వం మీకుందా..? సమాజంలో జరుగుతున్న అన్యాయాలకు, అక్రమాలకు అక్షర రూపమిచ్చి బాధితులకు అండగా నిలబడే ధైర్యం మీకుందా..? మీకోసమే చర్చన్యూస్ ఎదురుచూస్తోంది. కలం బలంతో ముందుకు సాగుదాం. తెలంగాణ వ్యాప్తంగా చర్చ దినపత్రికలో రాష్ట్రం, జిల్లాలు, నియోజకవర్గ, మండలాల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఉత్సాహవంతులైన యువతి, యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

నేటి చర్చ జాతీయ తెలుగు దిన పత్రిక

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 99666 41155

తెలంగాణ , సంపుటి : 01 సంచిక : 46 గురువారం, అక్టోబర్ 15, 2026 , పేజీలు - 12 వెల : 2/-

### కనకదుర్గమ్మను దర్శించుకున్న

## రాష్ట్రపతి ముర్ము

\- ప్రత్యేక పూజల అనంతరం వేదాశీర్వచనం..
రాష్ట్రపతికి ఆలయ అధికారుల సత్కారం




### కల్తీ నెయ్యి కేసులో రూ.130 కోట్ల

## ఆస్తులు జప్తు

\- తిరుమల లడ్డూ
వ్యవహారంలో కీలక పరిణామం







### బతుకమ్మ నాటికి

## ఇందిరమ్మ ఇళ్లు

అర్హులందరికీ పారదర్శకంగా కేటాయింపు: మంత్రి పొంగులేటి




### అమెరికాలో పని అనుమతుల

## పొడిగింపు రద్దు

\- భారతీయ ఉద్యోగులపై ప్రభావం




### ప్రపంచ పారిశ్రామికవేత్తలుగా

# ఎదగాలి

\- యువత, మహిళలకు ప్రభుత్వ సహకారం: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్,అక్టోబర్ 14 :** తెలంగాణ పారిశ్రామికవేత్తలు ఇతర సంస్థలకు సేవలందించే స్థాయి నుంచి ఎదిగి, ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడులు పెట్టే పారిశ్రామికవేత్తలుగా మారాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషించేలా వ్యాపారాలను విస్తరించాలని సూచించారు. యువతతోపాటు మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అవసరమైన సహకారం అందిస్తుందని స్పష్టం చేశారు. బుధవారం హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో నిర్వహించిన సమాఖ్య వాణిజ్య సదస్సు2026ను ఆయన ప్రారంభించారు. మహిళల భాగస్వామ్యం పెరిగిన దేశాలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

మిగతా2లో...

### పర్యాటక కేంద్రంగా

## అచ్చంపేట

\- నల్లమల అభివృద్ధితో ప్రాంతానికి కొత్త కళ.. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



**అచ్చంపేట,అక్టోబర్ 14 :** నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట ప్రాంతాన్ని భవిష్యత్తులో ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. నల్లమలలో ఎత్తైన రహదారి మార్గం, కృష్ణానదిపై వంతెన, బుల్లెట్ రైలు మార్గానికి సంబంధించిన ప్రతిపాదిత పనులు కార్యరూపం దాలిస్తే ఈ ప్రాంతానికి మరింత ప్రాధాన్యం పెరుగుతుందని పేర్కొన్నారు. బుధవారం అచ్చంపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణతో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.మన్ననూరు వద్ద రూ.53.84 కోట్ల వ్యయంతో నిర్మించనున్న విద్యుత్ ఉపకేంద్రానికి, అమ్రాబాద్ నుంచి మద్దిమడుగు వరకు చేపట్టనున్న రహదారి విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు.

మిగతా2లో...

### సింగరేణిలో అవినీతి పెరిగింది..

## ఉత్పత్తి తగ్గింది

\- కార్మిక గర్జన సభలో కేటీఆర్ ఆరోపణలు

### ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా

## భారీ ర్యాలీ

\- రెండు లక్షల మందితో
హైదరాబాద్‌లో ప్రదర్శన: మహేశ్ కుమార్ గౌడ్






**గోదావరిఖని,అక్టోబర్ 14 :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సింగరేణి సంస్థలో అవినీతి పెరిగిపోయిందని, బొగ్గు ఉత్పత్తి గణనీయంగా తగ్గిందని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. బుధవారం గోదావరిఖనిలోని జవహర్‌లాల్ స్టేడియంలో నిర్వహించిన సింగరేణి కార్మిక గర్జన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. కార్మికుల వల్ల సంస్థకు నష్టం జరగలేదని, ప్రభుత్వ విధానాలే సింగరేణి ప్రస్తుత పరిస్థితికి కారణమని విమర్శించారు. **70 నుంచి 58 మిలియన్ టన్నులకు తగ్గిన ఉత్పత్తి** భారత రాష్ట్ర సమితి ప్రభుత్వ హయాంలో 2023లో



### ఓటర్ల జాబితా సవరణపై సుప్రీంకోర్టును

## ఆశ్రయించిన ఓవైసీ

ఓటర్ల హక్కులకు భంగం కలగకూడదని వ్యాజ్యం

**హైదరాబాద్,అక్టోబర్ 14 :** ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను సవాలు చేస్తూ ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఓటర్ల పేర్ల తొలగింపు, కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియలో

### కవలలు పుట్టినా 180 రోజుల

## ప్రసూతి సెలవు

మహిళా ఉద్యోగికి అనుకూలంగా ఉన్నత న్యాయస్థానం తీర్పు



# ప్రపంచ పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణలో మహిళలకు రూ.61 వేల కోట్ల మేర బ్యాంకు అనుసంధాన రుణాలు అందించినట్లు తెలిపారు. మహిళలను ప్రజా రవాణా బస్సులు, ఇంధన విక్రయ కేంద్రాలు, సౌర విద్యుత్ కేంద్రాల నిర్వహణలో భాగస్వాములను చేస్తున్నామని వివరించారు.**తెలంగాణకు భారీ ఆర్థిక లక్ష్యాలు**2034 నాటికి తెలంగాణను ఒక లక్ష కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు లక్షల కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని రేవంత్‌రెడ్డి వెల్లడించారు. దేశ స్థూల దేశీయోత్పత్తిలో ప్రస్తుతం తెలంగాణ వాటా ఐదు శాతంగా ఉందని, దానిని పది శాతానికి పెంచేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు.

రాష్ట్రాన్ని ప్రపంచ పెట్టుబడులకు ఆకర్షణీయమైన గమ్యస్థానంగా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు.రాష్ట్రాన్ని మూడు ప్రాంతాలుగా విభజించి భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి ప్రణాళికలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. నూతన పారిశ్రామిక విధానంలో యువత, మహిళలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పెట్టుబడిదారులకు ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు.**అభివృద్ధిలో సమాఖ్యల పాత్ర కీలకం**ఆధునిక కాలంలోనూ సమాఖ్యల పాత్ర ఎంతో ముఖ్యమని ముఖ్యమంత్రి అన్నారు. అనుభవజ్ఞుల విజయగాథలను భద్రపరిచి, కొత్త తరానికి అందించాలని సూచించారు. యువత సినిమా, రాజకీయాలు సహా వివిధ రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. ఎన్నికల సమయంలోనే రాజకీయాలు పరిమితం కావాలని, ఆ తర్వాత అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, అధికార పక్షం, ప్రతిపక్షం పరస్పర సహకారంతో ముందుకు సాగాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఉపసభాపతి కె. రఘురామకృష్ణరాజు, ఎంపీలు కె. లక్ష్మణ్, వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, దానం నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ నాటికి ఇందిరమ్మ ఇళ్లు

**హైదరాబాద్, అక్టోబర్ 14 :** అర్హులైన పేదలకు రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్లను కేటాయిస్తామని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. వచ్చే ఏడాది బతుకమ్మ పండుగ నాటికి తొలి విడతలో ఎంపికైన లబ్ధిదారులకు ఇందిరమ్మ టవర్లలో ఇళ్లను అప్పగించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. మేడ్చల్ నియోజకవర్గంలోని పోచారంలో ఇందిరమ్మ టవర్ల నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు.తొలి విడతలో మేడ్చల్ నియోజకవర్గానికి చెందిన 480 మంది లబ్ధిదారులను ఎంపిక చేసినట్లు మంత్రి వెల్లడించారు. బహిరంగ లాటరీ ద్వారా పారదర్శకంగా గృహాలను కేటాయిస్తామని, లబ్ధిదారులకు ఇంటితోపాటు భూమిలో వాటాపై హక్కులు కల్పిస్తామని చెప్పారు. గృహాల రిజిస్ట్రేషన్‌ను ఉచితంగా చేయనున్నట్లు తెలిపారు.హైదరాబాద్ పరిధిలోని పట్టణ ప్రాంతాల్లో తొలి విడతగా లక్ష ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం 23 నియోజకవర్గాల్లో టెండర్ల ప్రక్రియ పూర్తయినట్లు మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా తొలి విడతలో 4.50 లక్షల ఇళ్లను మంజూరు చేయగా, ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల ఆర్థిక సాయం అందిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు 2.20 లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణం పూర్తయిందని, రెండో విడతలో మరో 2.50 లక్షల ఇళ్లను మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు.గత ప్రభుత్వ హయాంలో అసంపూర్తిగా మిగిలిన రెండు పడకగదుల ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు అందిస్తున్నామని మంత్రి చెప్పారు. ఆయా కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు రూ.440 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు.

# యాసంగిలో వరి సాగు తగ్గే అవకాశం

### - పశుగ్రాసం కొరత రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి: మంత్రి తుమ్మల

**హైదరాబాద్, అక్టోబర్ 14 :**

రానున్న యాసంగి కాలంలో వరి సాగు విస్తీర్ణం తగ్గే అవకాశం ఉన్నందున పశుగ్రాసం కొరత ఏర్పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. పంట వ్యర్థాలను కాల్చకుండా పశు గ్రాసంగా వినియోగించేలా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు.వానాకాలంలో లభించే పశుగ్రాసాన్ని కొనుగోలు చేసి నిల్వ చేయాలని, జిల్లాల్లో పశుగ్రాసం అందుబాటులో ఉండేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. బుధవారం హైదరాబాద్‌లో ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొ నేందుకు అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఆయన ఈ సూచ నలు చేశారు.వ్యవసాయంలో నూతన సాంకేతికతను వినియో గించి రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి తెలిపారు.

# సింగరేణిలో అవినీతి పెరిగింది.. ఉత్పత్తి తగ్గింది

(మొదటి పేజీ తరువాయి)

సింగరేణి సంస్థ 70 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయగా, 202526 ఆర్థిక సంవత్సరంలో ఉత్పత్తి 58 మిలియన్ టన్నులకు పడిపోయిందని కేటీఆర్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బంధువుల జోక్యం, పైమట్టి తొలగింపు పనుల ఒప్పందాల్లో జాప్యం కారణంగా ఉత్పత్తికి ఆటంకాలు ఏర్పడ్డాయని ఆరోపించారు. సింగరేణిని బలహీనపరిచి ప్రైవేటీకరణకు మార్గం సుగమం చేయాలని ప్రభుత్వం చూస్తోం దని విమర్శించారు.**రూ.60 వేల కోట్ల బకాయిలు ఎప్పుడు చెల్లిస్తారు?** సింగరేణికి ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలు సుమారు రూ.60 వేల కోట్లకు చేరాయని కేటీఆర్ అన్నారు. సంస్థ వద్ద గతంలో భారీగా నిధులు ఉండేవని, ప్రస్తుతం అప్పులు తెచ్చుకునే పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. మూసీ నది అభివృద్ధికి భారీగా నిధులు కేటాయిస్తున్న ప్రభుత్వం సింగరేణి బకాయిలను ఎందుకు చెల్లించడం లేదని ప్రశ్నించారు. బొగ్గు ఉత్పత్తి తగ్గడంతో విద్యుత్ సరఫరాపైనా ప్రభావం పడుతోందని అన్నారు. **కార్మికుల సమస్యలు పరిష్కరించాలి** సింగరేణి కార్మికులకు లాభాల్లో వాటాను పెంచిన ఘనత తమ ప్రభుత్వానిదేనని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వం కార్మికుల సంక్షేమాన్ని పట్టించుకోవడం లేదని ఆరోపించారు. వైద్య మండలి సమావేశాలను ప్రతి నెలా మూడుసార్లు నిర్వహించి, అర్హులకు వారసత్వ ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. సంస్థకు లేదా కార్మికులకు నష్టం జరిగితే భారత రాష్ట్ర సమితి చూస్తూ ఊరుకోదని, అవసరమైతే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.సింగరేణి తెలంగాణకు కీలకమైన ప్రభుత్వ రంగ సంస్థ అని పేర్కొన్న కేటీఆర్.. సంస్థను కాపాడుకోవడం, కార్మికుల హక్కులను పరిరక్షించడం అందరి బాధ్యత అని అన్నారు. ఈ సభలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, పాడి కౌశిక్‌రెడ్డి, కోవ లక్ష్మి, మాజీ ఎమ్మెల్యేలు బాల్క సుమన్, చందర్ పాల్గొన్నారు.

# కవలలు పుట్టినా 180 రోజుల ప్రసూతి సెలవు

### • మహిళా ఉద్యోగికి అనుకూలంగా ఉన్నత న్యాయస్థానం తీర్పు

**హైదరాబాద్,అక్టోబర్ 14 :** మొదటి ప్రసవంలో కవలలు జన్మించినప్పటికీ, రెండో ప్రసవా నికి 180 రోజుల ప్రసూతి సెలవు మంజూరు చేయా ల్సిందేనని తెలంగాణ ఉన్నత న్యాయస్థానం కీలక తీర్పు ఇచ్చింది. నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండలం మఖ్దంపూర్ పాఠశాలలో ఉపాధ్యాయు రాలిగా పనిచేస్తున్న వి. నర్మదకు అనుకూలంగా న్యాయస్థానం ఉత్తర్వులు జారీ చేసింది. ఆమెకు రెండో ప్రసవానికి 180 రోజుల సెలవు మంజూరు చేయడంతోపాటు, ఆ కాలానికి పూర్తి వేతనం చెల్లించాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించింది. నర్మద రెండో ప్రసవం కోసం 2026 సెప్టెంబరు 21న ప్రసూతి సెలవుకు దరఖాస్తు చేసుకున్నారు. అయితే, ఆమెకు మొదటి ప్రసవంలోనే కవలలు జన్మించడంతో ఇద్దరు పిల్లలు ఉన్నారని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇద్దరి కంటే తక్కువ మంది పిల్లలు ఉన్న మహిళా ఉద్యోగులకే ప్రసూతి సెలవు వర్తిస్తుందని పేర్కొంటూ ఊట్కూర్ మండల విద్యాశాఖ అధికారి ఆమె దరఖాస్తును తిరస్కరించారు. దీంతో తనకు సెలవు నిరాకరిస్తూ జారీ చేసిన ఉత్తర్వులను సవాలు చేస్తూ నర్మద ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పింఛను పథకం ఉద్యోగుల సంఘం సహకారంతో ఆమె న్యాయస్థానంలో వ్యాజ్యం దాఖలు చేశారు. నర్మద తరఫున సీనియర్ న్యాయవాది ఖాసీం భాషా వలి వాదనలు వినిపించారు. ప్రభుత్వ ఉద్యోగంలో చేరకముందు జరిగిన మొదటి ప్రసవంలో కవలలు జన్మించినప్పటికీ, రెండో ప్రసవానికి ప్రసూతి సెలవు పొందేందుకు ఆమెకు అర్హత ఉందని న్యాయస్థానం




దృష్టికి తీసుకెళ్లారు. ఇదే అంశంపై గతంలో వెలువడిన తీర్పులను కూడా ప్రస్తావించారు.ఇరుపక్షాల వాదనలు పరిశీలించిన న్యాయస్థానం, ప్రసూతి సెలవుల నిబంధనలను మహిళల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని అమలు చేయాలని స్పష్టం చేసింది. కవలలు జన్మించడం సహజమైన జీవ ప్రక్రియ అని, అది మహిళ నియంత్రణలో ఉండే అంశం కాదని పేర్కొంది. కుటుంబ నియంత్రణ నిబంధనల పేరుతో మహిళలకు లభించే మాతృత్వ హక్కులను కుదించలేమని వ్యాఖ్యానించింది.తమిళనాడులో ఇదే అంశంపై వెలువడిన తీర్పు అనంతరం అక్కడి ప్రభుత్వం నిబంధనలను సవరించిన విషయాన్ని న్యాయస్థానం గుర్తుచేసింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా 2025లో సంబంధిత నిబంధనల్లో మార్పులు చేసిన అంశాన్ని ప్రస్తావించింది. ఈ నేపథ్యంలో తొలి ప్రసవంలో కవలలు జన్మించిన మహిళ రెండో ప్రసవానికి కూడా ప్రసూతి సెలవు పొందేందుకు అర్హురాలని స్పష్టం చేసింది. నర్మద సెలవు దరఖాస్తును తిరస్కరిస్తూ అధికారులు జారీ చేసిన ఉత్తర్వులను నిలిపివేసి, 180 రోజుల సెలవు మంజూరు చేయడంతోపాటు ఆ కాలానికి పూర్తి వేతనం చెల్లించాలని ఆదేశించింది.ఈ తీర్పుపై రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పింఛను పథకం ఉద్యోగుల సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు స్థితప్రజ్ఞ, ప్రధాన కార్యదర్శి కల్వాల శ్రీకాంత్, కోశాధికారి నరేష్ గౌడ్, నారాయణపేట జిల్లా నాయకులు కృపాకర్ రెడ్డి, మహాదేవ్, రాఘవేంద్రాచారి, సత్యపాల్, ఊట్కూర్ మండల ప్రధాన కార్యదర్శి భాస్కర్ తదితరులు ఉపాధ్యాయురాలికి అనుకూలంగా తీర్పు రావడం సంతోషకరమని తెలిపారు. ఈ అంశంపై న్యాయస్థానంలో పోరాడి విజయం సాధించిన నర్మదను అభినందించారు.మహిళా ఉద్యోగుల మాతృత్వ హక్కులను పరిరక్షించడంలో ఈ తీర్పు ప్రాధాన్యం సంతరించుకుందని ఉద్యోగ సంఘాల నాయకులు పేర్కొన్నారు. ప్రసూతి సెలవులు తల్లి ఆరోగ్యం, శిశువు సంరక్షణకు ఎంతో అవసరమని తెలిపారు. మహిళా ఉద్యోగుల పట్ల సంక్షేమ దృక్పథంతో వ్యవహరించాలని, నిబంధనలను అమలు చేసే సమయంలో సహజ పరిస్థితులను పరిగణనలోకి తీసుకోవాలని కోరారు.

# కనకదుర్గమ్మను దర్శించుకున్న రాష్ట్రపతి ముర్ము

**విజయవాడ,అక్టోబర్ 14 :**భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము బుధవారం విజయవా డలోని ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న రాష్ట్రపతి అమ్మవారిని దర్శించుకుని అంతరాలయంలో పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆమెకు వేదాశీర్వచనం అందజేశారు. ఆలయ అధికారులు పట్టువస్త్రాలు, శేషవస్త్రం, అమ్మవారి చిత్రపటాన్ని అందించి గౌరవించారు.అంతకుముందు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్నారు. అక్కడ ఆమెకు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, కేంద్ర మంత్రులు కమలేశ్ పాశ్వాన్, పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు నారా లోకేశ్, అనిత, కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లభనేని బాలశౌరి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌లు స్వాగతం పలికారు. రాష్ట్రపతి రోడ్డు మార్గంలో విజయవాడకు చేరుకున్నారు. ఇంద్రకీ లాద్రిపై అమ్మవారి దర్శనానికి వచ్చిన రాష్ట్రపతికి హోంమంత్రి అనిత, ఎంపీ కేశినేని చిన్ని, ఆలయ చైర్మన్ రాధాకృష్ణ, ఈవో శీనా నాయక్ స్వాగతం పలికారు. దర్శనానంతరం రాష్ట్రపతి ఆలయ పరిసరాల్లోని క్యూలైన్లలో ఉన్న భక్తులకు నమస్కరిస్తూ ముందుకు సాగారు. రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో ఆలయ అధికారులు ఆమెకు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి, దర్శన ఏర్పాట్లు చేశారు.శ్రీ కనకదుర్గమ్మ దర్శనం సందర్భంగా నిర్వహించిన పూజలు, అర్చకుల వేదాశీర్వ చనం, ఆలయ అధికారులు అందించిన గౌరవ సత్కారాలు పర్యటనలో ప్రధాన ఘట్టాలుగా నిలిచాయి.

# కల్తీ నెయ్యి కేసులో రూ.130 కోట్ల ఆస్తులు జప్తు

**అమరావతి,అక్టోబర్ 14 :** తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డూ ప్రసాదం తయారీకి కల్తీ నెయ్యి సరఫరా చేశారనే ఆరోపణల కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ వ్యవహారంపై దర్యాప్తు చేస్తున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ బోలేబాబా ఆర్గానిక్ డెయిరీ, శ్రీ వైష్ణవి డెయిరీ, సుకృతి ఫుడ్స్ సంస్థలకు చెందిన రూ.129.85 కోట్ల విలువైన ఆస్తులను తాత్కాలికంగా జప్తు చేసింది. సంస్థల నిర్వాహకులు, వారి కుటుంబ సభ్యులకు చెందిన ఆస్తులపైనా చర్యలు చేపట్టింది.దేవస్థానానికి సుమారు రూ.234.5 కోట్ల విలువైన కల్తీ నెయ్యి సరఫరా చేసినట్లు దర్యాప్తులో వెల్లడైందని అధికారులు తెలిపారు. నెయ్యి తయారీలో శుద్ధి చేసిన పామాయిల్, ఇతర నూనెలు, రసాయన పదార్థాలను వినియోగించి, వాటిని నెయ్యిగా సరఫరా చేసినట్లు ఆరోపించారు. నకిలీ కొనుగోళ్లు, అమ్మకాల ద్వారా లావాదేవీలను నిజమైనవిగా చూపించారని పేర్కొన్నారు. బ్యాంకుల ద్వారా చెల్లించిన మొత్తాలను హవాలా మార్గంలో నగదు రూపంలో వెనక్కి మళ్లించినట్లు అనుమానిస్తున్నారు.ఈ కేసులో బోలేబాబా సంస్థకు చెందిన విపిన్ జైన్, సుకృతి ఫుడ్స్ నిర్వాహకుడు కైలాష్ చంద్ర మంగ్లాను అధికారులు గతంలో అరెస్టు చేశారు. తాజా చర్యతో ఈ కేసులో జప్తు చేసిన, స్వాధీనం చేసుకున్న, నిలిపివేసిన ఆస్తుల మొత్తం విలువ రూ.132.55 కోట్లకు చేరింది. ఈ వ్యవహారంపై దర్యాప్తు కొనసాగుతోంది.

# అమెరికాలో పని అనుమతుల పొడిగింపు రద్దు

**వాషింగ్టన్:అక్టోబర్ 14 :** అమెరికాలో పని అనుమతి పత్రాల గడువు ముగిసిన తర్వాత కూడా గరిష్ఠంగా 540 రోజుల వరకు ఉద్యోగం కొనసాగించే స్వయంచాలక వెసులుబాటును ప్రభుత్వం తొలగించింది. ఈ నిర్ణయంతో హెచ్-1బీ వీసాదారుల జీవిత భాగస్వాములు సహా అర్హతగల వలస ఉద్యోగులకు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది. పునరుద్ధరణ దరఖాస్తులకు ఆమోదం ఆలస్యమైతే ఉద్యోగ విరామం ఏర్పడవచ్చు. దీంతో భారతీయ కుటుంబాల ఆదాయం, ఉద్యోగ భద్రతపై ప్రభావం పడే అవకాశం ఉందని భావిస్తున్నారు.

# ఓటర్ల జాబితా సవరణపై సుప్రీంకోర్టును ఆశ్రయించిన ఓవైసీ

(మొదటి పేజీ తరువాయి)

అనుసరిస్తున్న విధానాలపై ఆయన అభ్యంతరాలు వ్యక్తం చేశారు. ఓటర్ల నమోదు కోసం ఉపయోగించే ఫారం-6లోని కొన్ని నిబంధనలు ఇబ్బందికరంగా ఉన్నాయని పేర్కొన్నారు.ఓటర్ల జాబితాల సవరణ చట్టబద్ధంగా, పారదర్శకంగా జరగాలని ఓవైసీ కోరారు. అర్హులైన ఓటర్ల పేర్లు జాబితా నుంచి తొలగిపోకుండా ఎన్నికల సంఘం తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అభిప్రాయ పడ్డారు. ఎన్నికల సంఘం నిర్ణయాలు, సవరణ ప్రక్రియలో అనుసరిస్తున్న విధానాలపై స్పష్టత అవసరమని పేర్కొన్నారు. ఈ అంశంపై సుప్రీంకోర్టు విచారణ, తదుపరి ఆదేశాలపై ఆసక్తి నెలకొంది.

# పర్యాటక కేంద్రంగా అచ్చంపేట

(మొదటి పేజీ తరువాయి)

పదర మండలం రాయలగండి చెన్నకేశవస్వామి ఆలయం వద్ద రూ.50 లక్షలతో రాజగోపుర నిర్మాణ పనులను ప్రారంభించారు. బల్మూరు, వంగూరు, రామాజిపల్లి, సిద్దాపూర్ ప్రాంతాల్లోనూ విద్యుత్ ఉపకేంద్రాల నిర్మాణ పనులకు సంబంధించిన శిలాఫలకాలను ఆవిష్కరించారు.అచ్చంపేట ప్రాంతంతో తమ కుటుంబానికి 46 ఏళ్ల అనుబంధం ఉందని భట్టి విక్రమార్క తెలిపారు. మారుమూల గ్రామాల్లో విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు కొత్త ఉపకేంద్రాలు, విద్యుత్ స్తంభాలు, కొత్త విద్యుత్ మార్పిడి యంత్రాల ఏర్పాటు వంటి పనులు చేపడుతున్నట్లు వివరించారు. నాణ్యమైన విద్యుత్ సరఫరాతో ప్రజలకు ఇబ్బందులు తగ్గుతాయని చెప్పారు.రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పథకాల ద్వారా ఇప్పటివరకు రూ.1.64 లక్షల కోట్లను పంపిణీ చేసినట్లు ఉప ముఖ్య మంత్రి తెలిపారు. ఉచిత సన్నబియ్యం, రైతు భరోసా, చేయూత పింఛన్లు, ఉచిత విద్యుత్, ఇంది రమ్మ ఇళ్ల పథకాల అమలు వివరాలను వెల్లడించారు. సంక్షేమ పథకాలపై ఎవరితోనైనా చర్చకు సిద్ధంగా ఉన్నానని పేర్కొన్నారు.ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ మన్ననూరులో కొత్త విద్యుత్ ఉపకేంద్రం ఏర్పాటుతో అమ్రాబాద్, పదర మండలాల ప్రజలకు మెరుగైన విద్యుత్ సరఫరా అందు తుందని తెలిపారు. నల్లమల ప్రాంతంలో పర్యాటక అభివృద్ధికి అవసరమైన వసతులు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా భారీ ర్యాలీ

### - రెండు లక్షల మందితో హైదరాబాద్‌లో ప్రదర్శన: మహేశ్ కుమార్ గౌడ్



**హైదరాబాద్,అక్టోబర్ 14 :** ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియకు వ్యతిరేకంగా, కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా కోరుతూ దసరా తర్వాత హైదరాబాద్‌లో రెండు లక్షల మందితో భారీ ప్రదర్శన నిర్వహించనున్నట్లు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా భారీ బహిరంగ సభ కూడా నిర్వహిస్తామని వెల్లడించారు. దక్షిణ భారతదేశంలో అధికారంలో ఉన్న రెండు రాష్ట్రాల్లో సభలు నిర్వహించాలని పార్టీ అధిష్ఠానం నిర్ణయించినట్లు చెప్పారు. బుధవారం నాంపల్లిలోని గాంధీభవన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు.ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కును అడ్డుకోవడం సరికాదని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. ఓటర్ల జాబితాల సవరణలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలపై ఎన్నికల సంఘం సమాధానం చెప్పాలని, బాధ్యత వహించాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోందని తెలిపారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో విశ్వాసం నిలబెట్టేందుకు పారదర్శక చర్యలు అవసరమని పేర్కొన్నారు.

# పాము కాటుతో మృతి చెందిన సురేష్.

### కుటుంబానికి సీఐటీయూ నాయకుల పరామర్శ.




**చర్చ:- అశ్వారావుపేట.** పాము కాటుకు గురై మృతి చెందిన లారీ డ్రైవర్ సురేష్ కుటుంబాన్ని సీఐటీయూ నాయకులు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అశ్వారావుపేట మండలానికి చెందిన మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం మండల నాయకురాలు నీలపాల ఈశ్వరమ్మ ద్వితీయ కుమారుడు సురేష్ లారీ డ్రైవర్‌గా పనిచేస్తూ రాయగఢ్‌లో పాము కాటుకు గురై మృతి చెందారు. ఈ విషాద ఘటనతో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. విషయం తెలుసుకున్న సీఐటీయూ మండల కన్వీనర్ మురహరి రఘు బుధవారం సురేష్ భౌతికకాయాన్ని సందర్శించారు. పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి సురేష్ మృతికి గల పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఈ విషాద సమయంలో కుటుంబానికి సీఐటీయూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

సురేష్ మృతి పట్ల సీఐటీయూ నాయకులు విచారం వ్యక్తం చేశారు. చిన్న వయసులోనే కుటుంబానికి దూరం కావడం బాధాకరమని, మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పిస్తూ, భవిష్యత్తులో అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.

సురేష్ భౌతికకాయానికి నివాళులర్పించిన వారిలో సీఐటీయూ నాయకులు ధర యుగంధర్, పాకనాటి శ్రీను, శంకర్రావు, మల్లేశ్వరావు, దొడ్డకుల రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కూష్మాండ అవతారంలో కొలువుదీరిన కనక దుర్గమ్మ



**జగిత్యాల, అక్టోబర్ 14:చర్చ** కనక దుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో అష్ట లక్ష్మి దేవాలయ ఆవరణలో నిర్వహిస్తున్న దుర్గ శరన్నవరాత్రోత్సవాలలో భాగంగా నాలుగవ రోజు బుధవారం అమ్మవారు కూష్మాండ అవతార శాకాంబరీ అలంకారణలో దర్శనం ఇచ్చారు.. సప్త హారతులతో విశేష కనక దుర్గ అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. ఉదయం నిత్య పూజ, నక్షత్ర హారతి అనంతరం అభిషేకం భవానీ మాతలు, దీక్ష పరులు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు, అనంతరం సప్త హారతులతో కనక దుర్గా అమ్మవారు అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. అనంతరం అమ్మవారి మండపానికి చేరుకున్న భక్తులు బిక్షగా అన్నప్రసాదం స్వీకరించినట్లు కనక దుర్గ సేవ సమితి సభ్యులు తెలిపారు.

# భవిష్యత్తు తరాలకు సాంస్కృతి, సాంప్రదాయాలను అందించాలి




**చర్చ:- హుస్నాబాద్ :** హుస్నాబాద్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి బి.రేవతీ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించాలని హుస్నాబాద్ జూనియర్ సివిల్ జడ్జి బి. రేవతి అన్నారు. బుధవారం హుస్నాబాద్ కోర్టు ఆవరణలో మహిళా న్యాయవాదులు, కోర్టు సిబ్బందితో కలిసి ఆమె బతుకమ్మ వేడుకల్లో పాల్గొని ఆడిపాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పూలను గౌరమ్మగా పూజిస్తూ తొమ్మిది రోజులపాటు భక్తిశ్రద్ధలతో నైవేద్యాలు సమర్పించి బతుకమ్మ వేడుకలు జరుపుకోవడం తెలంగాణ ఆడపడుచుల ప్రత్యేకత అన్నారు. మన పూర్వీకులు అందించిన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ యువత, మహిళలు, విద్యార్థులు భావితరాలకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సాయిని మల్లేశం, మహిళా న్యాయవాదులు సబ్బని శ్రీదేవి, రాజ్యలక్ష్మి, సంధ్యారాణి, మాధవి, కోర్టు మహిళా సిబ్బంది స్వప్న, మౌనిక, శైలజ, ఇందిర, మానసతో పాటు న్యాయవాదులు యాల్ల శ్రీనివాస్ రెడ్డి, బాకం సంపత్ కుమార్, ఒగ్గోజు సదానంద చారి, కన్నోజు రామకృష్ణ, మురళీమోహన్, జుమ్లాల్ నాయక్, జె.కిరణ్ కుమార్, సురేష్, సంపత్, అరుణ్ తేజ, విశ్వ తేజ, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ మనందరి బాధ్యత



**చర్చ:- హుస్నాబాద్:-** రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని రాజ్యాంగ పరిరక్షణ చైతన్య వేదిక హుస్నాబాద్ మండల అధ్యక్షుడు మేకల వీరన్న యాదవ్ అన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 1956 అక్టోబర్ 14న నాగ్‌పూర్‌లో లక్షలాది మంది అనుచరులతో బౌద్ధ ధర్మాన్ని స్వీకరించిన సందర్భంగా బుధవారం హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో దమ్మదీక్ష దివస్ నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సమానత్వ సందేశాన్ని చాటారని వీరన్న యాదవ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి వెన్న రాజు, జనజాగృతి కళాసమితి అధ్యక్షుడు ముక్కెర సంపత్‌కుమార్, బీఆర్ఎస్ నాయకులు బుర్ర వెంకన్నగౌడ్, ఇరుగు రమేష్, యాదవ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు గొర్ల ఐలేష్ యాదవ్, రైతు సేవా సమితి అధ్యక్షుడు అబ్బరవేణి రవీందర్, రాజ్యాంగ పరిరక్షణ చైతన్య వేదిక అక్కన్నపేట మండల అధ్యక్షుడు తొందూరి ఎల్లయ్య, నాంపల్లి సమ్మయ్య, గాజుల చంద్రయ్య, పెట్టుగడి కనకరాజు, కత్తుల సమ్మరాజు, సట్ల అజయ్, పొడిశెట్టి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# రామన్నగూడెంలో పది రోజుల్లో భూ రీ సర్వే పూర్తి చేయాలి

### యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల పనుల్లో వేగం పెంచాలి
### నాణ్యతా ప్రమాణాలతో నిర్మాణాలు చేపట్టాలి: జిల్లా కలెక్టర్ అంకిత్







**చర్చ :- అశ్వారావుపేట.** రామన్నగూడెం రెవెన్యూ పరిధిలో కొనసాగుతున్న భూ రీ సర్వే పనులను పది రోజుల్లో పూర్తి చేసి సమగ్ర నివేదిక అందజేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. అదే విధంగా అశ్వారావుపేటలో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణ పనులను వేగవంతం చేసి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు.

విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులు కల్పిస్తూ, నిర్మాణ నాణ్యతలో ఎలాంటి రాజీ లేకుండా పనులు చేపట్టాలని స్పష్టం చేశారు.

బుధవారం కలెక్టర్ అశ్వారావుపేట మండలం రామన్నగూడెం రెవెన్యూ పరిధిలో జరుగుతున్న భూ రీ సర్వే పనులను, అనంతరం అశ్వారావుపేటలో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆయా పనుల పురోగతిని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకుని, పలు సూచనలు చేశారు.

**పది రోజుల్లో భూ రీ సర్వే పూర్తి చేయాలి**

రామన్నగూడెం రెవెన్యూ పరిధిలో సుమారు 600 ఎకరాల విస్తీర్ణంలో కొనసాగుతున్న భూ రీ సర్వే పనులపై కలెక్టర్ వివరాలు తెలుసుకున్నారు. సుమారు 8 కిలోమీటర్ల మేర గ్రామ సరిహద్దుల నిర్ధారణ ప్రక్రియ కొనసాగుతున్నట్లు అధికారులు వివరించారు. ఇప్పటికే గ్రామసభ నిర్వహించి గ్రామ సరిహద్దుల నిర్ధారణకు సంబంధించిన పనులు ప్రారంభించినట్లు తెలిపారు.

సర్వే నంబర్ 39 పరిధిలో భూములను సాగు చేసుకుంటున్న రైతులతో కలెక్టర్ నేరుగా మాట్లాడారు. వారు ఎప్పటి నుంచి భూములను సాగు చేస్తున్నారు, పాత పట్టాలు, పాస్‌బుక్‌లు ఉన్నాయా, వాటిని ఎప్పుడు జారీ చేశారు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతుల వద్ద ఉన్న పాత పట్టాలు, పాస్‌బుక్‌లు, ఇతర భూ సంబంధిత పత్రాలను పరిశీలించి, వాటిని రెవెన్యూ రికార్డులతో సరిపోల్చి వాస్తవాలను నిర్ధారించాలని అధికారులను ఆదేశించారు.

మూడు సర్వే నంబర్ల పరిధిలో 181 మంది రైతులు ఉన్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఆయా రైతులకు సంబంధించిన పట్టాలు, రైతుబంధు వివరాలు, భూముల సాగు పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించి రికార్డులతో సరిపోల్చాలని సూచించారు.

రెవెన్యూ, అటవీ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి భూముల విస్తీర్ణం, గ్రామ సరిహద్దులు, అటవీ బ్లాక్‌ల వివరాలను కచ్చితంగా నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు.

గతంలో జారీ చేసిన ఉత్తర్వులు, పట్టాలు, గెజిట్ నోటిఫికేషన్లు, పాత భూ రికార్డులను సేకరించి ప్రస్తుత రికార్డులతో పోల్చి చూడాలని సూచించారు.

రికార్డుల్లో నమోదైన వివరాలకు, క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవ పరిస్థితులకు మధ్య వ్యత్యాసాలు ఉంటే వాటిని గుర్తించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. భూ రీ సర్వే ప్రక్రియను పది రోజుల్లో పూర్తి చేసి, భూముల హద్దులు, విస్తీర్ణం, హక్కులకు సంబంధించిన పూర్తి వివరాలతో సమగ్ర నివేదిక సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు.

**పాఠశాల పనుల్లో వేగం పెంచాలి**

అనంతరం అశ్వారావుపేటలో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణ పనులను కలెక్టర్ అంకిత్ పరిశీలించారు.

భవన నిర్మాణ ప్రణాళిక, పనుల పురోగతి, విద్యార్థులకు కల్పించనున్న వసతులు, నిర్మాణం పూర్తయ్యే గడువుపై ఇంజినీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

నిర్మాణ పనుల్లో ఎలాంటి జాప్యం జరగకుండా వేగం పెంచాలని, అదే సమయంలో నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. నిర్ణీత గడువులోగా పనులు పూర్తయ్యేలా పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలని ఆదేశించారు. పాఠశాలలో శాఖాహారం, మాంసాహారం వంటశాలలను వేర్వేరుగా ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు.

**విద్యార్థుల కోసం డైనింగ్ హాల్**

సుమారు 1,000 మంది కూర్చునే సామర్థ్యంతో ఆడిటోరియం, టేబుల్ టెన్నిస్, చెస్, క్యారమ్స్ వంటి ఇండోర్ క్రీడలకు ప్రత్యేక గదులతో పాటు బ్యాడ్మింటన్ తదితర క్రీడలకు అవసరమైన సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

ఆరో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యనభ్యసించే విద్యార్థులకు అనుగుణంగా తరగతి గదులు, వసతి, భోజనం, క్రీడలు తదితర అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా నిర్మాణ ప్రణాళిక రూపొందించినట్లు అధికారులు వివరించారు.

**ఆరు నెలల్లో నిర్మాణం పూర్తి చేసేలా చర్యలు**

జూనియర్ విద్యార్థుల కోసం జీ౦2 అంతస్తుల్లో హాస్టల్ భవనాన్ని నిర్మిస్తున్నట్లు అధికారులు తెలిపారు. హాస్టల్‌లో డార్మిటరీలతో పాటు రెండు అంచెల పడకల సదుపాయం కల్పించనున్నట్లు వివరించారు. నిర్మాణ పనులను గరిష్ఠంగా ఆరు నెలల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, డిసెంబర్ నెలాఖరులోగా స్లాబ్ పనులను పూర్తి చేయనున్నట్లు తెలిపారు.

ప్రస్తుతం సుమారు 100 మంది కార్మికులు నాలుగు బృందాలుగా నిర్మాణ పనుల్లో పాల్గొంటున్నారని, పనుల పర్యవేక్షణ కోసం నలుగురు సైట్ ఇంజినీర్లు, నలుగురు సూపర్‌వైజర్లు విధులు నిర్వహిస్తున్నట్లు అధికారులు వివరించారు.

పాఠశాల నిర్మాణంలో విద్యార్థులకు అవసరమైన ప్రతి సౌకర్యం ఉండేలా ప్రణాళికాబద్ధంగా పనులు చేపట్టాలని కలెక్టర్ సూచించారు.

నిర్మాణ నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడవద్దని, నాణ్యతను నిరంతరం పర్యవేక్షించాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. కాంట్రాక్టర్, ఇంజినీరింగ్ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

ఈ పర్యటనలో తహసీల్దార్ డి. కిషోర్‌తో పాటు రెవెన్యూ, సర్వే, అటవీ, ఇంజినీరింగ్ శాఖలకు చెందిన అధికారులు, కాంట్రాక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లతోనే పేదల సొంతింటి కల సాకారం

### ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్



**జగిత్యాల, చర్చ :** రాయికల్ మండలంలో పలువురు లబ్ధిదారుల గృహప్రవేశాలకు హాజరైన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ చీర కానుకగా అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. రాయికల్ మండలం కట్కాపూర్ గ్రామానికి చెందిన మంచాల లక్ష్మీ--ధర్మారాజు, కార్మ్కారి జల వెంకటేష్ దంపతుల ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాలకు, రాయికల్ మండలం అలియా నాయక్ తండాకు చెందిన లావుడియా సుగుణ--రాజు, అనిత--భాషా దంపతుల ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై చీర కానుకగా అందజేసిన అనంతరం ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు.

ట్కాపూర్ ఆలూరు గ్రామాల్లో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ గారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదల సొంతింటి కల సాకారం అవుతోందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలతో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంటోందని తెలిపారు.

గత 20 సంవత్సరాలుగా గ్రామీణ ప్రాంతాల్లోని పేద, మధ్యతరగతి ప్రజలు సొంతింటి కోసం ఎదురుచూస్తున్నారని, వారి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రవేశపెట్టారని అన్నారు. జగిత్యాల నియోజకవర్గానికి మొదటి విడతలో 3,300 ఇందిరమ్మ ఇళ్లు, రెండో విడతలో మరో 2 వేల ఇళ్లు మంజూరు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. మొదటి విడతలో సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తూ అన్ని వర్గాలకు ఇళ్లను కేటాయించినట్లు తెలిపారు. ఇందులో ఎస్సీ ఎస్టీ వర్గాలకు 1,189 ఇళ్లు, బీసీలకు 1,674 ఇళ్లు, అగ్రవర్ణ పేదలకు 78 ఇళ్లు, మైనార్టీలకు 219 ఇళ్లు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పిస్తూ సామాజిక న్యాయాన్ని అమలు చేస్తోందని ఎమ్మెల్యే అన్నారు. జగిత్యాల నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామాల్లో అర్హులైన నిరుపేదలను గుర్తించి వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యేలా స్థానిక నాయకులు, ప్రజాప్రతి నిధులు అధికారులు కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో రాయికల్ మండల, గ్రామాల ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చెరువుల పరిరక్షణకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలి

### ఆక్రమణలు, ప్లాస్టిక్ వ్యర్థాలతో మురుగుగుంటలుగా మారుతున్న జలవనరులు
### బీజేపీ నియోజకవర్గ నాయకుడు తంబళ్ల రవి డిమాండ్.





**చర్చ:- అశ్వారావుపేట.** అశ్వారావుపేట నియోజకవర్గ పరిధిలోని చెరువులను పరిరక్షించడంతో పాటు వాటి అభివృద్ధికి తక్షణ చర్యలు చేపట్టాలని బీజేపీ నియోజకవర్గ నాయకుడు తంబళ్ల రవి డిమాండ్ చేశారు. నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో జలవనరులు సరైన సంరక్షణ లేక తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. చెరువుల్లో చెత్తాచెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలు, గుర్రపుడెక్క పేరుకుపోవడంతో వాటి నీటి నిల్వ సామర్థ్యం తగ్గిపోవడంతో పాటు సహజ స్వరూపాన్ని కోల్పోతున్నాయని పేర్కొన్నారు.

ఒకప్పుడు గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటికి, సాగునీటికి ప్రధాన ఆధారాలుగా ఉన్న చెరువులు ప్రస్తుతం ఆక్రమణలు, వ్యర్థాల పేరుకుపోవడం, పూడికతో మురుగుగుంటలను తలపిస్తున్నాయని తంబళ్ల రవి అన్నారు. చెరువుల పరిధిలో అక్రమ ఆక్రమణలను గుర్తించి తొలగించడంతో పాటు చెరువు కట్టలు, తూములు, కాలువలను పరిరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. వర్షాకాలంలో వచ్చే నీటిని పూర్తిస్థాయిలో నిల్వ చేసుకునేలా చెరువులను అభివృద్ధి చేయాలని సూచించారు.

చెరువుల్లో పేరుకుపోయిన ప్లాస్టిక్, చెత్తాచెదారం, గుర్రపుడెక్కను తొలగించి పారిశుధ్యాన్ని మెరుగుపరచాలని, అవసరమైన చోట్ల పూడికతీత పనులు చేపట్టి నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచాలని ఆయన కోరారు. అలాగే చెరువుల్లోకి మురుగునీరు, వ్యర్థాలు చేరకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. జలవనరుల పరిరక్షణపై ప్రజల్లో కూడా అవగాహన కల్పించి, చెరువులను కలుషితం చేయకుండా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. చెరువుల పరిరక్షణ కేవలం నీటి వనరులను కాపాడటానికే పరిమితం కాదని, వ్యవసాయం, రైతుల జీవనోపాధి, భూగర్భ జలాల పెంపు, పర్యావరణ సమతుల్యతతో ముడిపడి ఉందని తంబళ్ల రవి పేర్కొన్నారు.

చెరువులు నిండుగా ఉంటే రైతులకు సాగునీటి భరోసా కలగడంతో పాటు పరిసర ప్రాంతాల్లో భూగర్భ జలాలు పెరిగే అవకాశం ఉంటుందన్నారు. జలవనరులు సంరక్షించబడితేనే ప్రజలకు, పశుపక్ష్యాదులకు, సమస్త జీవరాశులకు ప్రయోజనం కలుగుతుందని తెలిపారు.

అధికారులు, ప్రజాప్రతినిధులు చెరువుల పరిస్థితిపై ప్రత్యేక దృష్టి సారించి నియోజకవర్గంలోని అన్ని చెరువుల స్థితిగతులపై సమగ్రంగా పరిశీలన చేయాలని ఆయన డిమాండ్ చేశారు. చెరువుల పరిరక్షణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి, ఆక్రమణల తొలగింపు, పూడికతీత, పారిశుధ్య పనులను ప్రాధాన్యతా క్రమంలో చేపట్టాలని కోరారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు గొట్టిపుల్లా శ్రీనివాసరావు, నియోజకవర్గ నాయకుడు తంబళ్ల రవి, దమ్మపేట మండల బీజేపీ అధ్యక్షుడు పల్లపు వెంకటేశ్వర్లు, దార నాగేశ్వరరావు, ఉడతనేని విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అల్పాహార పథకం సూపర్ హిట్.. బడుల్లో 22 శాతం పెరిగిన హాజరు!

హైదరాబాద్:ప్రభుత్వ పాఠశాలల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మానస పుత్రికగా ప్రారంభమైన అల్పాహార పథకం అద్భుతమైన ఫలితాలనిస్తోంది. ఈ పథకం వల్ల విద్యార్థుల హాజరు శాతం గణనీయంగా పెరగడమే కాకుండా, వారిలో ఆరోగ్యపరమైన మార్పులు కూడా కనిపిస్తున్నాయని ఓ స్వతంత్ర సర్వే స్పష్టం చేసింది. కొడంగల్ నియోజకవర్గంలో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభమైన ఈ పథకంపై 'థర్డ్ విజన్ రీసెర్చ్ అండ్ సర్వీసెస్' సంస్థ ఈ సర్వేను నిర్వహించింది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన మేరకు హరే కృష్ణ మూమెంట్ (హెచ్‌కేఎం) చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొడంగల్‌లోని సెంట్రలైజ్డ్ కిచెన్ ద్వారా ఈ పథకం అమలవుతోంది. కొడంగల్‌తో పాటు కోస్గీ, బొంరాసిపేట, దోమ, తాండూరు సహా పది మండలాల్లోని పాఠశాలల్లో 1,153 మంది విద్యార్థులు, 575 మంది తల్లిదండ్రులు, 176 మంది ఉపాధ్యాయుల నుంచి అభిప్రాయాలు సేకరించి ఈ నివేదికను రూపొందించారు. సర్వేలో తేలింది ఇదే..నివేదిక ప్రకారం, ఈ



పథకం ప్రారంభమయ్యాక 60 పాఠశాలల్లో ఏకంగా 1,525 మంది విద్యార్థులు కొత్తగా చేరారు. పాఠశాలల్లో అందిస్తున్న అల్పాహారాన్ని 99.9 శాతం విద్యార్థులు తింటుండగా, ఆకలితో అలమటించే వారి సంఖ్య 98.3 శాతం మేర తగ్గినట్లు తేలింది. గత విద్యా సంవత్సరంతో పోలిస్తే హాజరు శాతం సగటున 20 నుంచి 22 శాతం పెరిగింది. ఉపాధ్యాయులు సైతం పథకం నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. 97.7 శాతం మంది సమయానికి అల్పాహారం అందుతోందని తెలిపారు. రుచి, నాణ్యతపై సానుకూల స్పందనవిద్యార్థుల్లో 92.7 శాతం మంది నాణ్యత బాగుందని చెప్పగా, 91.3 శాతం మంది రుచి బాగుందని కితాబిచ్చారు. మెనూలో బోండా-చట్నీ, దోశ-చట్నీలకు 95 శాతం పైగా విద్యార్థులు ఓటేశారు. అయితే, ఉప్మా-చట్నీకి కేవలం 75 శాతం మాత్రమే సానుకూల స్పందన లభించింది. మెనూలో వడను కూడా చేర్చాలని 29.2 శాతం మంది విద్యార్థులు కోరారు. నాణ్యతను మరింత మెరుగుపరచాలని కొందరు ఉపాధ్యాయులు సూచించారు. కొడంగల్‌లో విజయవంతమైన ఈ పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా విస్తరించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. డిసెంబరు 9న అన్ని కిచెన్‌లను ప్రారంభించాలని ముఖ్యమంత్రి ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు. ఉదయం పూట ఆకలితో తరగతులకు వచ్చే అవస్థను తప్పించి, చదువుపై ఏకాగ్రత పెంచే ఈ పథకం విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తుందని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# సుదర్శన్ గౌడ్ కుటుంబానికి 6 లక్షల చెక్కును అందించిన మంత్రి

## బిమ్మతుడి కుటుంబానికి అండగా ప్రభుత్వం

జగిత్యాల, చర్చ :రష్యా--ఉక్రెయిన్ యుద్ధంలో ప్రాణాలు కోల్పోయిన జగిత్యాల జిల్లా హస్నాబాద్ గ్రామానికి చెందిన వావిలాల సుదర్శన్ గౌడ్ కుటుంబం చేసిన విజ్ఞప్తిపై సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ప్రత్యేకంగా చొరవ తీసుకుని ముఖ్యమంత్రి దృష్టికి సమస్యను తీసుకెళ్లడంతో, సీఎం వెంటనే స్పందించి బాధిత కుటుంబానికి రూ.6 లక్షల ఆర్థిక సాయం ప్రకటించారు. ఆ ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కును మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల జిల్లా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తో కలిసి బాధిత కుటుంబానికి అందజేశారు.ఉపాధి కోసం సుమారు నాలుగు నెలల క్రితం ఉక్రెయిన్‌కు వెళ్లిన సుదర్శన్ గౌడ్ అక్కడి యుద్ధంలో క్షిపణులు, డ్రోన్ దాడులలో ప్రాణాలు కోల్పోవడం పట్ల మంత్రి అడ్లూరి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సుదర్శన్ గౌడ్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఈ కష్ట సమయంలో ప్రభుత్వం బాధిత కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఉపాధి నిమిత్తం సౌదీ అరేబియా వెళ్లి అనారోగ్యానికి గురై కాళ్ళు చేతులు పోగొట్టున్న అబ్బాడి శ్రీనివాస్ ని పరామర్శించి ప్రభుత్వ పరంగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు గాజంగి నందయ్య జిల్లా మండల నాయకులు ఎన్ఆర్ఐ సెల్ సభ్యులు తదితరులున్నారు.

# డ్యూటీ మార్చారని పగ పెంచుకున్న కానిస్టేబుల్ - తోటి సిబ్బందిపై తప్పుడు ఫిర్యాదులు చేస్తూ ప్రతీకారం!




రంగారెడ్డి జిల్లా :చేవెళ్ల జోన్‌లోని ఓ స్టేషన్‌లో జరుగుతున్న వ్యవహారం హాట్ టాపిక్‌గా మారింది. సిబ్బందిపై కక్ష పెంచుకున్న ఓ అవినీతి కానిస్టేబుల్ స్టేషన్‌లో అందరికి సమస్యగా మారాడు. అందరిపై ఫిర్యాదులు చేస్తుండటంతో ఉన్నతాధికారులు పరిస్థితిని చక్కదిద్దే పనిలో పడ్డారు.గంజాయి కేసును రాజీ చేసే యత్నంచేవెళ్ల శివారు ప్రాంతంలో ఫామ్‌హౌస్‌లు అధికంగా ఉంటాయి. ఈ ప్రాంతంలో విధులు నిర్వర్తిస్తున్న ఈ కానిస్టేబుల్‌కు మొదటి నుంచే వసూళ్లకు పాల్పడిన చరిత్ర ఉంది. కొన్నాళ్లుగా బ్లూ కోల్ట్స్ విభాగంలో పనిచేస్తున్న సదరు కానిస్టేబుల్ అడ్డగోలుగా వసూళ్లకు పాల్పడినట్లు ఫిర్యాదులు ఉన్నాయి. ఇటీవల గంజాయికి సంబంధించిన ఒక కేసును రాజీ చేయడానికి సైతం ఇతను ప్రయత్నించినట్లు అధికారులు గుర్తించారు.కొద్ది రోజుల కిందట ఒక ఫామ్‌హౌస్‌లో గొడవ జరుగుతోందని డయల్ 112కు అందడంతో సదరు కానిస్టేబుల్ అక్కడికి చేరుకున్నాడు. అక్కడ పార్టీ చేసుకుంటున్న వ్యక్తులు మత్తు పదార్థాలు వినియోగించినట్లు తేలింది. దీంతో ఈ విషయాన్ని పై అధికారులకు తెలియకుండా ఉండేందుకు నిందితులతో కేసు సెటిల్?మెంట్? కోసం బేరసారాలు జరిపాడు. స్టేషన్ అధికారులు విచారణ జరపగా అసలు వ్యవహారం వెలుగులోకి వచ్చింది. దీంతో ఈ ఘటనను అధికారులు తీవ్రంగా పరిగణించి, అతణ్ని బ్లూ కోల్ట్స్ విధుల నుంచి తొలగించి ఠాణా అంతర్గత విధులకు బదిలీ చేశారు.

# రూల్స్ అంటే లెక్కే లేదు - 32 నెలల్లో ఏకంగా 3.77 కోట్ల ట్రాఫిక్ ఉల్లంఘనలు

హైదరాబాద్ :కొందరు ఏ శుభకార్యానికో వెళ్లొస్తుంటారు. మరికొందరు ఉపాధిరీత్యా బయటకు వస్తుంటారు. ఇలా ఏదో ఒక అవసరం కోసం రోజులో ఒక్కసారైన రోడ్డు ఎక్కాల్సి వస్తుంది. ఈ క్రమంలో ఇంటి నుంచి బయటకు వెళ్లిన మనిషి ఒక్కోసారి క్షేమంగా తిరిగిరాని పరిస్థితులు నెలకొంటున్నాయి. దీనికి ప్రధాన కారణం ట్రాఫిక్ ఉల్లంఘనలు. దీంతో అనేక మంది ప్రాణాలు కోల్పుతున్నారు. శాశ్వతంగా వైకల్యం బారినపడుతున్నారు. ట్రాఫిక్? నిబంధనల ఉల్లంఘనలపై భారీగా కేసులు నమోదవుతున్నా చాలా మంది వాహనదారుల్లో కనీస మార్పు రావడం లేదు. తాజాగా వెలువడిన గణాంకాలే ఇందుకు సజీవ సాక్ష్యం.తెలంగాణ వ్యాప్తంగా 2024 నుంచి ఈ ఏడాది ఆగస్టు 15 వరకు అంటే కేవలం 32 నెలల కాలంలో ఏకంగా 3,77,56,997 ట్రాఫిక్ ఉల్లంఘనలు నమోదయ్యాయి. ఇందులో ఆందళనకర స్థాయిలో హెల్మెట్ లేని ప్రయాణానికి సంబంధించినవే 2.48 కోట్ల కేసులున్నాయి.మద్యం మత్తులో డ్రైవింగ్ చేయటం, రాంగ్ రూట్‌లో దూసుకెళ్లడం, హైస్పీడ్‌లో వెళ్లటం, హెల్మెట్ పెట్టుకోకపోవడం వంటివి ప్రమాదాలకు దారి తీస్తున్నాయి. అవతలి వ్యక్తి సరిగ్గా వస్తున్నా కూడా వేరొకరి తప్పిదం వల్ల అనర్థాలు జరుగుతున్న ఘటనలు అనేకం




ఉన్నాయి. నిర్లక్ష్య డ్రైవింగ్‌తో రాష్ట్రంలో ప్రతి ఏడాది సగటున 7,500 మంది చనిపోతున్నారు. 32 వేల మందికి పైగా గాయపడుతున్నారు. ఈ జాబితాలో 48 శాతం మంది వాహనం నడుపుతూ గాయపడినవారైతే, మిగిలిన 52 శాతం మంది ఏ తప్పు చేయకపోయినా, నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేసినవారి కారణంగా బలైపోతున్నారు.ప్రాణాలకు ముప్పుగా ఈ ఐదు నిర్లక్ష్యాలుహెల్మెట్ లేకుండా వాహనం నడపడం : మొత్తం ఉల్లంఘనల్లో దాదాపు 65 శాతం హెల్మెట్ లేకుండా నడిపిన కేసులే ఉన్నాయి. ఏవైనా అనుకోని ప్రమాదాల్లో తలకు గాయం కాకుండా హెల్మెట్ కాపాడగలదని తెలిసినా, అంతే నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తున్నారు. తప్పుడు మార్గంలో వాహనం నడపడం : ఇటువంటి ఉల్లంఘనలు 42.1 లక్షలకు పైగా నమోదయ్యాయి. కేవలం కొద్ది ప్రయాణ దూరాన్ని తగ్గించుకోవడం కోసం వాహనదారులు మృత్యువును కొనితెచ్చుకుంటారు.అతివేగం : అతివేగానికి సంబంధించిన కేసులు 25.2 లక్షలకు పైగా నమోదయ్యాయి. వేగం పెరిగేకొద్దీ వాహనాన్ని నియంత్రించలే కపోవడం లేదా ఆపలేకపోవడం వారి జీవితాలకు ముగింపును తెచ్చిపెడుతోంది.మద్యం సేవించి వాహనం నడపడం : మద్యం సేవించి వాహనం నడిపిన కేసులు 8,93,000కు పైగా నమోదయ్యాయి. మత్తులో డ్రైవింగ్ చేస్తూ ప్రాణాలు కోల్పోతున్నారు. రోడ్లమీదున్నవారి ప్రాణాలకు ముప్పు తెస్తున్నారు.మొబైల్ ఫోన్ వాడకం : వాహనం నడుపుతున్నప్పుడు మొబైల్ ఫోన్ వాడిన కేసులు 7,25,000కు పైగా ఉన్నాయి.చిన్నపిల్లలు తల్లితండ్రులను కోల్పోవడం వంటి విషాదాలకు కారణం అవుతాయి. దీంతోపాటు మైనర్ల డ్రైవింగ్ కూడా అనేక ప్రమాదాలకు కారణం అవుతోంది. అధికారులు హెచ్చరిస్తున్నా, అవగాహన కల్పిస్తున్నా ఈ పరిస్థితుల్లో మార్పులు రావడం లేదు.

# ముప్పిబండ దళిత ఇనాం భూములపై నిగ్గు తేల్చాలి





## 60 ఎకరాల నుంచి 8 ఎకరాల వరకు భిన్నమైన నమోదులు.. సర్వే నంబర్ 114/3/8పై సమగ్ర విచారణకు డిమాండ్.

చర్చ :- అశ్వారావుపేట.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం ముష్టిబండ రెవెన్యూ పరిధిలోని దళిత ఇనాం భూములకు సంబంధించిన రికార్డుల్లో కనిపిస్తున్న భిన్నమైన విస్తీర్ణాలు, పట్టాదారులు, అనుభవదారుల వివరాలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని భూముల హక్కులు కోరుతున్న బాధితులు డిమాండ్ చేస్తున్నారు.

ముఖ్యంగా సర్వే నంబర్ 114/3/8కు సంబంధించి 1954 నుంచి 2017 వరకు నమోదైన వివరాలను పూర్తిస్థాయిలో పరిశీలించాలని కోరుతున్నారు.బాధితులు సేకరించిన వివరాల ప్రకారం పాత రెవెన్యూ నమోదుల్లో 60 ఎకరాల విస్తీర్ణం ప్రస్తావన ఉండగా, అనంతరం వివిధ సంవత్సరాల్లో 33, 27, 24, 9, 8 ఎకరాలతో పాటు ఇతర విస్తీర్ణాలు నమోదైనట్లు పేర్కొంటున్నారు. 2003--04 కాలానికి 27.20 ఎకరాలు, 2016--17 నమోదుల్లో 2.11 ఎకరాలు, 5 ఎకరాల భూమికి సంబంధించిన వివరాలు కనిపిస్తున్నాయని చెబుతున్నారు.

ఒకే సర్వే నంబర్‌కు సంబంధించి విస్తీర్ణాల్లో ఇంతటి తేడాలు ఎందుకు వచ్చాయన్న అంశంపై అధికారులు స్పష్టత ఇవ్వాలని కోరుతున్నారు.

రికార్డులన్నీ పరిశీలించాలి

వివిధ సంవత్సరాల్లో నమోదైన భూముల విస్తీర్ణాలను పరిశీలించినప్పుడు అవన్నీ ఒకే భూభాగానికి సంబంధించినవా? లేక సర్వే నంబర్లు, ఉపవిభాగాలు, ఖాతాలు వేర్వేరుగా ఉన్నాయా? అనే విషయాలను అధికారిక రికార్డుల ఆధారంగా తేల్చాల్సిన అవసరం ఉందని బాధితులు పేర్కొంటున్నారు. ఇందుకోసం పాత ఇనాం రిజిస్టర్లు, పహాణీలు, అడంగల్, సెటిల్‌మెంట్ రికార్డులు, సర్వే మ్యాపులు తదితరాలను సమగ్రంగా పరిశీలించాలని కోరుతున్నారు.

పట్టాదారుల మార్పులపై స్పష్టత ఇవ్వాలి

వివిధ కాలాల్లోని రెవెన్యూ నమోదుల్లో పలువురి పేర్లు కనిపిస్తున్న నేపథ్యంలో ఆయా పట్టాదారులు, అనుభవదారుల పేర్ల మార్పులకు సంబంధించిన ఆధారాలను అధికారులు పరిశీలించాలని బాధితులు కోరుతున్నారు. వారసత్వ పత్రాలు, భూముల బదిలీ పత్రాలు, రెవెన్యూ ఉత్తర్వులు, ఇతర చట్టబద్ధమైన ఆధారాలను పరిశీలించి ప్రతి మార్పు ఏ ప్రాతిపదికన జరిగిందో వెల్లడించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

రికార్డుల్లో పేర్లు మారినంత మాత్రాన అక్రమాలు జరిగినట్లు నిర్ధారించలేమని, అయితే ప్రతి మార్పుకు సంబంధించిన చట్టబద్ధమైన ఆధారాలను పారదర్శకంగా పరిశీలించడం ద్వారా వాస్తవ పరిస్థితి బయటపడుతుందని బాధితులు పేర్కొంటున్నారు.

దేవాలయాలకు కేటాయింపులపై విచారణ

2005--07 కాలానికి సంబంధించిన కొన్ని నమోదుల్లో దేవాలయాలకు భూముల కేటాయింపుల ప్రస్తావన ఉన్నట్లు బాధితులు చెబుతున్నారు. అలాగే 2008--09 కాలానికి సంబంధించి సర్వే నంబర్ 114/1లో 17 ఎకరాల భూమికి పట్టాదారు పాస్‌బుక్కులు జారీ చేసినట్లు పేర్కొంటున్నారు. ఈ కేటాయింపులకు, పాస్‌బుక్కుల జారీకి ఆధారమైన అసలు ఉత్తర్వులు ఏమిటి? ఆయా భూములకు సర్వే నంబర్ 114/3/8తో ఏమైనా సంబంధం ఉందా? అనే అంశాలపై సమగ్రంగా విచారణ జరిపి స్పష్టత ఇవ్వాలని కోరుతున్నారు.

క్షేత్రస్థాయిలో సమగ్ర సర్వే చేయాలి

ముష్టిబండ దళిత ఇనాం భూముల వ్యవహారంపై దమ్మపేట తహసీల్దార్, జిల్లా సర్వే అధికారులు, జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ చేపట్టాలని బాధితులు విజ్ఞప్తి చేస్తున్నారు. 1954 నుంచి 2017 వరకు అందుబాటులో ఉన్న అసలు రెవెన్యూ రికార్డులు, సర్వే మ్యాపులు, భూముల హద్దులు, కేటాయింపు ఉత్తర్వులు, పట్టాదారు పాస్‌బుక్కులు, ఇతర సంబంధిత పత్రాలను పరస్పరం పరిశీలించి సమగ్ర నివేదిక రూపొందించాలని కోరుతున్నారు.

విచారణలో రికార్డుల్లో తప్పులు, విరుద్ధమైన నమోదులు లేదా నిబంధనలకు విరుద్ధంగా మార్పులు జరిగినట్లు తేలితే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు. అదే సమయంలో అర్హులైన భూమి హక్కుదారులకు ఎలాంటి అన్యాయం జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ముష్టిబండ దళిత ఇనాం భూముల అసలు విస్తీర్ణం ఎంత? ప్రస్తుతం హక్కుదారులు ఎవరు? వివిధ కాలాల్లో నమోదుల్లో మార్పులు ఎందుకు చోటుచేసుకున్నాయి? భూముల కేటాయింపులు, పట్టాదారు పాస్‌బుక్కుల జారీకి ఆధారాలేమిటి? అనే అంశాలపై అధికారికంగా స్పష్టత ఇవ్వడం ద్వారా బాధితుల సందేహాలకు తెరదించాలని వారు డిమాండ్ చేశారు.

# తెల్ల 'బంగారం'.. జమ్మికుంట మార్కెట్‌లో క్వింటాల్ రూ.9,200



జమ్మికుంట(కరీంనగర్): పత్తి రైతులకు ఈ ఏడాది ధరలు ఊరటనిస్తున్నాయి. సీజన్ ప్రారంభంలోనే మద్దతు ధరను మించి లభిస్తుండ డంతో అన్నదాతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం క్వింటాల్ పత్తికి గరిష్ఠంగా 9,200 రూపాయల ధర పలికింది. జమ్మికుంట వ్యవసాయ మార్కెట్‌లో గత సీజన్‌లో సీసీఐ క్వింటాల్‌కు 8,110 మద్దతు ధర చొప్పున 10,666 మంది రైతుల నుంచి 1,45,057 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేసింది. ఇదే సమయంలో ప్రైవేటు వ్యాపారులు 1,18,638 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేశారు. ఈ ఏడాది పత్తికి ప్రభుత్వం క్వింటాల్‌కు 8,667 రూపా యలు మద్దతు ధర నిర్ణయించగా, మార్కెట్‌లో అంతకుమించి ధరలు పలుకుతున్నాయి.సెప్టెంబరు23 నుంచి కొత్త పత్తి మార్కెట్‌కు రావడం ప్రారంభమైంది. తొలి రోజుల్లో క్వింటాల్‌కు రూ.8600 వరకు ధర పలకగా.. రోజులు గడుస్తున్న కొద్దీ పత్తి నాణ్యత పెరగడం, వ్యాపారుల మధ్య పోటీ నెలకొనడంతో ధరలు క్రమంగా పెరుగుతున్నాయి.ఈ సీజన్‌లో మార్కెట్‌కు ఇప్పటివరకు 2,500 క్వింటాళ్ల పత్తి వ చ్చింది. మంగళవారం జమ్మికుంట వ్యవ సాయ మార్కెట్‌కు సుమారు 150 వాహ నాల్లో 690 క్వింటాళ్ల పత్తి రాగా, గరిష్ఠ ధర 9,200, మోడల్ ధర 8,900, కనిష్ట ధర ఎనిమిది వేల రూపాయలు లభించింది.

# ఉపాధి కల్పనే ధ్యేయంగా అడుగులు - 5,341 సంస్థల స్థాపనకు ప్రభుత్వం ఆమోదం



హైదరాబాద్: రాష్ట్రంలోని యువతకు ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. దీనిలో భాగంగానే పారిశ్రామిక విస్తరణపై దృష్టిసారించింది. రాజధానిలోనే కాకుండా రాష్ట్రంలోని పలు జిల్లాలకు సైతం పరిశ్రమలు విస్తరించే దిశగా అడుగులు వేస్తోంది. గడిచిన 26 నెలల సమయంలోనే రాష్ట్రంలో 5,341 సూక్ష్మ మధ్య, భారీ పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం ఆమోదముద్ర వేసింది. వీటి ద్వారా రాష్ట్రానికి రూ.38,341.93 కోట్ల పెట్టుబడులు పెట్టడానికి పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేసింది. దీంతో తెలంగాణలో 1,31,083 మంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ప్రభుత్వం అంచనా వేస్తోంది.పెట్టుబడుల విస్తరణపై దృష్టిరా ష్ట్రంలో పారిశ్రామిక పెట్టుబడులు మారుతున్నట్లు తెలుస్తోంది. ఎక్కువ పెట్టుబడులు అవసరమయ్యే రంగాల్లో కార్యకలాపాలు విస్తరించడం, పరిశ్రమల సంఖ్య కంటే వాటిలో పెట్టుబడుల విలువ అధికంగా ఉండేలా చూడటం వంటివి రాష్ట్ర పారిశ్రామిక రంగంలో చోటుచేసుకుంటున్న మార్పులకు సంకేతంగా ప్రభుత్వం భావిస్తోంది. పెట్టుబడుల అభివృద్ధి విధానాలపై పరిశ్రమల శాఖ తాజాగా ప్రభుత్వానికి నివేదించింది.

## స్థానిక ఎన్నికల్లో అభ్యర్థులు కూడా దొరకని దిక్కుతోచని స్థితిలో గొడ్డలి పార్టీ



**అమరావతి, అక్టోబరు 14 :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్, గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ ఐదేళ్ల పాలనలో చేసిన నష్టాన్ని ప్రజలు మర్చిపోలేదని అన్నారు. (బుధవారం) అమరావతి వేదికగా మీడియాతో మంత్రి రవీంద్ర మాట్లాడారు. గొడ్డలి పార్టీ పాలనలో రాష్ట్రం ఎంత అస్తవ్యస్తమైందో ప్రజలకు బాగా తెలుసునని చెప్పుకొచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థులు కూడా దొరకని దిక్కుతోచని స్థితిలో గొడ్డలి పార్టీ ఉందని విమర్శించారు. 94 శాతం స్ట్రైక్ రేట్‌తో అధికారంలోకి కూటమి ప్రభుత్వం వచ్చిందని మంత్రి కొల్లు రవీంద్ర ప్రస్తావించారు. రెండేళ్లలో అన్నివర్గాలకు న్యాయం చేస్తూ తమ ప్రభుత్వం ముందుకెళ్తుందని వెల్లడించారు. కూటమి పాలనపై ప్రజల్లో సంతృప్తి ఉందని తెలిపారు. తమ ప్రభుత్వంపై పార్టీ శ్రేణుల్లో జోష్‌తో ఉన్నారని చెప్పారు. ప్రజలకు కూటమి ప్రభుత్వంపై పూర్తి నమ్మకం ఉందని అన్నారు. రానున్న ఎన్నికల్లో వన్‌సైడ్ విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. జగన్ పాలనలో జరిగిన నష్టాన్ని ప్రజలు ఇంకా గుర్తుంచుకున్నారని చెప్పారు. ప్రజల విశ్వాసమే కూటమి ప్రభుత్వానికి బలమని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

## 2,721 ఉపాధ్యాయ పోస్టులతో నోటిఫికేషన్ విడుదల



**అమరావతి:** ఉపాధ్యాయ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు కూటమి ప్రభుత్వం మరో అవకాశం కల్పించింది. 2,721 పోస్టులతో డీఎస్సీ-2026 ప్రాథమిక నోటిఫికేషన్ విడుదల చేసినట్లు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఇందులో 350 ప్రత్యేక విద్య పోస్టులు ఉన్నాయని ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకూ మెరుగైన విద్య, వ్యక్తిగత శ్రద్ధ అందించడమే లక్ష్యమని స్పష్టం చేశారు. కంప్యూటర్ ఆధారిత పరీక్ష : దరఖాస్తుల స్వీకరణ ఆన్‌లైన్‌లోనే ఉంటుందని కంప్యూటర్ ఆధారిత పరీక్ష నిర్వహిస్తామని లోకేశ్ వెల్లడించారు. డీఎస్సీ సిలబస్‌ను ఇప్పటికేవెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచామని నవంబర్ 3 లోగా పూర్తి స్థాయి నోటిఫికేషన్ విడుదల చేస్తామని తెలిపారు. ఉపాధ్యాయ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు. జాబ్ క్యాలెండర్ ప్రకారం : ఏటా డీఎస్సీ ప్రకటిస్తామని ఇచ్చిన హామీలో భాగంగా మంగళవారం రాత్రి డీఎస్సీ ప్రాథమిక (షార్ట్) నోటిఫికేషన్‌ను ప్రభుత్వం విడుదల చేసింది. ప్రభుత్వ, జిల్లా, మండల పరిషత్, పురపాలక పాఠశాలల్లో 2,111 ప్రత్యేక ఉపాధ్యాయ పోస్టులు 350, సొసైటీల్లో ప్రిన్సిపల్, పీజీటీ, టీజీటీ, పీడీ, పీఈటీ పోస్టులు 260 కలిపి మొత్తం 2,721 ఉద్యోగాల భర్తీకి మూడు వేర్వేరు నోటిఫికేషన్లు విడుదల చేసింది. నవంబరు 3 నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరిస్తారు. దరఖాస్తుల స్వీకరణకు ముందే పాఠశాల విద్యాశాఖ పూర్తి స్థాయి నోటిఫికేషన్ విడుదల చేస్తుంది. ఇందులో ఖాళీలు, రిజర్వేషన్లు, అర్హతల పూర్తి వివరాలను ప్రకటిస్తుంది. సాధారణ పోస్టులతో పాటు ఈసారి ప్రత్యేక విద్య టీచర్ ఖాళీలను భర్తీ చేయనున్నారు. మొదట ప్రకటించిన జాబ్ క్యాలెండర్ ప్రకారం ఈ నెల 15న నోటిఫికేషన్ విడుదల చేయాల్సి ఉండగా స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ విడుదలవుతున్నందున రెండు రోజులు ముందుగానే ప్రాథమిక నోటిఫికేషన్‌ను ప్రభుత్వం విడుదల చేసింది. కర్నూలులో 404 ఖాళీలుసాధారణ, ప్రత్యేక కర్నూలు జిల్లాలో 404 ఖాళీలు ఉన్నాయి. ఆ తర్వాత ప్రకాశంలో 291, వైఎస్సార్ కడపలో 227 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయనున్నారు. అత్యల్పంగా పార్వతీపురం మన్యంలో 15, విజయనగరంలో 18, పశ్చిమగోదావరిలో 20 పోస్టులు ఉన్నాయి. సొసైటీలు, ఇతర యాజమాన్యాల్లో మొత్తం 260 పోస్టులున్నాయి. అందులో సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ విద్యా సంస్థల సొసైటీలో ఉన్నవి 85 ఖాళీలు. ప్రిన్సిపల్ పోస్టులు మల్టీ జోన్ కాగా పీజీటీ, టీజీటీ జోనల్ పోస్టులు. ఆదర్శ పాఠశాలల్లో టీజీటీ పోస్టులను జోన్ పరిధి పోస్టులుగా ఇటీవల స్థానిక కేడర్‌లో ప్రభుత్వం పేర్కొంది.

## కూటమి పాలనలో కొలువుల జాతర.. ఇచ్చిన మాటకు కట్టుబడ్డాం



**అమరావతి:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కొలువుల జాతర కొనసాగుతోందని, ఇచ్చిన మాటకు నిలువెత్తు సాక్ష్యంగా నిలుస్తోందని టీడీపీ సీనియర్ నేత, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ అన్నారు. సీబీఎన్ అంటే డీఎస్సీ అని, డీఎస్సీ అంటేనే సీబీఎన్ అని, మాట ఇస్తే నిలబెట్టుకోవడమే కూటమి ప్రభుత్వ మార్క్ పాలన అని ఆయన స్పష్టం చేశారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాల యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ సారథ్యంలో రాష్ట్ర విద్యా వ్యవస్థ ప్రక్షాళన జరుగుతోందని, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు వెల్లువెత్తుతున్నాయని తెలిపారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో నిరుద్యోగులు నరకం చూశారని వర్మ తీవ్రంగా విమర్శించారు. ఒక్క జాబ్ క్యాలెండర్ గానీ, డీఎస్సీ గానీ ఇవ్వకుండా యువత భవిష్యత్తును నాశనం చేశారని మండిపడ్డారు. దానికి భిన్నంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం 150 రోజు ల్లోనే మెగా డీఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయ ఉద్యోగాలను అత్యంత పారదర్శకంగా, ప్రతిభ ఆధారంగా భర్తీ చేసి నిరుద్యోగుల ఇళ్లలో వెలుగులు నింపిందని ఆయన పేర్కొన్నారు. గతంలో నిలిచిపోయిన కాంట్రాక్ట్ లెక్చరర్ల సేవలను పునరుద్ధరించామని, 90 మంది ఎస్టీ యువతకు కొత్తగా ఉపాధ్యాయ ఉద్యోగాలు, 700 కోయ భారతి టీచర్ పోస్టులను విజయవంతంగా భర్తీ చేశామని వివరించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పనిచేస్తున్న గెస్ట్ లెక్చరర్ల పారితోషికాన్ని ఒక పీరియడ్‌కు రూ. 150 నుంచి రూ. 375కు పెంచామని, దీనివల్ల వారు నెలకు గరిష్టంగా రూ. 27,000 అందుకునే అవకాశం కలిగిందని వర్మ తెలిపారు. అలాగే, పోలీస్ కానిస్టేబుల్ ట్రైనీలకు నెలకు ఇచ్చే స్టైపెండ్‌ను రూ. 4,500 నుంచి రూ. 12,000కు పెంచి, 5,757 మంది యువతకు ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ యువత సంక్షేమానికే కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పునరుద్ఘాటించారు. యువగళం పాదయాత్రలో నారా లోకేశ్ 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారని, ఇప్పుడు దానికి మించి 24 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా అడుగులు వేస్తున్నారని వర్మ ప్రశంసించారు. గత 26 నెలల్లోనే పారిశ్రామిక అనుకూల విధానాలతో గూగుల్, గ్రీన్‌కో వంటి అంతర్జాతీయ సంస్థల నుంచి సుమారు రూ. 29 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులను ఆకర్షించారని గుర్తుచేశారు. రాయలసీమ, ఉత్తరాంధ్ర, కోనసీమ అనే తేడా లేకుండా ప్రతి ప్రాంతానికి ప్రతిపక్షాలు కనీస జ్ఞానం లేకుండా విమర్శలు చేస్తున్నాయని దుయ్యబట్టారు. 'తల్లికి వందనం' పథకం ద్వారా ఇంట్లో ఎంతమంది పిల్లలున్నా అందరికీ ఆర్థిక సాయం అందిస్తూ విద్యను ప్రోత్సహిస్తున్నామని, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యత పెంచి 'నో అడ్మిషన్స్' బోర్డులు పెట్టే స్థాయికి తీసుకొచ్చామని వర్మ వివరించారు. ప్రజలు మరో 15 ఏళ్లు కూటమిని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## ఏపీ లిక్కర్ స్కాంలో కీలక పరిణామం.



**అమరావతి:** మాజీ ఐఏఎస్ అధికారి రజత్ భార్గవకు ఈడీ నోటీసులు ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టించిన మద్యం కుంభకోణం కేసులో విచారణ మరింత వేగవంతమైంది. ఈ కేసులో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రజత్ భార్గవకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) నోటీసులు జారీ చేసింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద నమోదైన కేసులో భాగంగా, హైదరాబాద్‌లోని తమ ప్రాంతీయ కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని ఆదేశించింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రజత్ భార్గవ ఎక్సైజ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా కీలక బాధ్యతలు నిర్వర్తించారు. ఆ సమయంలో రూపొందించిన నూతన మద్యం విధానం, మద్యం బ్రాండ్ల ఆమోదం, కొనుగోళ్లలో జరిగిన అక్రమాలపై ఈడీ ప్రధానంగా దృష్టి సారించింది. ఈ వ్యవహారంలో భారీగా నగదు చేతులు మారిందనే ఆరోపణల నేపథ్యంలో ఈడీ మనీలాండరింగ్ కోణంలో దర్యాప్తు చేస్తోంది. ఈ కేసులో ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ సీఐడీకి చెందిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) రజత్ భార్గవను పలుమార్లు విచారించి, ఆయన వాంగ్మూలాన్ని నమోదు చేసిన విషయం తెలిసిందే. సిట్ విచారణలో భాగంగా, నాటి ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంవో) నుంచి వచ్చిన ఒత్తిళ్ల మేరకే మద్యం విధానంలో అక్రమాలు జరిగాయని, బేస్ ధరల పెంపును తాను వ్యతిరేకించినా పట్టించుకోలేదని భార్గవ వాంగ్మూలం ఇచ్చినట్లు వార్తలు వచ్చాయి. సిట్ దాఖలు చేసిన ఛార్జ్‌షీట్‌ల ఆధారంగా రంగంలోకి దిగిన ఈడీ, ఇప్పుడు ఆర్థిక లావాదేవీల మూలాలను శోధిస్తోంది. భార్గవను ప్రశ్నించడం ద్వారా ఈ కుంభకోణంలో మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని దర్యాప్తు వర్గాలు భావిస్తున్నాయి.

## ఏపీ స్థానిక ఎన్నికలు.. సీట్ల సర్దుబాటుపై తుది చర్చల్లో కూటమి నేతలు

**అమరావతి, అక్టోబర్ 14:** స్థానిక సంస్థల ఎన్నికల్లో సీట్ల సర్దుబాటుకు సంబంధించి కూటమి నేతలు మరోసారి సమావేశమయ్యారు. (బుధవారం) టీడీపీ అధినేత చంద్రబాబు నివాసంలో జరుగుతున్న ఈ సమావేశంలో ఏపీ టీడీపీ చీఫ్ పల్లా శ్రీనివాస్ రావు, మంత్రి నిమ్మల రామానాయుడు, జనసేన నేతలు నాదెండ్ల మనోహర్, శివ శంకర్ పాల్గొన్నారు. సీట్ల సర్దుబాటుపై నేడు తుది చర్చలు జరగనున్నాయి. ఇక నిన్న(మంగళవారం) అర్ధరాత్రి వరకూ కూటమి నేతలు చర్చలు జరిపిన విషయం తెలిసిందే. జనసేన ఆరు కార్పొరేషన్లు, 40 మున్సిపాలిటీలు పొత్తులో భాగంగా ఇవ్వాలని ప్రతిపాదించినట్లు తెలుస్తోంది. అయితే ఇందులో మూడు కార్పొరేషన్లు, 15 వరకు పురపాలక సంఘాలు ఇచ్చేందుకు టీడీపీ సంసిద్ధత వ్యక్తం చేసినట్లు సమాచారం. బీజేపీకి ఒక కార్పొరేషన్ ఇచ్చేందుకు టీడీపీ సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో పార్టీ అధినేత పవన్ కల్యాణ్‌తో మాట్లాడి వస్తామని చెప్పి గత రాత్రి జనసేన నేతలు వెళ్లిపోగా.. ఈరోజు చర్చలలో ఇద్దరు పట్టుబడుతున్న విజయవాడలో అప్పుడే అభ్యర్థిపై నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. మధ్యాహ్నం జనసేనాని సమక్షంలో వంగవీటి రాధా పార్టీలో చేరనున్నారు. విజయవాడ ఓసీ జనరల్ కావడంతో పొత్తులో తమకు వచ్చే సీటులో పోటీ చేయించేందుకు వంగవీటి రాధాను పార్టీలోకి తీసుకుంటున్నట్లు సమాచారం. ఎన్నికల కమిషనర్ ప్రెస్‌మీట్ కూడా ఉదయం 11.30 గంటల నుంచి మధ్యాహ్నం 3.30 గంటలకు కమిషన్ వాయిదా వేసిన విషయం తెలిసిందే.

## వివేకా హత్య కేసు.. ఈడీ విచారణకు హాజరైన ఎంపీ అవినాశ్ రెడ్డి



**అమరావతి:** అమరావతి/హైదరాబాద్, అక్టోబర్ 14: మాజీ మంత్రి వివేకా హత్య కేసులో కడప ఎంపీ అవినాశ్ రెడ్డి ఈడీ ముందు విచారణకు హాజరయ్యారు. మనీలాండరింగ్ కోణంలో ఎంపీని ఈడీ అధికారులు విచారించనున్నారు. ఈ సందర్భంగా 2019 నుంచి బ్యాంకు లావాదేవీలపై స్టేట్‌మెంట్లను ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులకు ఎంపీ అందజేశారు. రూ.40 కోట్ల సుపారీతో పాటు సంఘటనా స్థలంలో ఆధారాలు చెరిపి వేయడంపై ఈడీ ప్రశ్నిస్తున్నట్లు తెలుస్తోంది. న్యాయవాదితో కలిసి ఎంపీ అవినాశ్ రెడ్డి విచారణకు హాజరయ్యారు. వివేకా హత్య కేసులో సీబీఐ ఛార్జ్‌షీట్ల ఆధారంగా ప్రివెన్షన్ ఆఫ్ మనీలాండరింగ్ యాక్ట్ కింద ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దూకుడు పెంచింది. ఇప్పటికే ఈడీ విచారణకు వైఎస్ భాస్కర్ రెడ్డి, దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి, ఎర్రగంగిరెడ్డి, సునీల్ యాదవ్, దస్తగిరి హాజరయ్యారు. ఈ కేసులో వైసీపీ పెద్దల హస్తం ఉందని... రూ.40 కోట్ల డీల్ కుదిరిందని సునీల్ యాదవ్ స్పష్టీకరించిన విషయం తెలిసిందే. వైఎస్ వివేకా హత్య కేసులో జగన్, భారతి, అవినాశ్ రెడ్డిలే అంతిమ లబ్ధిదారులంటూ గతంలోనే ఆయన సంచలన కామెంట్లు చేశారు. ఈ ఏడాది ఆగస్టులో అవినాశ్ రెడ్డి నివాసంలో సోదాలు జరిపిన ఈడీ.. రూ.24 లక్షల నగదు, బ్యాంక్ లాకర్ కీని స్వాధీనం చేసుకుంది. వివేకా హత్య కోసం రూ.40 కోట్లు ఆఫర్ చేశారని గతంలోనే ఎంపీపై సీబీఐ అభియోగం మోపింది. సుపారీ, మనీ ట్రయిల్‌పై సునీల్ యాదవ్, దస్తగిరి ఇచ్చిన వాంగ్మూలాల ఆధారంగా అవినాశ్ రెడ్డిని ఈడీ విచారించనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే వైఎస్ భాస్కర్‌రెడ్డి, దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డి, ఎర్ర గంగిరెడ్డి, సునీల్ యాదవ్, దస్తగిరి ఆర్థిక లావాదేవీలపై ఈడీ ఆరా తీస్తోంది. ఉమాశంకర్‌రెడ్డి, దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డి, వైఎస్ భాస్కర్‌రెడ్డి లావాదేవీలపైనా వివరాల సేకరించింది. సుపారీ చెల్లింపులు, నిధుల మూలాలు, నగదు బదిలీలపై ఈడీ దర్యాప్తు చేస్తోంది. మనీ ట్రయిల్‌పై సునీల్ యాదవ్, దస్తగిరి ఇచ్చిన వాంగ్మూలాల ఆధారంగా అవినాష్‌రెడ్డిని ప్రశ్నించే అవకాశముంది. ఆర్థిక లావాదేవీల ఆధారంగా మనీలాండరింగ్ కోణాన్ని అధికారులు పరిశీలిస్తున్నారు. ఈ ఏడాది ఆగస్టులో 21 అవినాష్ రెడ్డి నివాసంలో సోదాలు నిర్వహించిన ఈడీ లెక్కల్లో చూపని రూ.24 లక్షల నగదు, రెండు బ్యాంకు లాకర్ తాళాలు, కీలక డాక్యుమెంట్లు, డిజిటల్ పరికరాలను స్వాధీనం చేసుకుంది. ఆరుగురు నిందితుల విచారణ సహా ఇంట్లో దొరికిన కీలక డాక్యుమెంట్ల ఆధారంగా ఏ8 అవినాష్ రెడ్డిని ఈడీ విచారిస్తుంది. అలాగే ఈడీ గుర్తించిన బ్యాంకు లాకర్లు, నగదుపైనా అధికారులు ప్రశ్నించనున్నట్లు సమాచారం. జగన్ సీఎంగా ఉన్న సమయంలోనే వైఎస్ వివేకా హత్యలో అవినాశ్ రెడ్డి పాత్రను సీబీఐ దాదాపుగా నిర్ధారించింది. వైసీపీ అధికారంలో ఉండగా కర్నూలులోని ఓ ఆస్పత్రి వద్ద కడప ఎంపీ అరెస్ట్ కాకుండా వైసీపీ శ్రేణులు హైడ్రామా సృష్టించారు. నాడు ఎంపీ అనుచరులు, వైసీపీ కార్యకర్తలు.. సీబీఐ అధికారుల వాహనాలను అడ్డుకుని, తీవ్ర ప్రతిఘటనకు దిగిన విషయం తెలిసిందే.

## ఏపీకి భారీగా పెట్టుబడులు.. త్వరలో మూడు ప్రాంతాల్లో సదస్సులు




**అమరావతి, అక్టోబరు 14:** విశాఖపట్టణంలో 31వ సీఐఐ భాగస్వామ్య సదస్సు నవంబరులో జరగనుంది. ఈ సదస్సు సన్నాహకంగా ఏపీ వ్యాప్తంగా 5 ప్రాంతీయ సదస్సుల నిర్వహణకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో భాగంగా ఇప్పటికే అక్టోబరు 7వ తేదీన విశాఖపట్నంలో, 12న కాకినాడలో రెండు సదస్సులు విజయవంతంగా పూర్తయ్యాయి. మిగిలిన 3 ప్రాంతీయ సదస్సులను అక్టోబరు 16వ తేదీన అమరావతిలో, అక్టోబరు 23వ తేదీన అనంతపురంలో, అక్టోబరు 26వ తేదీన తిరుపతిలో ఏపీ సర్కార్ నిర్వహించనుంది. ఈ మూడు సదస్సుల్లో మొత్తం 115 ఎంవోయూలు కుదుర్చుకునే అవకాశాలు ఉన్నాయి. ఈ సదస్సుల ద్వారా రాష్ట్రానికి రూ.79,628.04 కోట్ల ప్రతిపాదిత పెట్టుబడులు రానున్నాయి. దీని ద్వారా సుమారు 1,8,038 మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నట్లు పరిశ్రమలు, వాణిజ్య శాఖ అధికారులు వెల్లడించారు. ప్రధాన రంగాలివే.. పరిపాలన, రాజధాని అభివృద్ధి, పట్టణ మౌలిక సదుపాయాలు, క్వాంటం వ్యాలీ, ఎమర్జింగ్ టెక్నాలజీస్, ఏరోస్పేస్-డిఫెన్స్, ఆటోమోటివ్, సహజ వ్యవసాయం, హార్టికల్చర్, ఫుడ్ ప్రాసెసింగ్, పునరుత్పాదక ఇంధనం, టూరిజం, ఆతిథ్యరంగం, ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తి, సెమీకండక్టర్లు, ఆధునిక మెటీరియల్స్, స్పేస్, పాదరక్షల రంగంలో పెట్టుబడులు రాబోతున్నాయి. ఇప్పటికే ముగిసిన రెండు ప్రాంతీయ సదస్సుల్లో 46 అవగాహన ఒప్పందాలు నమోదు కాగా, వాటి వివరాలు, తదుపరి సదస్సుల్లో ఒప్పందాలు చేసుకోబోయే కంపెనీల తాత్కాలిక జాబితా, పెట్టుబడుల వివరాలను ఏపీ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డు అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయి.

## శ్రీ మహాచండీ దేవి అలంకారంలో కనకదుర్గమ్మ.. దర్శనానికి పోటెత్తిన భక్తులు



**విజయవాడ, అక్టోబరు 14 :** విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువైన అమ్మవారి ఆలయంలో దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు నాలుగో రోజుకు చేరుకున్నాయి. (బుధవారం) శ్రీ మహాచండీ దేవిగా అమ్మవారు దర్శనం ఇస్తున్నారు. దేవిని దర్శించుకునేందుకు ఇవాళ ఉదయం నుంచి క్యూ లైన్‌లో భక్తులు బారులు తీరారు. ఆలయానికి భక్తులు బారీగా తరలి రావడంతో అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. 'జై దుర్గా .. జై జై దుర్గా' నామస్మరణతో ఇంద్రకీలాద్రి మార్మోగుతోంది. దేవతల కార్యసిద్ధి, దుష్టశిక్షణ, శిష్ట రక్షణ కోసం మహాలక్ష్మి, మహాకాళీ, మహా సరస్వతి, త్రిశక్తి రూపిణీగా శ్రీ మహాచండీ ఉద్భవించిందని పండితులు తెలిపారు. శ్రీ మహాచండీ అమ్మవారిలో అనేకమంది దేవతలు కొలువై ఉన్నారని పండితులు వివరించారు. దేవిని పూజిస్తే సర్వదేవతలను ప్రార్థించినట్లేనని అన్నారు. అమ్మవారి అనుగ్రహంతో విద్య, కీర్తి సంపదలు లభించి శత్రువులు.. మిత్రులుగా మారుతారని తెలిపారు.

# సీజేపీకి విదేశీ నిధుల ఆరోపణలపై ఆధారాలు చూపండి'- అమిత్ షాకు అభిజిత్ దీప్కే సవాల్

**మహారాష్ట్ర:** దేశంలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం అనధికారిక ఎమర్జెన్సీ విధిస్తోందని కాక్రోచ్ జన తా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే ఆరోపించారు. జంతర్‌మంతర్ వద్ద జరిగిన నిరసనకు సంబంధించి తమ పార్టీకి చెందిన ఇద్దరు నాయకులను ఐదు రోజుల జ్యుడీషియల్ కస్టడీకి పంపడంపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. జాతీయ జెండాను ప్రదర్శించి నందుకు ఇంత కఠినంగా వ్యవహరించడం ఏమిటని ప్రశ్నించారు. దేశంలో ఎమర్జెన్సీ విధిం చాలనుకుంటే అధికారికంగానే ప్రకటించాలని ప్రధాని మోదీని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఇలాంటి చర్యలతో పిరికిపందల్లా వ్యవహరి ంచ వద్దని వ్యాఖ్యానించారు. అలాగే సీజేపీకి విదేశీ నిధులు వస్తున్నాయనే ఆరోపణపై హోంమంత్రి అమిత్‌షా దర్యాప్తు చేయించి, ఆధారాలు చూపించాలని అన్నారు. బుధవారం మహారాష్ట్ర లోని నాగ్‌పూర్‌లో బుధవారం మీడియాతో మాట్లాడుతూ దీప్కే ఈ వ్యాఖ్యలు చేశా రు.'జాతీయ జెండాను ఊపినందుకు ఐదు రోజుల పాటు జైలులో ఉంచడం సరికాదు. 1975లో ఇందిరాగాంధీ హయాంలో విధించిన ఎమర్జెన్సీ సమయంలోనూ ఇలాంటి పరిస్థితి లేదు. ప్రజల గొంతును నొక్కే ప్రయత్నాలు ప్రజాస్వామ్యానికి విరుద్ధం. దేశంలో ఎమర్జెన్సీ విధించాలనే ఉద్దేశం ప్రభుత్వానికి ఉంటే దాన్ని




అధికారికంగా ప్రకటించాలి. ప్రజలను నిర్బంధంలో ఉంచుతూ అనధికారికంగా అత్యవసర పరిస్థితులను అమలు చేయడం పిరికిపంద చర్య. జాతీయ పతాకాన్ని ప్రదర్శించడమే తీవ్రమైన తప్పిదంగా పరిగణిస్తున్నారా? ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రభుత్వాన్ని ప్రశ్నించడం, నిరసన వ్యక్తం చేయడం సహజం. ఇలాంటి చర్యల ద్వారా ప్రజల హక్కులను పరిమితం చేయడం తగదు' అని అభిజీత్ దీప్కే తెలిపారు. ఇండియా కూటమి ఆందోళనలకు పరోక్ష మద్దతుసీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామాను కోరుతూ ప్రతిపక్ష ఇండియా కూటమి చేపడుతున్న నిరసనలపై కూడా దీప్కే స్పందించారు. సీజేపీ ఒక స్వతంత్ర ఉద్యమం సమూహంగా పనిచేస్తోందని, భవిష్యత్తులోనూ అదే వైఖరిని కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. అయితే, స్వతంత్రంగా పనిచేస్తున్నంత మాత్రాన ఇండియా కూటమికి సీజేపీ వ్యతిరేకమని భావించరాదని అన్నారు. సీజేపీ, ఇండియా కూటమి వేర్వేరు సంస్థలైనప్పటికీ ప్రస్తుత ఉద్యమాల వెనక ఉన్న ప్రధాన లక్ష్యం ఒకటేనని పేర్కొన్నారు. ఎన్నికల్లో అక్రమాలు జరుగుతున్నాయని, ప్రధాని నరేంద్ర మోదీ అధికారంలో కొనసాగేందుకు జ్ఞానేశ్ కుమార్? సహరిస్తున్నారని తాము ఆరోపిస్తున్నామని తెలిపారు.'అర్బన్ నక్సలిజం' ఆరోపణలపై సవాల్‌కేంద్రం దృష్టి సారించాల్సిన అంశాలు చాలా ఉన్నాయని అభిజీత్ దీప్కే పేర్కొన్నారు. అన్నింటినీ వదిలేసి కేవలం, సీజేపీ ఆందోళనపై కేంద్రం దృష్టి పెట్టిందని ఆరోపించారు. ఇక తమ ఉద్యమం 'అర్బన్ నక్సలిజం' ప్రభావంలో ఉందనే ఆరోపణలను కూడా అభిజీత్ దీప్కే తోసిపుచ్చారు. ఈ ఆరోపణలు ఎవరు చేస్తున్నారని, వాటికి ఆధారాలేమిటని ప్రశ్నించారు. మీరు అధికారంలో ఉన్నారని, ఏదైనా అనుమానం ఉంటే దర్యాప్తు చేయండి అని తెలిపారు. ఆరోపణలు చేస్తూ ఉండటంలో అర్థమేంటి అని వ్యాఖ్యానించారు. తమ ఉద్యమంపై ఆరోపణలు చేయడం కంటే, వాటికి సంబంధించిన ఆధారాలుంటే విచారణ జరిపించాలని సవాల్ విసిరారు.

దేశ పరిపాలనకు రాజ్యాంగమే పునాది అని, అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగానే దేశం ముందుకు సాగాలని అభిజీత్ దీప్కే అన్నారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) భావజాలాన్ని దేశంపై రుద్దేందుకు ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా అవి ఫలించవని వ్యాఖ్యానించారు. భారతదేశం ఎప్పటికీ అంబేద్కర్ ఆలోచనలు, రాజ్యాంగ స్ఫూర్తిని అనుసరిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

## రష్యా సైన్యంలో భారతీయ బాధిత కుటుంబాలకు పరిహారం వేగవంతం చేయాలి:



**ఢిల్లీ, అక్టోబర్14:** రష్యా – ఉక్రెయిన్ యుద్ధంలో బాధితులైన భారతీయుల కుటుంబాలకు పరిహార ప్రక్రియను సులభతరం చేయాలని కేంద్రానికి సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. రష్యా సైన్యంలో భారతీయుల మరణంపై సుప్రీంకోర్టు బుధవారం కీలక ఆదేశాలు ఇచ్చింది. భారత విదేశాంగ మంత్రిత్వ శాఖలో బాధిత కుటుంబాల కోసం వెంటనే ప్రత్యేక నోడల్ అధికారిని నియమించాలని కేంద్రాన్ని ఆదేశించింది. అలాగే రష్యా సైన్యంలో మరణించిన భారతీయులకు డీఎన్ఏ (ఐచీూ) పరీక్షలు నిర్వహించాలని.. ఇక బాధిత కుటుంబాలకు పరిహారం వేగంగా అందేలా చర్యలు తీసుకోవాలని కోరింది.రష్యాలో భాష తెలియక ఇబ్బంది పడుతున్న బాధిత కుటుంబాలకు ప్రాంతీయ భాషల్లో సులభంగా సమాచారం అందించేలా చర్యలు తీసుకోవాలని కేంద్రానికి సుప్రీంకోర్టు స్పష్టమైన సూచన చేసింది. ఏజెంట్ల మోసపూరిత ప్రకటనలను నమ్మి రష్యా వెళ్లిన వారిలో 49 మందిపైగా భారతీయులు మరణించారని సుప్రీంకోర్టు దృష్టికి ఈ సందర్భంగా కేంద్రం తీసుకెళ్లింది. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న దౌత్య పరమైన చర్యల కారణంగా.. రష్యా సైన్యం నుంచి 139 మందికి భారతీయులు సురక్షితంగా విడుదలయ్యారని సుప్రీంకోర్టుకు కేంద్రం వివరించింది.

## సమాజ్‌వాదీ పార్టీకి షాక్.. బీజేపీలో చేరిన ముగ్గురు కీలక నేతలు!



**ఉత్తర ప్రదేశ్:** త్వరలో ఉత్తర ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. గెలుపే లక్ష్యంగా అన్ని ప్రధాన పార్టీలు వ్యూహాలు రచిస్తున్నాయి. ఇక అసెంబ్లీ ఎన్నికలు సమీస్తున్న వేళ ప్రధాన ప్రతిపక్ష పార్టీ అయిన సమాజ్ వాదీ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. ఆ పార్టీకి చెందిన కీలక నేతలు బీజేపీలో చేరారు.సమాజ్ వాదీ పార్టీకి చెందిన అభయ్ సింగ్, రాకేశ్ ప్రతాప్ సింగ్, వినోద్ చతుర్వేది ఆ పార్టీని వీడి బీజేపీలో చేరారు. బీజేపీ సీనియర్ నేత స్మృతి ఇరానీ, యూపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పంకజ్ చౌదరి సమక్షంలో వారు కాషాయం పార్చేటీలో చేరారు. ఈ సందర్భంగా తాను సమాజ్‌వాదీ పార్టీని ఎందుకు వీడాల్సి వచ్చిందో అభయ్ సింగ్ వివరించారు. సనాతన ధర్మానికి వ్యతిరేక పద్ధతులు అవలంభిస్తూ, పార్టీ పదవుల నియామకాల్లో వివక్ష చూపిస్తున్నారని ఎస్పీపై ఆయన ఆరోపణలను చేశారు. సమాజ్ వాదీ పార్టీ రామచరితమానస్ ను చించివేయడం వంటి చర్యలకు పాల్పడిందని అభయ్ సింగ్ ఆరోపించారు. భజనపరులకు మాత్రమే పార్టీలో పదవులు, ఉద్యోగాలు ఇచ్చేవారంటూ ఎస్పీపై అభయ్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.రాజ్యసభ పదవుల విషయంలో ఎస్పీతో పోలిస్తే బీజేపీ అన్ని వర్గాల వారికి ప్రాధాన్యత ఇచ్చిందని అభయ్ సింగ్ తెలిపారు.

# సీజేపీ నేతలకు ఐదు రోజుల జ్యుడీషియల్ కస్టడీ

**దిల్లీ:** జంతర్‌మంతర్ పరిసరాల్లో అనుమతి లేకుండా ప్రవేశించిన కేసులో కాక్రోచ్ జనతా పార్టీ నేతలు సౌరవ్ దాస్, అశుతోష్ రంకాలను ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ ఐదు రోజుల జ్యుడీషియల్ కస్టడీకి పంపారు. జంతర్‌మంతర్ వద్ద నిషేధాజ్ఞలను ఉల్లంఘించి, బారికేడ్లను దాటుకుంటూ ప్రవేశించినందుకు వారిపై ట్రెస్–పాసింగ్, ప్రభుత్వ విధులకు ఆటంకం కలిగించడం వంటి సెక్షన్ల కింద పోలీసులు కేసులు నమోదు చేశారు. దీనిపై సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే స్పందించారు. పోలీసుల అదుపులో ఉన్నప్పటికీ వారి ఆత్మస్థైర్యం దెబ్బతీయలేరని పోస్ట్ చేశారు.

సౌరవ్ దాస్, అశుతోష్ రాంకా, అజింక్యాను దిల్లీ పోలీసులు అరెస్ట్ చేసినట్లు సీజేపీ లీగల్ హెడ్ రత్నా సింగ్ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు పెట్టారు. బుధవారం తెల్లవారు జామున 3 గంటల సమయంలో వీరిని పార్ల మెంటు స్ట్రీట్ పోలీసు స్టేషన్‌కు తీసుకొచ్చినట్లు ఆమె తెలిపారు. న్యాయవాదులను కలుసు కునేందుకు వారిని అనుమతించలేదని ఆరోపి ంచారు. వారిని బుధవారం ఉదయం మేజిస్ట్రేట్



ఎదుట హాజ రుపరచగా, సౌరవ్ దాస్, అశు తోష్‌కు ఐదురు రోజుల రిమాండ్‌ను విధిం చారు. కోర్టు ఆదేశాల అనంతరం ఇద్దరు సీజేపీ నేతలను పోలీసు స్టేషన్ నుంచి జైలుకు తరలిం చారు.జెండాను ఎగురవేయడమే తప్పాఇక ఇదే విషయాన్ని అభిజీత్ దీప్కే కూడా ధ్రువీక రించారు. సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే కూడా ఈ విషయాన్ని ధ్రువీకరించారు. సౌరవ్ దాస్, ఆశుతోష్ రాంకాకు ఐదు రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించారని ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. జంతర్‌మంతర్ వద్ద త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయడమే వారు చేసిన తప్పా? అని ప్రశ్నించారు. అసమ్మతి స్వరాలను అణచివేయా లనే ఉద్దేశం ప్రభుత్వానికి ఉంటే, పరోక్ష చర్యలకు బదులుగా ఎమర్జెన్సీని అధికారికంగా ప్రకటించే ధైర్యం చూపాలని ప్రధాని నరేంద్ర మోదీని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ప్రభుత్వ చర్యలను పిరికిపంద వ్యూహాలుగా అభివర్ణిం చారు. అంతుకు ముందు చేసిన పోస్ట్?లో సౌరవ్ దాస్, అశు తోష్ రాంకా, అజింక్యా పార్లమెంట్ స్ట్రీట్ పోలీస్ స్టేషన్‌లో ఉన్నట్లు కనిపిస్తున్న ఓ ఫొటోను పంచుకున్నారు. పోలీసుల అదుపులో ఉన్నప్పటికీ వారి ఆత్మస్థైర్యం దెబ్బతీయలేరని అంటూ కార్యకర్తలను ఉద్దేశించి రాసుకొచ్చా రు.'వందేమాతరం అన్నందుకే జైలుకు పంపా రు'తనతో పాటు సౌరవ్ దాస్, ఆశుతోష్ రాంకా, పార్టీ కార్యకర్తలు జంతర్‌మంతర్ వైపు వెళ్లి భారత జెండాను ప్రదర్శించడంతో పాటు 'వందేమాతరం', 'భారత్ మాతా కీ జై' నినాదాలు చేశారని అజింక్యా శిందే తెలిపారు. ఈ కారణంగానే సౌరవ్, ఆశుతోష్‌కు ఐదు రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించారని ఆరోపించారు. కార్యాచరణపై చర్చించేందుకు సీజేపీ జాతీయ కార్యవర్గం బుధవారం సమావేశం కానుందని తెలిపారు. సమావేశం అనంతరం పార్టీ భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తామని చెప్పారు.

# దిల్లీలో సీజేపీ నిరసనలు భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు

**దిల్లీ:** దేశ రాజధాని దిల్లీలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితుల నడుమ భద్రతను అత్యంత కట్టుదిట్టం చేశారు. కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం జంతర్ మంతర్ వద్ద నిరసనలు చేపడతామని కాక్రోచ్ జనతా పార్టీ ప్రకటించిన నేపథ్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో సీజేపీ తమను దిల్లీకి రాకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించింది. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల నుంచి వస్తున్నవారిని అడ్డుకుంటున్నారని పేర్కొంది. నాగ్?పుర్?, భోపాల్ స్టేషన్లలో పలువురిని అదుపులోకి తీసుకున్నారని, అయిన ప్పటికీ తమ నిరసన కార్యక్రమం ఆగదని స్పష్టం చేసింది.రైళ్లు రద్దు మరోవైపు ట్రాఫిక్ రద్దీని కారణంగా చూపుతూ, ఈ రోజు, (అక్టోబర్ 10) ఉదయం 4 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు దిల్లీ, హజ్రత్ నిజాముద్దీన్‌కు రావాల్సిన మెయిల్, ఎక్స్‌ప్రెస్ రైళ్లను రద్దు చేసినట్లు రైల్వేశాఖ తెలిపింది.ఇండియా కూటమి నిరసనలుమరోవైపు కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి సహా పలు పార్టీలు సీజేఐకు వ్యతిరేకంగా నిరసనలు కొనసా గిస్తున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం రాజధానిని హై అలర్ట్‌లో ఉంచింది. శాంతిభద్రతల పరిరక్షణ కోసం 20 వేల



మందికి పైగా దిల్లీ పోలీసులు, పారామిలటరీ బలగాలను మోహరించగా, కేవలం ఛత్తీస్‌గఢ్, బంగాల్ నుంచే 7 వేల మంది సిబ్బందిని ప్రత్యేకంగా దిల్లీకి రప్పించారు. సీజేఐ నిరసనలకు అనుమతి నిరాకరణ సీజేపీ జంతర్ మంతర్ వద్ద చేపట్టాలని అనుకున్న నిరసన కార్యక్రమానికి పోలీసులు అనుమతి నిరాకరించారు. ఆ ప్రాంతాన్ని తమ అధీనంలోకి తీసుకుని సెక్షన్ 163 విధించారు. దిల్లీ సరిహద్దుల్లో ముమ్మరంగా వాహనాల తనిఖీలు చేపడుతూ, సెం ట్రల్ దిల్లీ పరిధిలోని అన్ని మెట్రో స్టేషన్లను అర్ధరాత్రి నుంచే మూసివేస్తున్నట్లు ప్రకటించారు. అంతా అమిత్ షా పర్యవేక్షణలోనే!మరోవైపు కేంద్ర హోంమంత్రి అమిత్ షా తన అన్ని అధికారిక పర్యటనలు, అపాయింట్‌మెంట్లను రద్దు చేసుకుని, భద్రతా పరిస్థితిపై వరుసగా సమీక్షలు నిర్వహిస్తున్నా రు. ఇండీ కూటమి ప్రతినిధి బృందం కాసేపట్లో రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలవనుంది. మధ్యాహ్నం సంవిధాన్ సదన్ హాల్‌లో సమావేశమై తదుపరి కార్యాచరణతో పాటు దేశవ్యాప్త ఉద్యమంపై సమాలోచనలు జరపనుంది. దిల్లీకి రాకుండా దక్షిణాది రాష్ట్రాల నుంచి వస్తున్న తమ కార్యకర్తలను నాగ్‌పుర్, భోపాల్ రైల్వే స్టేషన్లలోనే పోలీసులు అదుపులోకి తీసుకుంటున్నారంటూ కాంగ్రెస్ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు

## హనీట్రాప్.. పాకిస్తాన్‌కు రక్షణశాఖ సమాచారం అందజేత..?

**కోయంబత్తూరు:**హనీట్రాప్‌లో చిక్కుకుని.. భారత రక్షణ శాఖకు చెందిన సున్నితమైన సమాచారాన్ని పాకిస్తాన్‌కు అందజేసిన ఇండియన్ నేవీ అధికారిని పోలీసులు అరెస్టు చేశారు. తమిళనాడులోని కోయంబత్తూరులో నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. అరెస్టైన నేవీ అధికారి పేరు ప్రదీప్ ముఖర్జీ. పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందిన వాడు. విశాఖపట్నంలోని ఈస్టర్న్ నావల్ కమాండ్‌లో నావికుడిగా పని చేస్తున్నాడు.అతడు కోయంబత్తూరులోని ఐఎన్ఎస్ అగ్రానిలో ఒక కోర్సుకు సంబంధించి శిక్షణ తీసుకుంటుండగా పోలీసులు శనివారం అరెస్టు చేశారు. బెంగాల్‌కు చెందిన ప్రదీప్ 2014లో ఇండియన్ నేవీకి ఎంపికయ్యాడు. కొన్ని నెలలుగా అతడు హనీట్రాప్‌లో చిక్కుకున్నాడు. పాకిస్తాన్‌కు చెందిన ఒక మహిళతో సోషల్ మీడియాలో పరిచయం ఏర్పడింది. ఆ మహిళ పాకిస్తాన్ రహస్య ఏజెంట్. ఆమెతో పరిచయం ఏర్పడిన తర్వాత ఒక్కొక్కటిగా భారత నేవీకి సంబంధించిన రహస్య సమాచారాన్ని ఆమెకు చేరవేస్తూ వచ్చాడు. నౌకల కదలికలు, నౌకల వివరాలు, వాటి పనితీరు, కార్యనిర్వహణ వంటి అంశాలకు సంబంధించిన సమాచారాన్ని అందించాడు. ఏపీ పోలీసులకు చెందిన కౌంటర్ ఇంటెలిజెన్స్ (సీఐ) నిఘా పెట్టింది. ఈ విభాగం తీవ్రవాదంతోపాటు సరిహద్దులో ఉగ్రవాదం వంటి అంశాలపై ప్రత్యేకంగా పనిచేస్తుంది.



## జంతర్‌మంతర్ వద్ద ఆంక్షలు, సీజేపీ సభ్యుల అరెస్ట్‌పై ప్రకాష్ రాజ్ ఆగ్రహం

**న్యూఢిల్లీ:**దేశ రాజధానిలోని చారిత్రాత్మక నిరసన వేదిక అయిన జంతర్‌మంతర్‌పై విధించిన ఆంక్షలు, కాక్రోచ్ జనతా పార్టీ(సీజేపీ) సభ్యుల అరెస్ట్‌పై ప్రముఖ నటుడు ప్రకాష్ రాజ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. జాతీయ జెండాతో జంతర్‌మంతర్‌లోకి ప్రవేశించిన సీజేపీ సభ్యులు సౌరవ్ దాస్, అశుతోశ్ రాం కాలను పోలీసులు అరెస్టు చేసి ఐదు రోజుల జ్యుడీషియల్ కస్టడీకి తరలించా డు. దీనిపై ప్రకాశ్ రాజ్ తీవ్ర విచారం వ్యక్తం చేశాడు. ఈ మేరకు ఎక్స్ (శ) వేదికగా ఓ వీడి యోను విడుదల చేశాడు.ప్రకాష్ రాజ్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ తీరును, జంతర్‌మంతర్‌ను నిరసన వేదికగా డీనోటిఫై చేయడాన్ని తీవ్రంగా తప్పుపట్టాడు. ప్రభుత్వాలు నిరసన వేదికలను మార్చగలవేమో కానీ, ఈ దేశ ప్రజల గొంతును ఎప్పటికీ అణచివేయలేవని అతడు హెచ్చరిం చారు. ' నిరసన వేదికను మార్చవచ్చు. నిరసల ను ఆపొచ్చు.. కానీ ఈ దేశ ప్రజల గొంతును




ఎవరూ ఆపలేరు. కేంద్రం తీసుకున్న చర్యల కారణంగా ఇప్పుడు దేశమంతా జంతర్ మంతర్‌గా మారుతుంది' అంటూ ప్రకాశ్ రాజ్ ఆగ్రహం వ్యక్తం చేశాడు.ప్రజలు నిత్యం ప్రభుత్వాలను ప్రశ్నిస్తూనే ఉంటారని, ప్రజాస్వామ్య హక్కులను కాలరాసే చర్యలను ప్రజలు సహించబోరని ప్రకాశ్ రాజ్ వెల్లడించాడు. గతంలో బెంగళూరులో జరిగిన సీజేపీ నిరసన కార్యక్రమంలో తాను కూడా భాగస్వామ్యమయ్యానని గుర్తుచేస్తూ.. ప్రజాస్వా మ్య పరిరక్షణ కోసం గళం విప్పడం ప్రతి ఒక్కరి బాధ్యత ప్రకాష్ రాజ్ అభిప్రాయపడ్డాడు.

# విపక్ష ఎంపీలను అరెస్ట్ చేయడం, చర్చలకు నిరాకరించడం ప్రజాస్వామ్యానికే ప్రమాదం

**దిల్లీ:**విపక్ష ఎంపీలను అరెస్ట్ చేయడం, చర్చలకు నిరాకరించడం ప్రజాస్వామ్యానికే ప్రమాదం: కాంగ్రెస్‌కేంద్ర ఎన్నికల సంఘం తీరును నిర సిస్తూ ఆందోళన చేపట్టిన ప్రతిపక్ష ఎంపీలను పోలీసులు నిర్బంధించడం, వారిని కలిసేందుకు చీఫ్ ఎలక్షన్ కమిషనర్ (సీఈసీ) నిరాకరిం చడంపై కాంగ్రెస్ ఆగ్రహం వ్యక్తం చేసింది. దాదాపు 250 మంది పార్లమెంటు సభ్యులు ప్రజా సమస్యలపై, ఎన్నికల ప్రక్రియలో వెలుగు చూసిన అంశాలపై సీఈసీని కలవాలని అను కుంటే ఆయన నిరాకరించడం దేశ ప్రజాస్వా మ్యానికి మంచిది కాదని కాంగ్రెస్ సీనియర్ నేత, పంజాబ్ ఇన్‌చార్జ్ సచిన్ పైలట్ అన్నారు. పంజాబ్‌లోని మొహాలీలో ఆయన మీడియాతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం తీరుపై విమర్శలు గుప్పించారు. "ఎస్ఐఆర్ తదితర అంశాల గురించి ప్రశ్నలు లేవనెత్తడానికి వచ్చిన 250 మంది పార్లమెంట్ సభ్యులు కలవడానికి వస్తే సీఈసీ జ్ఞానేశ్ కుమార్ నిరాకరించారు.




ప్రజాప్రతినిధులను అదుపులోకి తీసుకుని బస్సుల్లో పోలీస్ స్టేషన్లకు తరలించారు. అంతేందుకు, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎప్పుడు నిరసనలకు వెళ్లినా భారీగా పోలీసులను మోహరించి, ఆయన్ను బలవంతంగా అక్కడినంచి తరలిస్తారు. ఇది ప్రజాస్వామ్యానికి ఏ మాత్రం మంచిది కాదు. ఎన్నికల సంఘం అధికారులపై గానీ, సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌పై గానీ ఏవైనా ప్రశ్నలు అడిగితే, ఈసీ అధికారులు సమాధానం చెప్పా ల్సింది పోయి ప్రతిసారి బీజేపీ ప్రతినిధులు బదులివ్వడం విడ్డూరంగా ఉంది. ఈసీలో అంతర్గత విభేదాలు ఉన్నాయి. తమ ప్రమేయం లేకుండా, సరైన సంప్రదింపులు జరపకుండా చట్టాలను రూపొందించారని చెబుతున్నారు. ఇటువంటి అంశాలపై ప్రశ్నలు అడగడం విపక్షాల హక్కు, బాధ్యత."– సచిన్ పైలట్, పంజాబ్ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్గా, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐ ఆర్) ప్రక్రియలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ, ఇండీ కూటమి నాయకులు గత కొన్ని రోజులుగా దేశ రాజధాని దిల్లీలో నిరసనలు తెలుపుతున్నారు. ఎన్నికల సంఘం పారదర్శకతను కోల్పోయిందని, ఓటరు జాబితాల సవరణలో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ, సీఈసీ జ్ఞానేశ్? కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

# సంపాదకీయం

## మస్క్ కోసం నిబంధనలు మారవు



భారత్‌లో వ్యాపారం చేయాలంటే ఈ దేశ చట్టాలను పాటించాల్సిందే. ఇది కొత్తగా చెప్పాల్సిన నియమమేమీ కాదు. ప్రపంచంలో ఏ దేశంలోనైనా ఇదే విధానం. కానీ టెస్లా, స్పేస్‌ఎక్స్, స్టార్‌లింక్ వంటి సంస్థల అధినేతగా ఉన్న ఎలాన్ మస్క్ మాత్రం ఈ సాధారణ సూత్రాన్ని మరచిపోతున్నట్టుగా కనిపిస్తోంది. భారత్‌లో స్టార్‌లింక్ శాటిలైట్ ఇంటర్నెట్ సేవలకు అనుమతుల ప్రక్రియలో జాప్యం జరుగుతుండటంపై ఆయన చేసిన వ్యాఖ్యలు వ్యాపార అసహనాన్ని మించి.. ఒక దేశ అంతర్గత వ్యవహారాలపై అనవసర వ్యాఖ్యలుగా మారాయి. భారత్‌లో స్టార్‌లింక్‌కు యూనిఫైడ్ లైసెన్స్ ఇప్పటికే మంజూరైంది. అయితే భద్రతా అనుమతులు, నియంత్రణపరమైన ఇతర ప్రక్రియలు పూర్తి కావాల్సి ఉంది. ఇది స్టార్‌లింక్‌కు మాత్రమే వర్తించే నిబంధన కాదు. శాటిలైట్ కమ్యూనికేషన్ రంగంలోకి రావాలనుకుంటున్న ఇతర సంస్థలకూ ఇదే ప్రక్రియ వర్తిస్తుంది. రిలయన్స్ జియో, వన్‌వెబ్ తదితర సంస్థలూ ఇదే నియంత్రణ వ్యవస్థ పరిధిలో ఉన్నాయి. అలాంటప్పుడు స్టార్‌లింక్‌ను భారత్ కావాలనే అడ్డుకుంటోందని ఆరోపించడానికి ప్రాతిపదిక ఏమిటి? అయితే మస్క్ అక్కడితో ఆగలేదు. కొందరు 'ఒలిగార్కులు' తమ గుత్తాధిపత్యాన్ని కాపాడుకోవడానికి స్టార్‌లింక్ ప్రవేశాన్ని అడ్డుకుంటున్నారంటూ ధ్వజమెత్తారు. భారత ప్రజలకు మెరుగైన ఇంటర్నెట్ అందకుండా చేయడం నేరం అన్నట్టుగా మాట్లాడారు. భారతీయ వ్యాపారవేత్తలను లక్ష్యంగా చేసుకుని కూడా ఆయన విమర్శలు చేశారు. కానీ తన ఆరోపణలకు తగిన ఆధారాలను మాత్రం చూపలేదు. ఇది ఒక అంతర్జాతీయ పారిశ్రామికవేత్త నుంచి ఆశించదగిన బాధ్యతాయుత వైఖరి కాదు. భారత్‌లో ఇంటర్నెట్ రంగంలో పోటీకి కొదవలేదు. టెలికాం రంగంలో జియో, ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా వంటి సంస్థలు ఇప్పటికే కోట్లాది వినియోగదారులకు సేవలు అందిస్తున్నాయి. శాటిలైట్ ఇంటర్నెట్ రంగంలోనూ పోటీకి ప్రభుత్వం అవకాశం కల్పిస్తోంది. మారుమూల ప్రాంతాలు, కొండ ప్రాంతాలు, సరిహద్దు ప్రాంతాలు, సముద్ర దీవులు వంటి చోట్ల వేగవంతమైన ఇంటర్నెట్ అందించడంలో శాటిలైట్ సాంకేతికత ఉపయోగకరమే. ఆ అవసరాన్ని భారత్ కూడా గుర్తించింది. అందుకే స్టార్‌లింక్‌కు లైసెన్స్ మంజూరు చేసింది. అయితే లైసెన్స్ ఇచ్చినంత మాత్రాన భద్రతా నిబంధనలను పక్కన పెట్టాలని ఏ దేశమూ కోరదు. శాటిలైట్ కమ్యూనికేషన్ అనేది సాధారణ వినియోగదారులకు అందించే సేవ మాత్రమే కాదు. సైనిక, వ్యూహాత్మక, సరిహద్దు భద్రతకు సంబంధించిన అంశాలు కూడా దానితో ముడిపడి ఉంటాయి. వినియోగదారుల సమాచార భద్రత, నెట్‌వర్క్ పర్యవేక్షణ, చట్టబద్ధమైన సమాచార ప్రాప్తి, డేటా భద్రత వంటి అంశాల్లో ప్రభుత్వానికి స్పష్టమైన హామీలు అవసరం. వీటిని పరిశీలించకుండా కేవలం 'ప్రజలకు ఇంటర్నెట్ కావాలి' అన్న కారణంతో విదేశీ సంస్థలకు స్వేచ్ఛ ఇవ్వడం ఏ ప్రభుత్వానికీ సాధ్యం కాదు. స్టార్‌లింక్‌కు భారత్ ఎంత అవసరమో.. భారత్ మార్కెట్ స్టార్‌లింక్‌కు అంతకంటే ఎక్కువ అవసరం. ప్రపంచంలోనే అతిపెద్ద టెలికాం మార్కెట్లలో భారత్ ఒకటి. కోట్లాదిమంది ఇంటర్నెట్ వినియోగదారులు, విస్తరిస్తున్న డిజిటల్ ఆర్థిక వ్యవస్థ, ఇంకా పూర్తిగా కనెక్టివిటీ అందని భారీ గ్రామీణ ప్రాంతం.. ఇవన్నీ స్టార్‌లింక్‌కు అపారమైన వ్యాపార అవకాశాలు. అందుకే భారత్ మార్కెట్లోకి రావాలన్న మస్క్ ఉత్సాహం అర్థం చేసుకోవచ్చు. కానీ ఆ వ్యాపార ప్రయోజనాన్ని దేశ నియంత్రణ వ్యవస్థపై ఒత్తిడి తెచ్చే ఆయుధంగా ఉపయోగించడం మాత్రం ఆమోదయోగ్యం కాదు. స్టార్‌లింక్ భారత్‌కు రావడం వల్ల పోటీ పెరుగుతుంది. సాంకేతికత అందుబాటులోకి వస్తుంది. మారుమూల ప్రాంతాలకు మెరుగైన కనెక్టివిటీ లభించే అవకాశం ఉంటుంది. ఇవన్నీ స్వాగతించాల్సిన పరిణామాలే. కానీ పోటీ అంటే నియమాల నుంచి మినహాయింపు కాదు. విదేశీ పెట్టుబడి అంటే సార్వభౌమాధికారాన్ని తాకట్టు పెట్టడం కాదు. ప్రపంచస్థాయి సాంకేతికతను అందించడం అంటే దేశ భద్రతా ఆందోళనలను విస్మరించడానికి లైసెన్స్ కాదు. మస్క్ ప్రపంచాన్ని మార్చే సాంకేతికతలను సృష్టించిన పారిశ్రామికవేత్త కావచ్చు. కానీ ఎంతటి సాంకేతిక సామర్థ్యం ఉన్నా, ఏ దేశ చట్టాలకూ అతీతుడు కాదు. భారత్ ఆయనకు మార్కెట్ కావచ్చు; భారతీయులు ఆయనకు వినియోగదారులు కావచ్చు. కానీ భారత్ ఆయన నియంత్రించగలిగే మార్కెట్ కాదు. ఇది సార్వభౌమ దేశం. స్టార్‌లింక్ రావడాన్ని భారత్ అడ్డుకోవాల్సిన అవసరం లేదు. అదే సమయంలో స్టార్‌లింక్ కోసం భారత్ తన నియమాలను మార్చుకోవాల్సిన అవసరం అంతకంటే లేదు. భారత్‌కు స్టార్‌లింక్ అవసరం ఉండవచ్చు. కానీ స్టార్‌లింక్‌కు భారత్ ఇచ్చే అనుమతి భారత నిబంధనల ప్రకారమే ఉండాలి. మస్క్ ఎంత త్వరగా ఈ వాస్తవాన్ని అర్థం చేసుకుంటే ఆయనకూ, స్టార్‌లింక్‌కూ అంత మంచిది.

## జీఓలు.. బారికేడ్లతోనే పాలన సాగుతుందా?

### - ప్రజల ప్రశ్నలకు సమాధానాలేవి? ప్రజాస్వామ్యంలో ఆంక్షలే పరిష్కారమా?



ప్రజాస్వామ్యంలో ప్రజలే పాలకులకు అధికారం కట్టబెడతారు. అలాంటి ప్రజలు తమ సమస్యలపై ప్రశ్నలు అడిగినప్పుడు, ప్రభుత్వ విధానాలను విమర్శించినప్పుడు వారికి సమాధానాలు చెప్పాల్సిన బాధ్యత పాలకులపై ఉంటుంది. ప్రజల సందేహాలను నివృత్తి చేయడం, వారి అభిప్రాయాలను గౌరవించడం, విమర్శలను ప్రజాస్వామ్య స్ఫూర్తితో స్వీకరించడం ప్రభుత్వాల ప్రధాన కర్తవ్యం. అయితే ప్రజల ప్రశ్నలకు సమాధానాలు చెప్పాల్సిన చోట ఆంక్షలు విధించడం, నిరసనలను అడ్డుకునేందుకు బారికేడ్లు ఏర్పాటు చేయడం, ప్రజల కదలికలను పరిమితం చేయడం వంటి చర్యలు ప్రజాస్వామ్య వ్యవస్థలో తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. పాలన అంటే కేవలం ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేయడం, నిబంధనలు అమలు చేయడం మాత్రమే కాదు. ప్రజల సమస్యలను అర్థం చేసుకొని వాటికి పరిష్కారాలు చూపించడం కూడా పాలకుల బాధ్యతేననే విషయాన్ని గుర్తించాలి. ప్రజాస్వామ్యానికి ప్రజల విశ్వాసమే పునాదిఎన్నికల్లో విజయం సాధించడంతో ప్రభుత్వ బాధ్యత ముగిసిపోదు. ఎన్నికల ద్వారా అధికారంలోకి వచ్చిన పాలకులు ప్రజలకు జవాబుదారీగా వ్యవహరించాలి. ప్రజలు లేవనెత్తే ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలి. ప్రభుత్వ నిర్ణయాలు, విధానాలు ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలి. ప్రజల హక్కులకు భంగం కలగకుండా పరిపాలన సాగించాలి. ప్రజాస్వామ్యంలో అధికారానికి అసలైన బలం ప్రజల విశ్వాసమే తప్ప, ఆంక్షలు, నిర్బంధాలు కాదనే విషయాన్ని పాలకులు గుర్తించాలి. ప్రభుత్వ విధానాలపై విమర్శలు వచ్చినప్పుడు వాటిని శత్రుత్వంగా భావించడం సరికాదు. ప్రజల అభిప్రాయాలను తెలుసుకొని, అవసరమైన చోట తప్పులను సరిదిద్దుకోవడం ద్వారా పాలన మరింత మెరుగుపడుతుంది. ప్రజల గొంతును అణచివేయడం వల్ల సమస్యలు పరిష్కారం కావు. పైగా ప్రజల్లో అసంతృప్తి పెరిగే ప్రమాదం ఉంటుంది. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు అత్యంత కీలకమైనది. ప్రభుత్వ నిర్ణయాలపై అసమ్మతి వ్యక్తం చేయడం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆందోళనలు చేపట్టడం ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగమే. శాంతియుతంగా తమ అభిప్రాయాలను వ్యక్తం చేసే పౌరుల హక్కులను గౌరవించాలి. నిరసనల సందర్భంగా శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చూడటం ప్రభుత్వ బాధ్యతే అయినప్పటికీ, ఆ పేరుతో ప్రజల సాధారణ జీవనాన్ని విస్తృతంగా ప్రభావితం చేసే చర్యలకు పాల్పడటం సమంజసం కాదు. నిరసనలను నియంత్రించేందుకు అవసరమైన చర్యలు తీసుకునేటప్పుడు వాటి తీవ్రత, పరిధి, ప్రజలపై పడే ప్రభావాన్ని పరిగణనలోకి తీసుకోవాలి. ప్రజల రాకపోకలకు అంతరాయం కలగకుండా, అత్యవసర సేవలకు ఆటంకం లేకుండా, నిరసనకారులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేసేందుకు తగిన అవకాశాలు కల్పించాలి. ప్రజల హక్కులను కాపాడుతూనే శాంతిభద్రతలను పరిరక్షించే సమతుల్య విధానాన్ని అనుసరించాలి.

# రష్యా డీజిల్‌పై ట్రంప్ ద్వంద్వనీతి

అంతర్జాతీయ రాజకీయాల్లో శాశ్వత మిత్రులు ఉండరు, శాశ్వత శత్రువులు ఉండరు.. శాశ్వతంగా ఉండేది జాతీయ ప్రయోజనాలే అనే మాట మరోసారి నిజమవుతోంది. ప్రపంచానికి ప్రజాస్వామ్యం, న్యాయం, అంతర్జాతీయ నియమాల గురించి ఉపన్యాసాలు ఇచ్చే అగ్రరాజ్యం అమెరికా, తన ఆర్థిక ప్రయోజనాల విషయానికి వచ్చేసరికి అదే నియమాలను ఎలా పక్కన పెడుతుందో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా తీసుకున్న రష్యా డీజిల్ కొనుగోలు నిర్ణయం స్పష్టం చేస్తోంది. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నందుకు భారత్‌పై సుంకాల భారం మోపుతూ, ఆ దేశానికి ఆర్థికంగా సహకరిస్తున్నారంటూ విమర్శలు చేసిన ట్రంప్.. ఇప్పుడు తన దేశ అవసరాల కోసం అదే రష్యా నుంచి డీజిల్ దిగుమతి చేసుకోవడానికి సిద్ధపడటం అంతర్జాతీయ రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. అమెరికా తన ప్రయోజనాల కోసం తీసుకున్న ఈ నిర్ణయం భారత్ విషయంలో అనుసరించిన ద్వంద్వ వైఖరిని ప్రపంచం ముందు నిలబెట్టింది. రష్యా ఉక్రెయిన్ మధ్య కొనసాగుతున్న యుద్ధం నేపథ్యంలో రష్యా ఆదాయాన్ని తగ్గించడం ద్వారా ఆ దేశ యుద్ధ సామర్థ్యాన్ని దెబ్బతీయాలన్నది అమెరికా సహా పాశ్చాత్య దేశాల ఆంక్షల ప్రధాన ఉద్దేశం. ఈక్రమంలో రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న దేశాలపై కూడా అమెరికా ఒత్తిడి పెంచింది. ముఖ్యంగా భారత్ రష్యా నుంచి తక్కువ ధరకు ముడిచమురు కొనుగోలు చేయడాన్ని ట్రంప్ ప్రభుత్వం తప్పుబట్టింది. భారత్‌పై అదనపు సుంకాలు విధించడంతోపాటు, రష్యా నుంచి ఇంధనం కొనుగోలు చేసే దేశాలపై మరింత కఠినమైన చర్యలు తీసుకుంటామనే హెచ్చరికలు చేసింది. భారత్ తన ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, ఆర్థిక ప్రయోజనాలకు అనుగుణంగా తీసుకున్న నిర్ణయాన్ని కూడా అమెరికా రాజకీయ ఒత్తిడికి ఒక సాధనంగా ఉపయోగించుకుంది. అయితే, ఇప్పుడు పరిస్థితి తారుమారైంది. అమెరికాలో ఇంధన ధరలు పెరగడం, దేశీయంగా ప్రజలపై పడుతున్న ఆర్థిక భారం, రాబోయే మధ్యంతర ఎన్నికల నేపథ్యంలో పెరుగుతున్న రాజకీయ ఒత్తిడి వంటి అంశాల మధ్య ట్రంప్ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో డీజిల్ సరఫరా ఒప్పందాన్ని ప్రకటించారు. అక్టోబర్ 9న వెలువడిన ప్రకటన ప్రకారం, రష్యా నుంచి డీజిల్ సరఫరాలను ప్రారంభించి, తదుపరి దశల్లో వాటిని పెంచే ప్రణాళికను ట్రంప్ వెల్లడించారు. ఈ నిర్ణయానికి అనుగుణంగా అమెరికా ఆర్థిక శాఖ కూడా రష్యా డీజిల్‌కు సంబంధించిన కొన్ని లావాదేవీలకు పరిమిత కాలానికి అనుమతినిచ్చింది. అయితే ప్రకటించిన సరఫరాలన్నీ పూర్తిగా అమలవుతాయా, అవి అమెరికా మార్కెట్‌లో ధరలను ఎంతవరకు తగ్గిస్తాయా అన్నది ఇంకా తేలాల్సి ఉంది. ఇక్కడే అసలు ప్రశ్న మొదలవుతోంది. అమెరికాకు ఇంధనం అవసరమైనప్పుడు రష్యా నుంచి డీజిల్ కొనుగోలు చేయడం జాతీయ ప్రయోజనమైతే, భారత్ తన ఇంధన అవసరాల కోసం రష్యా నుంచి చమురు కొనుగోలు చేయడం తప్పెలా అవుతుంది? అమెరికా ప్రజలపై ధరల భారం పడకూడదని ట్రంప్ భావించడం సమంజసమే. కానీ అదే ఆర్థిక తర్కాన్ని భారత్ అనుసరించినప్పుడు దానిని తప్పుబట్టడం ఏ విధంగా న్యాయబద్ధమవుతుంది? అమెరికాకు ఒక న్యాయం, భారత్‌కు మరో న్యాయం ఉండాలా? ఈ ప్రశ్నకు ట్రంప్ ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద ఇంధన వినియోగదారులలో ఒకటి. దేశీయ అవసరాలకు సరిపడా ముడిచమురును ఉత్పత్తి



చేసుకోలేకపోవడంతో, దిగుమతులపై ఎక్కువగా ఆధారపడుతోంది. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ధరలు పెరిగితే రవాణా ఖర్చులు పెరుగుతాయి. రవాణా ఖర్చులు పెరిగితే నిత్యావసర వస్తువుల ధరలు కూడా పెరుగుతాయి. దాని ప్రభావం సామాన్య ప్రజల కుటుంబ బడ్జెట్‌పై పడుతుంది. వ్యవసాయం, పరిశ్రమలు, రవాణా, విద్యుత్ ఉత్పత్తి వంటి అనేక రంగాలపై ఇంధన ధరల ప్రభావం ఉంటుంది. అందువల్ల తక్కువ ధరకు లభించే ముడిచమురును కొనుగోలు చేయడం భారత్‌కు కేవలం వాణిజ్య నిర్ణయం మాత్రమే కాదు; దేశ ఆర్థిక స్థిరత్వానికి సంబంధించిన అంశం కూడా. రష్యా–ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైన తర్వాత అంతర్జాతీయ ఇంధన మార్కెట్లలో చోటుచేసుకున్న మార్పులను భారత్ తనకు అనుకూలంగా ఉపయోగించుకుంది. రష్యా నుంచి రాయితీ ధరలకు ముడిచమురును కొనుగోలు చేయడం ద్వారా దిగుమతి ఖర్చులను నియంత్రించేందుకు ప్రయత్నించింది. ఇది భారత ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని తీసుకున్న నిర్ణయం. ఒక దేశం తన ప్రజలకు అందుబాటులో ఉండే ధరలకు ఇంధనాన్ని సమకూర్చుకోవాలనుకోవడం అంతర్జాతీయ చట్టాలకు విరుద్ధమైన ఆలోచన కాదు. అంతేకాకుండా, భారత్ తన విదేశాంగ విధానంలో వ్యూహాత్మక స్వతంత్రతకు ప్రాధాన్యం ఇస్తోంది. అమెరికాతో సంబంధాలను కొనసాగిస్తూనే రష్యాతోనూ సంబంధాలను కాపాడుకోవాలనే వైఖరి దశాబ్దాలుగా భారత దౌత్య విధానంలో భాగంగా ఉంది. అయినప్పటికీ, భారత్ రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తోందనే కారణంతో అమెరికా అదనపు సుంకాలు విధించడం, మరిన్ని ఆంక్షలు విధిస్తామని హెచ్చరించడం అంతర్జాతీయ వాణిజ్యంలో సమానత్వ సూత్రంపై సందేహాలు కలిగించింది. ఇప్పుడు అమెరికా కూడా రష్యా నుంచి డీజిల్ కొనుగోలుకు సిద్ధపడటంతో ఆ సందేహాలు మరింత బలపడ్డాయి. అమెరికా తన అవసరాల కోసం తీసుకున్న నిర్ణయాన్ని సమర్థించుకుంటూ, భారత్‌కు మాత్రం అలాంటి నిర్ణయం తీసుకునే స్వేచ్ఛ లేదన్నట్లుగా వ్యవహరించడం ద్వంద్వ ప్రమాణాలకు నిదర్శనం. అయితే, ఈ వ్యవహారాన్ని కేవలం వ్యక్తిగత రాజకీయ విమర్శలకు పరిమితం చేయకూడదు. దేశాల ఇంధన అవసరాలు, దిగుమతి చేసుకునే ఇంధన రకం, ఆంక్షల పరిధి, ఒప్పందాల నిబంధనలు వేర్వేరుగా ఉండవచ్చు. రష్యా నుంచి ముడిచమురు కొనుగోలు చేయడం, రష్యాలో ఉత్పత్తి చేసిన డీజిల్‌ను దిగుమతి చేసుకోవడం రెండూ ఒకే రకమైన వాణిజ్య లావాదేవీలు కావు. ట్రంప్ నిర్ణయం వెనుక దేశీయ రాజకీయాల ప్రభావాన్ని కూడా విస్మరించలేం. అమెరికాలో ఇంధన ధరలు పెరగడం పాలక ప్రభుత్వానికి రాజకీయంగా ఇబ్బందికరంగా మారవచ్చు. ముఖ్యంగా ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో ధరల నియంత్రణ ఓటర్ల అభిప్రాయాలను ప్రభావితం చేసే అంశం. ప్రజలకు తక్కువ ధరలకు ఇంధనం అందించగలిగితే రాజకీయంగా ప్రయోజనం కలుగుతుందని పాలకులు భావించడం సహజం. అందుకే రష్యాతో సంబంధాల విషయంలో గతంలో అనుసరించిన కఠిన వైఖరిని సడలించేందుకు ట్రంప్ సిద్ధపడినట్లు కనిపిస్తోంది. అయితే, ఇంధన ధరల తగ్గింపు ఎంతవరకు సాధ్యమవుతుందన్నది సరఫరాల పరిమాణం, అంతర్జాతీయ డిమాండ్, రవాణా వ్యయాలు, శుద్ధి సామర్థ్యం వంటి అంశాలపై ఆధారపడి ఉంటుంది. కేవలం ఒప్పంద ప్రకటనతోనే ధరలు గణనీయంగా తగ్గుతాయని చెప్పలేం. ఈ ఒప్పందం ఉక్రెయిన్‌కు కూడా ఆందోళన కలిగిస్తోంది. రష్యా యుద్ధం కొనసాగుతున్న సమయంలో ఆ దేశానికి ఇంధన ఎగుమతుల ద్వారా ఆదాయం లభిస్తే, అది పరోక్షంగా రష్యా ఆర్థిక వ్యవస్థకు తోడ్పడవచ్చన్నది ఉక్రెయిన్ వాదన. అమెరికా ఇంతకాలం రష్యా ఆదాయాన్ని తగ్గించేందుకు ప్రయత్నించిన నేపథ్యంలో, ఇప్పుడు అదే దేశం నుంచి డీజిల్ కొనుగోలు చేయాలనే నిర్ణయం ఆంక్షల ప్రభావాన్ని ప్రశ్నార్థకం చేస్తోంది. రష్యా నుంచి ఇంధన కొనుగోళ్లు యుద్ధానికి ఎంతవరకు ఆర్థికంగా దోహదపడతాయన్నది వేరే విశ్లేషణకు సంబంధించిన అంశమైనప్పటికీ, అమెరికా విధానంలో కనిపిస్తున్న మార్పు మిత్రదేశాల్లో అనుమానాలకు తావిస్తోంది. భారత్ తన ఇంధన భద్రతను బలోపేతం చేసుకోవడానికి దిగుమతుల మూలాలను విస్తరించాలి. ఒకే దేశంపై అధికంగా ఆధారపడకుండా, రష్యా, పశ్చిమాసియా, అమెరికా తదితర ప్రాంతాల నుంచి సరఫరాలను సమతుల్యం చేసుకోవాలి. దేశీయ చమురు అన్వేషణ, ప్రత్యామ్నాయ ఇంధన వనరులు, విద్యుత్ ఆధారిత రవాణా, పునరుత్పాదక ఇంధన రంగాల్లో పెట్టుబడులను పెంచాలి. అంతర్జాతీయ రాజకీయాల్లో ఏ దేశం ఎప్పుడు తన వైఖరిని మార్చుకుంటుందో చెప్పలేని పరిస్థితుల్లో, స్వయం సమృద్ధి దిశగా అడుగులు వేయడం అత్యంత అవసరం. చివరగా, ట్రంప్ రష్యా డీజిల్ ఒప్పందం భారత్‌కు ఒక ముఖ్యమైన పాఠాన్ని నేర్పుతోంది. అంతర్జాతీయ రాజకీయాల్లో నీతి, న్యాయం, ప్రజాస్వామ్యం వంటి విలువల గురించి ఎంతగా మాట్లాడినా, సంక్షోభ సమయంలో దేశాలు ముందుగా తమ ప్రయోజనాలనే పరిగణనలోకి తీసుకుంటాయి. అమెరికా తన ప్రజల కోసం రష్యా డీజిల్‌ను కొనుగోలు చేయడం తప్పు అని మాత్రమే చెప్పడం ఈ సమస్యకు పరిష్కారం కాదు. కానీ అదే నిర్ణయం తీసుకున్న భారత్‌ను గతంలో శిక్షించడానికి ప్రయత్నించడం మాత్రం ప్రశ్నించదగిన ద్వంద్వ వైఖరి. అమెరికాకు తన ప్రజల ప్రయోజనాలను కాపాడుకునే హక్కు ఉన్నట్లే, భారత్‌కు కూడా తన ప్రజల ప్రయోజనాలను పరిరక్షించుకునే హక్కు ఉంది. ఇంధన కొనుగోళ్ల విషయంలో దేశాల మధ్య సమానమైన ప్రమాణాలు ఉండాలి. ఆంక్షలు న్యాయబద్ధమైన లక్ష్యాలతో, స్థిరమైన విధానంతో అమలు కావాలి.

శక్తిమంతమైన దేశాలు తమకు అనుకూలంగా నియమాలను మార్చుకుంటూ, ఇతర దేశాలకు మాత్రం నీతిపాఠాలు చెప్పడం అంతర్జాతీయ సహకారానికి మేలు చేయదు. ప్రపంచానికి కావలసింది బలవంతుడి నిర్ణయమే న్యాయం అనే వ్యవస్థ కాదు; అన్ని దేశాల సార్వభౌమత్వాన్ని, ఆర్థిక అవసరాలను, సమాన హక్కులను గౌరవించే అంతర్జాతీయ వ్యవస్థ. ట్రంప్ రష్యా డీజిల్ నిర్ణయం ఆ దిశగా ఆలోచించాల్సిన అవసరాన్ని మరోసారి గుర్తుచేస్తోంది. అమెరికా ప్రయోజనమే జాతీయ ప్రయోజనమైతే, భారత ప్రయోజనం కూడా జాతీయ ప్రయోజనమే. ఈ సత్యాన్ని ప్రపంచం గుర్తించాలి.

# కళ్లు మూసుకున్న టీవీ ఛానళ్లు

కాక్రోచ్ జనతా పార్టీ ఆరంభం నుండి దాని కార్యక్రమాల ప్రసారాలపై మన టీవీ ఛానళ్లు దూరంగా ఉంటున్నాయి. గత 12 ఏండ్లుగా దేశంలో ప్రధాని మోడీకి, ఆయన పాలనను ఎదురులేని కాలం నడుస్తోంది. టీవీ ఛానళ్లు కూడా ఆయన గొప్పలకు బాకాలయ్యాయి. అనూహ్యంగా తమాషా పేరుతో వచ్చిన సిజెపి కేంద్ర ప్రభుత్వాన్ని, ప్రత్యేకించి మోడీ, అమిత్ షాలను నిలదీస్తుంటే ఆ వార్తలను మన టీవీ ఛానళ్లు పక్కనబెడుతున్నాయి. 2026 –నీట్ పరీక్షలో జరిగిన పేపర్ లీకేజీకి నిరసనగా రెండు నెలల క్రితం తొలిసారిగా సిజెపి ఆందోళన చేపట్టినప్పుడు కూడా ఢిల్లీ పాలకుల పలుకులనే ఇవి ఉచ్ఛరించాయి. వీరి వెనుక విదేశీ శక్తులున్నాయని, వీరి ఉద్యమం దేశ భద్రతకు హానికారకమని కూడా ప్రైమ్‌టైమ్‌లో ఊదరగొట్టాయి. జులై 20న 'సంసద్ చలో' అంటూ సిజెపి పిలుపుపై దేశవ్యాప్తంగా యువత నుంచి వచ్చిన స్పందన ప్రభుత్వాన్నే దిగి వచ్చేలా చేసింది. కేంద్ర విద్యా మంత్రి రాజీనామా ఇవ్వడంతో ఇవే ఛానళ్లు ప్లేటు ఫిరాయించాయి. దేశమంతా వారి ఆందోళనను సమర్థిస్తుంటే, ఇక తప్పదన్నట్లు ఒక్క రోజులో గొంతు మార్చిన టీవీ ఛానళ్లు ఉన్నాయి. ప్రభుత్వానికి వత్తాసు పలుకుతూ, యువతను తప్పుపడితే ఛానల్ ప్రతిష్ట దెబ్బ తింటుందని, వీక్షకుల దృష్టిలో దోషులుగా మారిపోతామని జాగ్రత్తలు పడ్డాయి. ప్రధాని మోడీకి గట్టి షాక్‌ని ఇచ్చిన కాక్రోచ్ పార్టీ నేతలు 'మా ఉద్యమం



ఇక్కడితో ఆగదు, అడుగడుగునా సర్కారును నిలదీస్తూ, అంతా చక్కదిద్దే దాకా కొనసాగుతుంది' అని ప్రకటించారు. అప్పుడు కూడా ఈ ఛానళ్లు ముందుకొచ్చి సిజెపి నేతలని ఇంటర్వ్యూలు చేయలేదు. వారి కదలికలపై, మాటలపై వచ్చిన రీల్స్ తప్ప ప్రజాస్వామ్య పరిరక్షణలో నాలుగో స్తంబంలో భాగమైన మన దృశ్య ప్రసార మాధ్యమాలు ఆ వైపు వెళ్లలేదు. ఓట్ల సవరణ కోసం ఏర్పడ్డ 'సర్' తప్పిదాల రూపంలో కాక్రోచ్ పార్టీకి మరోసారి కేంద్రాన్ని ప్రశ్నించే అంశం దొరికింది. ఈ నెల పదవ తేదీన వారి నిరసన కోసం ఢిల్లీ, జంతర్ మంతర్‌ను మరోసారి వేదిక చేసుకున్నారు. ఈసారి ఢిల్లీలో సర్కారు ఎన్నడూ లేని ఆంక్షలను విధించింది. ఎన్ని అడ్డంకులు ఏర్పరచినా రకరకాల మార్గాల్లో ఢిల్లీ చేరిన యువజనులు తమ పంతం నెగ్గించుకున్నారనే చెప్పాలి. పదవ తేదీన దేశ రాజధానిలో.. దేశాన్ని అట్టుడుకిస్తున్న సమస్యపై యువత చేపట్టిన ఆందోళన, దానిని ప్రభుత్వం అణచివేసిన తీరును ప్రజలకు చూయించేందుకు టీవీ ఛానళ్లు ఈసారి కూడా ముందుకు రాలేదు. వాటి ప్రాథమ్యాలు వింతగా ఉంటాయి. అనుకోకుండా ఒక కోతి గుడిలో కనిపిస్తే అదో సంచలనం. నాలుగు సినిమా క్లిప్పింగ్స్ కలిపి ఓ కట్టుకథను అల్లి అద్భుత విషయంగా ప్రసారం చేయడమంటే మన టీవీలకు ఎంతో ఇష్టం. ఒక ఇంట్లోంచి రాత్రి విచిత్ర శబ్దాలు వస్తే అది ప్రైమ్‌టైమ్ కంటెంట్. శాస్త్రీయ రుజువులతో భయాన్ని పోగొట్టే కన్నా ఏవేవో క్షుద్ర వీడియో ముక్కలను చూయించి లేని భయాన్ని, మూఢనమ్మకాల్ని పెంచే ప్రయత్నం చేస్తున్నాయి. యువత చేపట్టిన ఆందోళన కన్నా నాలుగు రోజుల ముందు అనగా ఇదే నెల 6న రాహుల్ గాంధీ, ఇండియా కూటమి నేతలతో కలిసి ఇదే 'సర్' సమస్యపైనే చీఫ్ ఎలక్షన్ కమిషనర్ ఆఫీసు ముట్టడికి బయలుదేరారు. వారిని పోలీసులు అడ్డగించడంతో దినమంతా ఆకాశవాణి భవన్‌లో చెట్ల కింద కూచున్నారు. సాయంత్రం పోలీసులు వారిని బలవంతంగా అరెస్టు చేసి తర్వాత వదిలిపెట్టారు.

## శరన్నవరాత్రుల్లో 9 రూపాల్లో అమ్మవారిని ఎందుకు పూజిస్తారు? ఒక్కో రూపం వెనుక ఉన్న విశిష్టత ఇదే!

ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుంచి ప్రారంభం కానున్న దేవి నవరాత్రులు! శక్తి ఆరాధనకు శ్రేష్ఠమైన శరన్నవరాత్రులు! నవదుర్గలుగా తొమ్మిది రూపాల్లో పూజలందుకునే ఆదిశక్తి! అభీష్ట సిద్ధిని కలిగించే నవదుర్గల ఆరాధన



**నవదుర్గల విశిష్టత**
దేవీ నవరాత్రుల్లో ఆది శక్తిని తొమ్మిది రూపాలుగా పూజించటం జరుగుతుంది ఇవే! ఈ స్వరూపాలే నవదుర్గలుగా ప్రసిద్ధి చెందాయి. ఈ తొమ్మిది రూపాలను శ్రద్ధాభక్తులతో పూజిస్తే సకల విజయాలు, సుఖశాంతులు, అష్టైశ్వర్యాలు చేకూరుతాయి. అసలు ఇంతకూ ఎవరీ నవదుర్గలు? ఆ స్వరూపాల విశిష్టత ఏమిటో తెలుసుకుందాం.

**ప్రథమ రూపం – శైలపుత్రి విశిష్టత**
పర్వతరాజైన హిమవంతుని కుమార్తె పార్వతి దేవిని శైలపుత్రి అంటారు. ఈ అమ్మ వారినే గిరిజ అని, హైమవతి అని కూడా పిలుస్తారు! ఈ తల్లి ఒక చేతిలో శూలం మరొక చేతిలో కమలధరించి ఉంటుంది! ఈమె వృషభాన్ని వాహనంగా కలిగి ఉంటుంది. కోరిన కోర్కెలు తీర్చగల తల్లి అయిన శైలపుత్రిని పూజిస్తే స్థైర్యం, ధైర్యం కలుగుతాయని విశ్వాసం.

**ద్వితీయ రూపం– బ్రహ్మచారిణి విశిష్టత**
ఆదిశక్తి ఈ స్వరూపం తపస్సును ఆచరించే రూపం. ఈ అమ్మ వారిని తపశ్చారిణి అని అంటారు! ఈ తల్లి తన కుడి చేతిలో జప మాల, ఎడమ చేతిలో కమండలంతో శ్వేత వస్త్రాలను ధరించి ఉంటుంది! జ్ఞాన దాయిని, మట్లక్ష ప్రసాదిని అయిన బ్రహ్మచారిణి ఆరాధిస్తే జ్ఞానం, ఏకాగ్రత పెరుగుతాయని విశ్వాసం.

**తృతీయ రూపం– చంద్రఘంట విశిష్టత**
ఆదిశక్తి ఈ స్వరూపంలో దర్శనమిచ్చే జగదాంబ సింహ వాహిని. ఈ తల్లి ధనుస్సు, బాణం గద, శూలం, పాశం మొదలగు ఆయుధాలు, పద్మ కమండలం, అభయ, వరద హస్తాలతో పది చేతులలో కలిగి ఉంటుంది. నవరాత్రుల్లో జగదాంబను చంద్రఘంట స్వరూపంలో పూజిస్తే ఆ తల్లి ధైర్యాన్ని వీరత్వాన్ని సకలాభిష్టాలను నెర వేరుస్తుందని విశ్వాసం. చతుర్థ రూపం – కుష్మాండ స్వరూపం విశిష్టతతన మందహాసంతో విశ్వాన్ని సృష్టించిన ఆదిశక్తి స్వరూపమే ఈ కూష్మాండ! గుమ్మడి రూపంలో భూమండలాన్ని కల్పించిన తల్లి ఈ జగదాంబ! ఈ తల్లి తన అమృత హస్తాల్లో చక్రం, గద, ధనుస్సు, బాణం మొదలగు ఆయుధాలను, కమండలం, అమృత కలశం, జపమాల, పద్మంలను ధరించి ఉంటుంది. ఈ కుష్మాండ దేవి తనను ఆరాధించిన భక్తులకు ఆయురారోగ్యాలను ఐశ్వర్యాలను ప్రసాదిస్తుంది.

**పంచమ రూపం – స్కంధమాత విశిష్టత**
శరన్నవరాత్రుల్లో ఆదిశక్తిని స్కందమాత స్వరూపంలో కుమార స్వామి తల్లిగా, సింహవాహినిగా, అష్టభుజ దేవిగా ఆరాధిస్తారు! ఈ తల్లి తనను ఆశ్రయించిన భక్తులకు మోక్షాన్ని, జ్ఞానాన్ని, శాంతి సౌఖ్యాలను ప్రసాదిస్తుంది. ఈ మాతను కొలిస్తే సంతాన సౌభాగ్యం కలుగుతుంది.

**షష్ఠ రూపం – కాత్యాయనీ దేవి విశిష్టత**
ఆదిశక్తి కాత్యాయన మహర్షి తపస్సుకు మెచ్చి ఆయన ఇంట పుత్రికగా జన్మించిందని దేవి భాగవతంలో వివరించి ఉంది. అందుకే ఈ తల్లిని కాత్యాయని అంటారు. త్రిమూర్తుల, సర్వ దేవీ దేవతల శక్తులతో కూడిన మహిషాసుర మర్ధినిగా ప్రసిద్ధం. వీరత్వానికి, ధైర్యానికి ప్రతీక అయిన ఈ తల్లిని పూజిస్తే కష్టాలు, బాధలు తొలగి మనోభీష్టాలు సిద్ధిస్తాయని అంటారు.

**సప్తమ రూపం – కాళరాత్రి విశిష్టత**
దుష్ట శిక్షణకు భయంకరమైన రూపం దాల్చిన దుర్గాదేవి స్వరూపమే కాళరాత్రి! సర్వ దుష్ట భయంకరి శిష్ట అభయంకరి అయిన ఈ తల్లి గాడిద మీద శిరోజాలు విరబోసుకుని ఉంటుంది. తనను ఆశ్రయించిన భక్తులకు ఈమె సర్వదా శుభాలను కలిగిస్తుంది. ఈ తల్లిని పూజిస్తే శత్రు బాధలు తొలగుతాయని విశ్వాసం.

**అష్టమ రూపం – మహాగౌరి విశిష్టత**
ఆదిశక్తి అష్టమ స్వరూపమే మహాగౌరి! ఈమెనే భైరవీ స్వరూపం అని కూడా అంటారు. ఈ తల్లి శ్వేత వర్ణంలో మెరిసిపోతూ ఉంటుంది. తన అమృత హస్తాల్లో డమరుకం, త్రిశూలం, అభయ, వరద ముద్రలతో భక్తులను అనుగ్రహిస్తూ ఉంటుంది. సర్వ మంగళ కారిణి అయిన ఈ తల్లి తనను ఆశ్రయించిన భక్తుల పాపాలను హరించి, సకల కోరికలను నెరవేరుస్తుంది. దుర్గాదేవి ఈ సిద్ధిదాత్రి స్వరూపం అణిమ, గరిమ మొదలైన అష్ట మహా సిద్ధులు ప్రసాదిస్తుంది. ఈ తల్లి తన చతుర్భుజాల్లో శంఖ,చక్ర, గదా, పద్మాలను ధరించి, కమలవాసినియై దర్శనమిస్తుంది. సర్వ సిద్ధి ప్రదాయిని అయిన ఈ తల్లి తన భక్తులకు సర్వైశ్వర్యాలను, సర్వాభిష్టాలను ప్రసాదిస్తుంది. దేవి నవరాత్రులలో ఈ తొమ్మిది రూపాలను శ్రద్ధాభక్తులతో పూజిస్తే సకల విజయాలు, జ్ఞానం, సుఖశాంతులు, అష్టైశ్వర్యాలు లభిస్తాయని శాస్త్రవచనం.
ఓం శ్రీ మాత్రేనమః

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న

## ఆఫీస్ పనుల్లో బిజీగా ఉంటున్నారా? – వ్యాయామానికి టైం లేనివారికి 'జోన్ జీరో'!



ప్రస్తుతం చాలా మంది ఎక్కువ సమయాన్ని ఆఫీస్? పనులకే కేటాయిస్తున్నారు. గంటల తరబడి కుర్చీకే పరిమితమవుతున్నారు. దీంతో చాలామంది కనీసం ఎక్సర్?సైజ్ చేసే సమయం కూడా దొరకట్టేదు. దీనివల్ల శారీరక శ్రమ లోపిస్తుంది. లేనిపోని అనారోగ్యాల బారినపడుతున్నారు. అయితే, ఇలా జరగకుండా ఉండాలంటే 'జోన్ జీరో ఎక్సర్?సైజ్'ను అలవాటు చేసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. జిమ్?లో కష్టపడకుండా, శరీరంపై ఒత్తిడి పడకుండా చేసే చిన్న చిన్న ఎక్సర్?సైజ్?లు అని అంటున్నారు. గుండె కొట్టుకునే వేగాన్ని క్రమబద్ధీకరిస్తూ, ఆయాసం లేకుండా సరదాగా ఈ వర్కవుట్లు చేసుకోవచ్చని పేర్కొంటున్నారు. అసలేంటీ 'జోన్ జీరో? : జోన్? జీరో ఎక్సర్?సైజ్? అనేది అతి తక్కువ శ్రమ, తీవ్రతతో కూడిన వ్యాయామం. ఇది గుండె కొట్టుకునే వేగాన్ని నియంత్రణలో ఉంచుతుంది. అందుకే, వృద్ధులు, దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు ఉన్నవారు, ఏవైనా అనారోగ్య సమస్యల నుంచి అప్పుడప్పుడే కోలుకున్న వారు, కీళ్ల నొప్పులు వేధించే వారు, వర్క్ వర్క్ అంటూ నిరంతరం కుర్చీకే పరిమితమయ్యేవారు ఈ జోన్? జీరో ఎక్సర్?సైజ్?లతో మంచి ఫలితాన్ని పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఇలా చేయడం వల్ల శరీరంపై ఒత్తిడి పడకుండానే ఫిట్?గా, చురుగ్గా మారే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. రోజువారీ ఇంటి పనులు, భోజనం తర్వాత నడక, నెమ్మదిగా నడవడం, వీలైనప్పుడు నిలబడి ఉండడం, తేలికపాటి స్ట్రెచింగ్, ట్విస్టింగ్ ఎక్సర్?సైజ్?లు వంటివన్నీ జోన్ జీరో ఎక్సర్?సైజ్? కిందకే వస్తాయని పేర్కొంటున్నారు.అనుబంధంలోనూ "జెన్? జీ" నయా ట్రెండ్ – వారి కోసమే ఎక్కువ వెతుకులాట!ప్రయోజనాలివీ! : జోన్? జీరో ఎక్సర్?సైజ్?ల్లో భాగంగా శరీరంపై ఒత్తిడి పడకపోయినా, చెమటోడ్చకపోయినా చక్కటి ఫిట్?నెట్ సొంతమవుతుందని నిపుణులు చెబుతున్నారు. వీటిని క్రమం తప్పకుండా సాధన చేయడం వల్ల ఇటు శారీరకంగా, అటు మానసికంగా పలు ప్రయోజనాలు చేకూరతాయని తెలియజేస్తున్నారు.
దీర్ఘకాలం పాటు ఈ ఎక్సర్?సైజ్?ల్ని సాధన చేయడం వల్ల శరీరంలోని అదనపు క్యాలరీలు కరిగి బరువు తగ్గచ్చు.
భోజనం తర్వాత 10 నిమిషాలు నడవడం వల్ల రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు పెరగకుండా జాగ్రత్త పడచ్చని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. దీనివల్ల దీర్ఘకాలంలో డయాబెటిస్ ముప్పు తప్పుతుందని నిపుణులు చెబుతున్నారు.ఉరుకుల, పరుగుల లైఫ్?స్టైల్ వల్ల ఒత్తిడి, చిరాకు రావడం సర్వసాధారణం. వీటిని దూరం చేసుకొని మానసిక ప్రశాంతతను చేకూర్చడంలోనూ జోన్ జీరో ఎక్సర్?సైజ్?లు సహకరిస్తాయంటున్నారు నిపుణులు.
ఎక్కువ సేపు కదలకుండా అలాగే కూర్చోవడం వల్ల కండరాలు, కీళ్లు పట్టేస్తుంటాయి. అదే కాసేపు అటూ ఇటూ తిరగడం, చిన్నచిన్న పనులు చేసుకోవడం వల్ల రక్త ప్రసరణ మెరుగై ఆయా సమస్యల నుంచి విముక్తి పొందవచ్చు.
జోన్ జీరో ఎక్సర్?సైజ్?లు ఆకలిని పెంచే అవకాశం కూడా ఉన్నందు వల్ల బద్ధకాన్ని వీడి ఈ సింపుల్ వ్యాయామాలు చేస్తే మంచి ఫలితం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.
శరీరంపై ఒత్తిడి పడని ఈ ఎక్సర్?సైజ్ వల్ల గాయాలయ్యే ప్రమాదం కూడా తక్కువగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. కాబట్టి,

## ప్రెగ్నెన్సీలో "ప్రయాణాలు" చేయడం మంచిదేనా? – నిపుణుల సమాధానమిదే!

మాతృత్వం ఓ వరం. అందుకే ప్రతి మహిళ అమ్మ అని పిలిపించుకోవాలని ఆరాటపడు తుంది. ఇక ప్రెగ్నెంట్? అయ్యారని తెలియగానే చాలా జాగ్రత్తలు తీసుకుంటుంటారు. ఈ క్రమంలోనే తమ పనులు తాము చేసుకోవడానికి కూడా వెనకాడుతుంటారు. ఇక కొద్దిమంది అయితే ఎమర్జెన్సీ పరిస్థితుల్లో తప్ప డెలివరీ అయ్యే దాకా ప్రయాణాలు కూడా మానుకుంటారు. ఎందుకంటే తెలిసి తెలియక చేసే పనుల వల్ల కడుపులోని బిడ్డకు ఏదైనా అసౌకర్యం కలుగుతుందేమో అని భయపడుతుంటారు. ఈ క్రమంలోనే అసలు గర్భంతో ఉన్న ప్రయాణాలు చేయవచ్చా? చేస్తే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? అనే వివ రాలు ఈ స్టోరీలో చూద్దాం.ప్రయాణాలు చేయవచ్చా?: గర్భం దాల్చడం అనేది ఆరోగ్య సమస్య కాదని, ఆ సమయంలో శరీరం, ఆరోగ్యం సహకరిస్తే ఎవరికి వారు అన్ని పనులూ చేసుకోవచ్చని చెబుతున్నారు నిపుణులు. పైగా ఇలా చేయడం వల్ల మరింత చురుగ్గా ఉండగలుగుతారని వివరిస్తున్నారు. పనులే కాకుండా.. గర్భంతో ఉన్నప్పుడు జర్నీలు కూడా చేయొచ్చని, అయితే అందుకు ముందుగా డాక్టర్ సలహా తీసుకోవాలని సూచిస్తున్నారు. ఇక దీంతో పాటు జర్నీ చేయాలనుకునే గర్భిణులు కొన్ని జాగ్రత్తలు కూడా పాటించడం అన్ని విధాలా శ్రేయస్కం మంటున్నారు. ఇదే విషయాన్ని "సెంటర్స్? ఫర్? డిసీజ్? కంట్రోల్? అండ్? ప్రివెన్షన్" కూడా చెబుతోంది.



**తీసుకోవాల్సిన జాగ్రత్తలివే:**
గర్భం ధరించిన మహిళల్లో వికారం, వాంతులు వంటివి కామన్?. కొద్దిమంది ఈ లక్షణాలు మొదటి మూడు నెలలు ఉంటే, మరికొద్దిమ ందికి కొన్ని నెలల పాటు కొనసాగుతాయి. అయితే ప్రయాణాల్లో ఇలాంటి సమస్యలు లేకుండా ఉండాలంటే సులభంగా జీర్ణమయ్యే పోషక ఆహారాన్ని తక్కువ మొత్తంలో తీసుకోవాల్సి ఉంటుందని వివరిస్తున్నారు. ఇక జర్నీ సమయంలోనూ లైట్? ఫుడ్? తీసుకోవడమే మంచిదని సూచిస్తున్నారు.
ప్రయాణాల సమయంలో ప్రెగ్నెన్సీ రిపోర్టులు, డాక్టర్ ప్రిస్క్రిప్షన్స్, మందులు వంటివన్నీ ఎప్పుడూ వెంటే ఉంచుకోవాలని సలహా ఇస్తున్నారు. తద్వారా ఏదైనా ఎమర్జెన్సీ పరిస్థితి వస్తే వెంటనే అక్కడికి దగ్గర్లోని ఆస్పత్రిని సంప్రదించి తగిన చికిత్స తీసుకోవచ్చని వివరిస్తున్నారు.జర్నీ చేసేటప్పుడు వాటర్? బాటిల్?ను తమ వెంటే తీసుకోవాలని వివరిస్తున్నారు. వీలు కుదిరినప్పుడు మధ్యమధ్యలో కొబ్బరి నీళ్లు తాగడం కూడా మంచిదంటున్నారు. దీని వల్ల శరీరంలో వాటర్? లెవల్స్? పడిపోకుండా ఉంటాయని, శరీరానికి తక్షణ శక్తి కూడా వస్తుందం టున్నారు.ప్రయాణాల్లో బిగుతైన వస్త్రాలు కాకుండా లూజుగా , కంఫర్ట్?గా ఉండే దుస్తులు వేసుకో వడం మంచిదని నిపుణులు చెబుతున్నారు. తద్వారా కూర్చున్నా ఇబ్బందిగా అనిపించదని వివరిస్తున్నారు. అలాగే చెప్పుల విషయంలోనూ ఫ్లాట్స్ని ఎంచుకుంటే కంఫర్టబుల్గా నడవడానికి వీలవుతుందని సలహా ఇస్తున్నారు.జర్నీ సమయంలో మధ్యమ ధ్యలో టాయిలెట్స్కి వెళ్లే వారు మరింత అప్రమ త్తంగా ఉండాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ క్రమంలోనే ఆయా వాష్రూమ్స్ డోర్స్, నాబ్స్ని తాకినప్పుడు చేతులు శుభ్రంగా కడుక్కో వడానికి వీలుగా మీ వెంటే ఓ మినీ హ్యాండ్వాష్ బాటిల్ను ఉంచు కోవడం మంచిదంటున్నారు. అలాగే మధ మధ్యలో చేతులు శానిటైజ్ చేసుకోవడమూ ముఖ్యమే అని వివరిస్తున్నారు. ఇక కారులో ప్రయాణాలు చేసే వారు సీట్ బెల్ట్ పెట్టుకోవడం, మధ్యమధ్యలో ప్రశాంతమైన వాతావరణం ఉన్న ప్రదేశంలో వాహనాన్ని ఆపి కాసేపు రిలాక్స్? అవ్వడం, 5 నిమిషాలు తిరగడం వల్ల ప్రయాణ అలసటను దూరం చేసుకోవచ్చని సూచిస్తున్నారు.
ఈ సమస్యలుంటే ప్రయాణాలు వద్దట!: కొన్ని ఆరోగ్య సమస్యలు ఉన్న గర్భిణులు మాత్రం జర్నీలు చేయకపోవడమే మంచిదని చెబుతు న్నారు.సలహా ఇస్తున్నారు.జర్నీ సమయంలో మధ్యమధ్యలో టాయిలెట్స్కి వెళ్లే వారు మరింత అప్రమత్తంగా ఉండాలని నిపుణులు హెచ్చరిసు న్నారు. ఈ క్రమంలోనే ఆయా వాష్రూమ్స్ డోర్స్, నాబ్స్ని తాకినప్పుడు చేతులు శుభ్రంగా కడుక్కోవడానికి వీలుగా మీ వెంటే ఓ మినీ హ్యాండ్వాష్ బాటిల్ను ఉంచుకోవడం మంచిదంటున్నారు. అలాగే మధ్యమధ్యలో చేతులు శానిటైజ్ చేసుకోవడమూ ముఖ్యమే అని వివరిస్తున్నారు. ఈ క్రమంలో గతంలో గర్భస్రావం లేదా ప్రి-మెచ్యూర్మధ్యమధ్యలో చేతులు శానిటైజ్ మధ్యమధ్యలో చేతులు శానిటైజ్ డెలివరీ అయిన వారు, గర్భాశయంలో ఏదైనా సమస్యలున్న వారు, గర్భం దాల్చిన తొలి నెలల్లో రక్తస్రావం లేదా ఇతర సమస్యలెదురైన వారు, లేటు వయసులో గర్భం ధరించడం, కవలలు లేదా ట్రిప్లెట్స్ను మోస్తున్న వారు ప్రయాణాలు చేయకపోవడమే మంచిదంటున్నారు నిపుణులు.

## మహా చండీదేవిగా కనకదుర్గమ్మ- అమ్మవారి ఈ ఉగ్రరూపం వెనుక ఉన్న విశేషాలివే!



ఆశ్వయుజ మాసం రాగానే ఇంద్రకీలాద్రి భక్తజనసందోహంతో నిండి పోతుంది. దేవి నవరాత్రులు తొమ్మిది రోజులు అమ్మవారి దర్శనం కోసం భక్తులు దేశవిదేశాల నుంచి తరలి వస్తారు. అమ్మవారిని రోజుకో రూపంలో దర్శించి భక్తులు పులకించి పోతారు. ఈ నేపథ్యంలో దసరా నవరాత్రులలో నాలుగో రోజు అవతార విశేషమైన చండీదేవి అలంకార విశిష్టత గురించి తెలుసుకుందాం.

**చండీదేవిగా కనకదుర్గమ్మ!**
శరన్నవరాత్రి మహోత్సవాల్లో నాలుగో రోజు శ్రీ కనకదుర్గమ్మ శ్రీ మహా చండీదేవిగా దర్శనమిస్తారు. పూర్వం అసుర శక్తి విజృంభించిన సమయంలో అసుర సంహారం కోసం, దేవతల కార్యసిద్ధి, దుష్టశిక్షణ, శిష్టరక్షణ కోసం మహాలక్ష్మి, మహాకాళి, మహా సరస్వతి అనే త్రిశక్తి స్వరూపంగా శ్రీ మహా చండీ అమ్మవారు ఆవిర్భవించారు. అనంతరం శ్రీ మహా చండీ దేవి రాక్షసులను దునుమాడి అసుర శక్తి నుంచి దేవతలను రక్షించి అభయమిచ్చారు. దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ కోసం జగన్మాత ధరించి ఈ మహా చండీ దేవి అవతార విశిష్టతను తెలుసుకుందాం.

**త్రిశక్తి స్వరూపిణి**
శ్రీ మహా చండీ దేవి అవతారం మహాకాళి, మహాలక్ష్మి, మహాసరస్వతి అనే ముగ్గురు అమ్మవార్ల శక్తుల కలయికగా ఆవిర్భవించింది. అందుకే శ్రీ మహా చండీ దేవి స్వరూపానికి త్రిశక్తి స్వరూపిణి అని పేరుంది.

**సర్వ దేవతా స్వరూపం**
శ్రీ మహా చండీదేవిలో అనేక దేవతలు కొలువై ఉన్నారని దేవి భాగవతంలో వివరించి ఉంది. శ్రీ మహా చండీదేవిని ప్రార్థిస్తే సర్వ దేవతలను ప్రార్థించినట్లే అని శాస్త్ర వచనం.

**దుష్ట శిక్షణ– శిష్ట రక్షణ**
రాక్షసులను దునుమాడి దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ చేసే బాధ్యతను వహించింది. అందుకే ఈ తల్లిని సకల రాక్షస సంహారిణిగా, దుర్గాదేవి అత్యంత శక్తివంతమైన ఉగ్ర రూపంగా భావిస్తారు.

**నీలాచల పర్వతంపై వెలసిన మహా చండీ దేవి**
రాక్షస సంహారం అనంతరం శ్రీ మహా చండీ దేవి హిమాలయ సానువుల్లో నీలాచల పర్వతంపై వెలసినట్లుగా పురాణాలు చెబుతున్నాయి. ప్రస్తుతం ఉత్తరాఖండ్?లోని హరిద్వార్?లో నీలాచల పర్వతంపై వెలసి ఉన్న చండీదేవి ఆలయం అష్టాదశ శక్తి పీఠాల్లో ఒకటిగా విరాజిల్లుతోంది. ఈ క్షేత్రంలో శారదీయ నవరాత్రుల్లో వచ్చే అష్టమి, నవమి రోజుల్లో ప్రత్యేక పూజలు జరుగుతాయి.పూజా ఫలందేవి నవరాత్రులలో అమ్మవారిని చండీ దేవి అలంకారంలో దర్శించుకుని పూజిస్తే విద్య, కీర్తి, ఐశ్వర్యం ప్రాప్తిస్తాయి. అంతేకాదు శ్రీ మహా చండీ దేవి అనుగ్రహం వలన కీర్తి సంపదలు, లభిస్తాయని, శత్రువులు కూడా విలుగా మారుతారని, భక్తుల సకల సంకల్పాలు నెరవేరి విజయం సిద్ధిస్తుందని విశ్వాసం.

**ఏ రంగు వస్త్రం? ఏ పూలు?**
శరన్నవరాత్రుల్లో నాలుగో రోజు శ్రీ మహా చండీ దేవి అలంకారంలో దర్శనమిచ్చే అమ్మవారికి ఈ రోజు ఎరుపు రంగు లేదా బంగారు రంగు చీరను సమర్పించాలి. ఎర్ర కలువ పూలతో పూజించాలి.

**ఏ నైవేద్యం?**
శ్రీ మహా చండీ దేవికి ఈ రోజు కట్టు పొంగలి, చక్కెర పొంగలి, కదంబం, పులిహోర, లడ్డులు, రవ్వ కేసరి వంటి ప్రసాదాలను నైవేద్యంగా సమర్పించాలి.

**పఠించాల్సిన గ్రంథాలు**
శరన్నవరాత్రులలో నాలుగో రోజు శ్రీ మహా చండీ దేవి అనుగ్రహం కోసం దుర్గా సప్తశతి, చండీ సప్తశతి, లలితా సహస్రనామ స్తోత్రం, శ్రీదేవి ఖడ్గమాలా స్తోత్రం పఠించడం అత్యంత శుభప్రదం.

**ఈ శ్లోకం పఠించాలి**
యా చండీ మధుకైటభాదిదైత్యదలనీ యా మాహిషోన్మూలినీయా ధూమ్రేక్షణ చండముండమథనీ యా రక్తబీజాశనీ ।
శక్తిః శుంభ నిశుంభ దైత్యదలనీ యా స్మర్యతే యోగిభిఃసా మాం పాతు సరస్వతీ భగవతీ దుర్గా జగన్మంగళా ॥అనే శ్లోకాన్ని పఠించడం వలన శ్రీ మహా చండీ దేవి అనుగ్రహాన్ని పరిపూర్ణంగా పొందవచ్చు. మనం కూడా ఈ దేవి నవరాత్రుల్లో శ్రీ మహా చండీ దేవిని పూజించి దేవి అనుగ్రహాన్ని పొందుదాం.
ఓం శ్రీ మాత్రే నమఃముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నీలాచల పర్వతంపై వెలసిన మహా చండీ దేవి
రాక్షస సంహారం అనంతరం శ్రీ మహా చండీ దేవి హిమాలయ సానువుల్లో నీలాచల పర్వతంపై వెలసినట్లుగా పురాణాలు చెబుతున్నాయి. ప్రస్తుతం ఉత్తరాఖండ్?లోని హరిద్వార్?లో నీలాచల పర్వతంపై వెలసి ఉన్న చండీదేవి ఆలయం అష్టాదశ శక్తి పీఠాల్లో ఒకటిగా విరాజిల్లుతోంది. ఈ క్షేత్రంలో శారదీయ నవరాత్రుల్లో వచ్చే అష్టమి, నవమి రోజుల్లో ప్రత్యేక పూజలు జరుగుతాయి.పూజా ఫలందేవి నవరాత్రులలో అమ్మవారిని చండీ దేవి అలంకారంలో దర్శించుకుని పూజిస్తే విద్య, కీర్తి, ఐశ్వర్యం ప్రాప్తిస్తాయి. అంతేకాదు శ్రీ మహా చండీ దేవి అనుగ్రహం వలన కీర్తి సంపదలు, లభిస్తాయని, శత్రువులు కూడా

## మహిళా సాధికారత, గ్రామీణ పారిశ్రామికవేత్తల

# అభివృద్ధికి సరస్ అద్భుత వేదిక



- నేడు రాష్ట్రపతి చేతుల మీదుగా 'నేషనల్ సరస్' ప్రారంభం
- కేంద్ర మంత్రి పెమ్మసానితో కలిసి ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి కొండపల్లి

**విజయవాడ, అక్టోబర్ 14 :** మహిళా సాధికారత, గ్రామీణ పారిశ్రామికవేత్తల అభివృద్ధికి సరస్ అద్భుత వేదిక అని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. నేడు విజయవాడలో గౌరవ భారత రాష్ట్రపతి గారి చేతుల మీదుగా జరగనున్న "నేషనల్ సరస్" ప్రారంభోత్సవ ఏర్పాట్లను మంత్రి కొండపల్లి , గౌరవ కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి గారితో కలిసి బుధవారం పరిశీలించారు. అనంతరం మంత్రి కొండపల్లి మీడియాతో మాట్లాడారు. మన మహిళలందరికీ నేర్చుకునేందుకు, తమ నైపుణ్యాలను చాటుకునేందుకు నేషనల్ సరస్ ద్వారా ఒక చక్కని ప్లాట్‌ఫామ్ క్రియేట్ చేయడం జరిగింది. గ్రామీణ ప్రాంతాల్లో తమ స్వగ్రామాల్లో ఉత్పత్తులు తయారుచేసే మహిళలు ఈ మేళా ద్వారా విజయవంతంగా విక్రయించడం ద్వారా ఆర్థికంగా నిలదొక్కుకోవడంతో పాటు ఆత్మవిశ్వాసాన్ని పొందుతారని మంత్రి తెలిపారు. వీరి స్ఫూర్తితో గ్రామాల్లో మరికొంత మంది మహిళలు స్ఫూర్తి పొందే అవకాశం కూడా ఉంటుందన్నారు. ఉత్పత్తుల అసలు ధర నిర్ణయం, మార్కెట్‌లో ప్రజల కొనుగోలు శక్తి, ఆదాయాన్ని పెంచుకునే మార్గాలపై మహిళలకు ఈ మేళాతో అవగాహన కలుగుతుందని మంత్రి తెలిపారు. ఆన్‌లైన్ అప్లికేషన్ల ద్వారా పారదర్శకంగా స్టాల్స్ కేటాయించి దళారి వ్యవస్థను పూర్తిగా తొలగించామని.. గ్రామీణ ఉత్పత్తులకు పెద్ద ఎత్తున ప్రచారం కల్పిస్తున్నట్టు కొండపల్లి స్పష్టం చేశారు. ఇతర రాష్ట్రాల మహిళల పనితీరును గమనించడంతో పాటు, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 'నాలెడ్జ్ సెంటర్' ద్వారా ప్రభుత్వ పథకాలు, ప్యాకింగ్, బ్రాండింగ్, ప్రైసింగ్, ప్రాడక్ట్ ప్రమోషన్ పై శిక్షణ ఇస్తున్నట్టు మంత్రి తెలిపారు. అలాగే మహిళలకు తక్కువ వడ్డీ రుణాలు, వివిధ ఫైనాన్షియల్ స్కీమ్‌లపై బ్యాంకులు, ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్ల ద్వారా అవగాహన కల్పిస్తున్నామని.. పశుసంవర్ధక, వ్యవసాయ, మత్స్య శాఖలలోని అవకాశాలను కూడా సమన్వయం చేస్తూ నాలెడ్జ్ సెంటర్ ద్వారా సమాచారాన్ని అందిస్తున్నామని మంత్రి తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు గారి ఆలోచన మేరకు ప్రతి జిల్లా నుంచి 300 మంది మహిళా పారిశ్రామికవేత్తలను తీసుకువచ్చి సరస్ మేళా మరియు నాలెడ్జ్ సెంటర్ ద్వారా డే-సెషన్లలో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామన్నారు. అలాగే వేదికపై జరిగే సెషన్లన్నింటినీ అధికారిక యూట్యూబ్ ఛానెల్ ద్వారా లైవ్ టెలికాస్ట్ చేసి రాష్ట్రంలోని మహిళలందరికీ స్ఫూర్తిని అందిస్తామని మంత్రి తెలిపారు. గురువారం జరిగే ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి గౌరవ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గారితో పాటు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌గారు కూడా హాజరవుతున్నట్టు మంత్రి కొండపల్లి స్పష్టం చేశారు. ఈ వేదిక ద్వారా రాష్ట్రంలోని మహిళలందరికీ భవిష్యత్తులో మరిన్ని విజయాలు, అద్భుతమైన స్ఫూర్తిదాయక విజయాలు లభిస్తాయని మంత్రి తెలిపారు.

## థైరాయిడ్ సమస్య ఉన్నవారికి రోబోటిక్ శస్త్ర చికిత్స ఉపయోగకరమేనా.. నిపుణులు ఏమంటున్నారు



థైరాయిడ్ సమస్యలతో బాధపడుతూ శస్త్రచికిత్స అవసరమైనవారు ఆపరేషన్ గురించి ఆందోళన చెందుతుంటారు. ముఖ్యంగా మెడపై మచ్చలు ఏర్పడడం, నొప్పి, కోలుకోవడానికి పట్టే సమయం వంటి అంశాలు వారిని భయపెడుతుంటాయి. అయితే వైద్య సాంకేతికతలో వచ్చిన పురోగతితో థైరాయిడ్ శస్త్రచికిత్సలు మరింత కచ్చితత్వంతో నిర్వహించే అవకాశాలు పెరిగాయి. సంప్రదాయ శస్త్రచికిత్సలో మెడ భాగంలో కోత పెట్టాల్సి ఉంటుంది. రోబోటిక్ థైరాయిడ్ శస్త్రచికిత్సలో మాత్రం ఎంపిక చేసిన రోగులకు చంక లేదా ఛాతీ ప్రాంతం నుంచి కోత పెట్టి థైరాయిడ్ గ్రంథిలో కొంత భాగాన్ని లేదా మొత్తం గ్రంథిని తొలగించవచ్చు. దీంతో మెడపై కనిపించే మచ్చను నివారించే అవకాశం ఉంటుంది. అయితే ఈ విధానంలో రోబోట్ స్వతంత్రంగా శస్త్రచికిత్స చేయదు. వైద్యులే రోబోటిక్ పరికరాలను నియంత్రిస్తూ ఆపరేషన్ నిర్వహిస్తారు.

అందుబాటులో అధునాతన సాంకేతికత..

రోబోటిక్ శస్త్రచికిత్సలో ప్రధాన ప్రయోజనం మచ్చలు కనిపించకుండా ఉండడమే కాదు. ఈ విధానంలో శస్త్రచికిత్స చేసే ప్రాంతాన్ని పెద్దదిగా, త్రిమితీయ రూపంలో స్పష్టంగా చూడగలిగే సాంకేతికత అందుబాటులో ఉంటుంది. అలాగే పరికరాలను మరింత కచ్చితంగా కదిలించేందుకు వీలవుతుంది. థైరాయిడ్ గ్రంథికి సమీపంలో ఉండే స్వరపేటికకు సంబంధించిన నాడులు, పారాథైరాయిడ్ గ్రంథులు వంటి సున్నితమైన భాగాలను గుర్తించి వాటికి నష్టం కలగకుండా జాగ్రత్తగా శస్త్రచికిత్స చేసేందుకు ఈ సాంకేతికత తోడ్పడుతుంది. థైరాయిడ్ ఆపరేషన్ తర్వాత కొందరిలో గొంతు మారడం లేదా స్వరంలో మార్పులు రావడం వంటి సమస్యలు కనిపించే అవకాశం ఉంది. రోబోటిక్ విధానంలో మెరుగైన దృశ్య స్పష్టత వల్ల నరాలను గుర్తించి కాపాడేందుకు సహాయపడుతుంది. అయితే ఏ శస్త్రచికిత్సలోనూ సమస్యలు వచ్చే అవకాశాన్ని పూర్తిగా తొలగించలేమని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

అందరికీ అనుకూలమేనా..

థైరాయిడ్ సమస్య ఉన్న ప్రతి ఒక్కరికీ రోబోటిక్ శస్త్రచికిత్స అనుకూలం కాదు. కొన్ని రకాల థైరాయిడ్ గడ్డలు, ప్రారంభ దశలో ఉన్న ఎంపిక చేసిన క్యాన్సర్లు, నిరపాయకరమైన థైరాయిడ్ గ్రంథి విస్తరణ ఉన్నవారికి వైద్య పరీక్షల అనంతరం ఈ విధానాన్ని పరిశీలించవచ్చు. గడ్డ పరిమాణం, అది ఉన్న ప్రదేశం, వ్యాధి తీవ్రత, రోగి ఆరోగ్య పరిస్థితి ఆధారంగా ఏ శస్త్రచికిత్స అనుకూలమో నిర్ణయిస్తారు. చాలా పెద్ద గాయిటర్, చుట్టుపక్కల కణజాలాలకు వ్యాపి ముదిరిన క్యాన్సర్ లేదా సంక్లిష్టమైన ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి సంప్రదాయ శస్త్రచికిత్స మెరుగైన ఎంపిక అవుతుంది. అందువల్ల కొత్త సాంకేతికత అందుబాటులో ఉందని అందరికీ అదే చేయాలని భావించకూడదు. రోగి పరిస్థితికి అనుగుణంగా సరైన విధానాన్ని ఎంచుకోవడమే ముఖ్యం.

కోలుకునే సమయం తక్కువే..

రోబోటిక్ థైరాయిడ్ శస్త్రచికిత్స తర్వాత కోలుకునే సమయం వ్యక్తి ఆరోగ్య పరిస్థితిని బట్టి మారుతుంది. ఈ విధానం చేయించుకున్న కొందరు రోగులు కొన్ని గంటల్లోనే నడవగలుగుతారని, ఒకటి లేదా రెండు రోజుల్లో ఆసుపత్రి నుంచి ఇంటికి వెళ్లే అవకాశం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. సాధారణంగా మొదటి 48 నుంచి 72 గంటల వరకు నొప్పి నివారణ మందులు అవసరమవుతాయని తమ అనుభవాన్ని వివరిస్తున్నారు. మెడపై కోత లేకపోవడం వల్ల మింగడం, మెడను కదిలించడం కొంత సౌకర్యంగా ఉంటాయి.

అయితే వయసు ఒక్కటే ఈ శస్త్రచికిత్సకు అర్హతను నిర్ణయించదు. వ్యాధి స్వభావం, రోగి ఆరోగ్యం, వైద్యుల అనుభవం వంటి అంశాలను పరిగణన లోకి తీసుకోవాలి. థైరాయిడ్ శస్త్రచికిత్స అవసరమైనవారు అందుబాటులో ఉన్న అన్ని విధానాల ప్రయోజనాలు, పరిమితుల గురించి నిపుణుడితో చర్చించి నిర్ణయం తీసుకోవడం ఉత్తమం.

## జంగారెడ్డిగూడెం పట్టణ పారిశుధ్యానికి

# మరో ముందడుగు



**జంగారెడ్డిగూడెం, అక్టోబర్ 14 :** పట్టణ మెరుగుపరచడంలో భాగంగా 14 ఈ-ఆటోలను చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూపట్టణంలో పారిశుధ్య నిర్వహణను మరింత మెరుగుపర చడం, వీధులను పరిశుభ్రంగా ఉంచడం, ప్రజలకు మెరుగైన పారిశుధ్య సేవలను అందిం చడం లక్ష్యంగా ఈ-ఆటోలను ప్రారంభించినట్లు ఎమ్మెల్యే రోషన్ తెలిపారుఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీ వెంకటరమణ, మున్సిపల్ సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎన్టీఆర్ జిల్లా విజయవాడ.



- జాతీయ సరస్ మేళాలో వైద్య శిబిరాలు, ఐసీయూ యూనిట్‌ను పరిశీలించిన ఉన్నతాధికారులు

**తేదీ:14-10-2026 :** ఈరోజు జాతీయ సరస్ మేళా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలను, ఐసీయూ యూనిట్‌ను డైరెక్టర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డాక్టర్ వెంకట రమణ, ఎన్టీఆర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎ. శ్రావణ బాబు, డీసీహెచ్ఎస్ డాక్టర్ మాధవి దేవి సందర్శించి పరిశీలించారు. మేళాకు విచ్చేసే ప్రజలు, సందర్శకులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన ఏర్పాట్లను సమీక్షించారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ వైద్య సహాయం అందించేలా వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, మందులు మరియు వైద్య పరికరాలు అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులకు సూచించారు.

## శీతాకాలంలో వీరికి శ్వాసకోశ సమస్యల ముప్పు ఎక్కువ టీకా తీసుకోవాలంటున్న వైద్యులు.



అక్టోబర్ నెల వచ్చిందంటే శీతాకాలంలో వ్యాపించే ఫ్లూ వంటి శ్వాసకోశ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన సమయం. ఈ వ్యాధుల నుంచి తీవ్రమైన అనారోగ్య ముప్పును తగ్గించుకోవడానికి టీకాలు తీసుకోవడం ముఖ్యమని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా వృద్ధులు, పిల్లలు, గర్భిణులు, ఉబ్బసం, మధుమేహం, గుండె జబ్బులు ఉన్నవారు, రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారికి ఫ్లూ సోకితే సమస్యలు తీవ్రమయ్యే అవకాశం ఉంటుంది. సాధారణంగా ఆరు నెలల వయసు నుంచి ఫ్లూ టీకా తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. అయితే టీకా తీసుకున్నంత మాత్రాన వ్యాధి పూర్తిగా రాకుండా ఉంటుందని హామీ లేదు. కానీ ఆసుపత్రిలో చేరాల్సిన పరిస్థితులు, తీవ్రమైన అనారోగ్యం, మరణ ముప్పును తగ్గించడంలో ఇవి సహాయపడతాయి. కోవిడ్ టీకాలు కూడా ముఖ్యమే..ఫ్లూ టీకాలతోపాటు కోవిడ్ టీకాలపై కూడా వైద్య నిపుణులు దృష్టి సారించాలని చెబుతున్నారు. గతంలో మాదిరిగా అందరికీ ఒకే విధమైన సిఫార్సులు లేకపోయినా, వృద్ధులు, ఇతర ఆరోగ్య సమస్యలతో బాధపడేవారికి కోవిడ్ టీకా ముఖ్యమని వైద్య సంఘాలు పేర్కొంటున్నాయి. కొన్ని వైద్య సంఘాలు పెద్దలందరూ టీకా తీసుకోవాలని సూచిస్తున్నాయి. పిల్లల్లో ఆరు నెలల నుంచి రెండేళ్లలోపు వారికి, అలాగే అధిక ముప్పు ఉన్న కాస్త వయస్సు పైబడిన పిల్లలకు టీకా ఇవ్వాలని అమెరికా పీడియాట్రిక్స్ నిపుణులు సిఫార్సు చేస్తున్నారు. గర్భిణులు కూడా వైద్యుల సలహాతో టీకా తీసుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. గర్భధారణ సమయంలో కోవిడ్ టీకా తీసుకోవడం వల్ల గర్భస్రావం లేదా ఇతర సమస్యలు పెరుగుతాయని ఆధారాలు లేవని వారు పేర్కొంటున్నారు.టీకా తీసుకున్నాక ఇవి సాధారణమే..ఫ్లూ, కోవిడ్ టీకాలు తీసుకున్న తర్వాత సాధారణంగా ఇంజెక్షన్ ఇచ్చిన చోట నొప్పి, అలసట, తలనొప్పి, కండరాల నొప్పులు, స్వల్ప జ్వరం వంటి దుష్ప్రభావాలు కనిపించే అవకాశం ఉంటుంది. ఇవి సాధారణంగా తాత్కాలికంగానే ఉంటాయి.సాధారణంగా ఆరు నెలల వయసు నుంచి ఫ్లూటీకా తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. ఎంఆర్ఎన్ఏ సాంకేతికతతో తయారైన మోడెర్నా ఫ్లూ టీకా ఎంఫ్లూసివాను 50 ఏళ్లు పైబడినవారికి వినియోగించేందుకు అమెరికా ఆహార, ఔషధ నియంత్రణ సంస్థ అనుమతిం చింది. ఒక అధ్యయనం ప్రకారం, 50 నుంచి 64 ఏళ్ల వయసువారిలో సాధారణ ఫ్లూ టీకాతో పోలిస్తే ఇది లక్షణాలతో కూడిన ఫ్లూ వ్యాధిని నివారించడంలో 27 శాతం ఎక్కువ ప్రభావవం తంగా ఉన్నట్లు తేలింది.ఎక్కువగా కనిపించిన ట్లు వెల్లడైంది.

## గౌరవ భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము గారు బుధవారం సాయంత్రం విజయవాడ



గౌరవ భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము గారు బుధవారం సాయంత్రం విజయవాడ ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం శ్రీ మహా చండీదేవి అలంకారంలో ఉన్న శ్రీ కనకదుర్గమ్మ అమ్మ వారి దివ్య దర్శనం, వేద ఆశీర్వచనం , పర్యటన ఫోటోలు

## MA ఖాదిర్ షరీఫ్, షాదాన్ ఇన్‌స్టిట్యూట్




ఖాదిర్ షరీఫ్, షాదాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ నుండి (ఎంటర్‌ప్రెన్యూ ర్షిప్) కోర్సును పూర్తి చేశారు. ఇది ఆయన తల్లి షాబాజ్ ఫాతిమా మరియు దివంగత తండ్రి దయాన్ షరీఫ్‌లకు ఎంతో గర్వకారణమైన క్షణం.

## క్యాన్సర్ నివారణ అంటే పొగ తాగడం, మద్యం మానేయడం కాదు వీటిని కూడా పాటించాలి..



క్యాన్సర్ నివారణ అంటే పొగతాగడం మానేయడం, మద్యపానానికి దూరంగా ఉండడం, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం, శారీరకంగా చురుకుగా ఉండడం మాత్రమే కాదు. కొన్ని రకాల వైరస్‌లు, బ్యాక్టీరియా వల్ల కలిగే ఇన్‌ఫెక్షన్లు కూడా క్యాన్సర్ ముప్పును పెంచుతాయని తాజా విశ్లేషణ వెల్లడించింది. ది లాన్సెట్ ఆంకాలజీలో ప్రచురితమైన విశ్లేషణ ప్రకారం.. 2024లో ప్రపంచవ్యాప్తంగా నమోదైన కొత్త క్యాన్సర్ కేసుల్లో సుమారు 23 లక్షల కేసులు ఇన్‌ఫెక్షన్లతో సంబంధం కలిగి ఉన్నాయి. అంటే ప్రతి ఎనిమిది క్యాన్సర్ కేసుల్లో ఒకటి ఇన్‌ఫెక్షన్లతో ముడిపడి ఉన్నట్లు అంచనా. భారత్‌లోనూ వైరస్‌లు, బ్యాక్టీరియా సంబంధిత ఇన్‌ఫెక్షన్ల కారణంగా సుమారు 1.9 లక్షల క్యాన్సర్ కేసులు నమోదైనట్లు ఈ విశ్లేషణ పేర్కొంది. అయితే ఇన్‌ఫెక్షన్ సోకిన ప్రతి ఒక్కరికీ క్యాన్సర్ వస్తుందని దీని అర్థం కాదు.

ఇన్ఫెక్షన్లు దీర్ఘకాలం ఉంటే..కొన్ని ఇన్‌ఫెక్షన్లు శరీరంలో దీర్ఘకాలం కొనసాగితే కణాలు, కణజాలాల్లో పదేపదే వాపు ఏర్పడటం, దెబ్బతినడం వంటి మార్పులు సంభవిస్తాయి. కాలక్రమేణా ఇవి కణాల్లో అసాధారణ మార్పులకు దారితీసి క్యాన్సర్ ముప్పును పెంచే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా హ్యూమన్ పాపిల్లోమా వైరస్ (హెచ్‌పీవీ), హెలికోబాక్టర్ పైలోరి (హెచ్ పైలోరి) బ్యాక్టీరియా, హెపటైటిస్ బి, హెపటైటిస్ సి వైరస్‌లు, ఎప్‌స్టీన్ బార్ వైరస్ వంటి ఐదు రకాల ఇన్‌ఫెక్షన్లు ప్రపంచవ్యాప్తంగా ఇన్‌ఫెక్షన్లతో సంబంధం ఉన్న క్యాన్సర్ కేసుల్లో అధిక భాగానికి కారణమవుతున్నాయి. ఇన్‌ఫెక్షన్ రకం, అది శరీరంలో ఎంతకాలం కొనసాగుతోంది, రోగనిరోధక వ్యవస్థ పనితీరు, జీవనశైలి, జన్యుపరమైన అంశాలను బట్టి క్యాన్సర్ ముప్పు మారుతుందని నిపుణులు వివరిస్తున్నారు.

హెచ్‌పీవీ ఇన్‌ఫెక్షన్‌తో..

హెచ్‌పీవీ ఇన్‌ఫెక్షన్ దీర్ఘకాలం కొనసాగితే గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ వచ్చే ప్రమాదం పెరుగుతుంది. అలాగే మలద్వారం, పురుషాంగం, యోని, బాహ్య జననేంద్రియాలు, గొంతు ప్రాంతాల్లో వచ్చే కొన్ని క్యాన్సర్లతోనూ ఈ వైరస్‌కు సంబంధం ఉంటుంది. హెచ్‌పీవీ టీకా తీసుకోవడం, గర్భాశయ ముఖద్వార పరీక్షలు చేయించుకోవడం ద్వారా ఈ తరహా క్యాన్సర్ల ముప్పును తగ్గించుకోవచ్చు.మాత్రమే కాదు. కొన్ని రకాల వైరస్‌లు, బ్యాక్టీరియా వల్ల కలిగే ఇన్‌ఫెక్షన్లు కూడా క్యాన్సర్ ముప్పును పెంచుతాయని తాజా విశ్లేషణ వెల్లడించింది. ది లాన్సెట్ ఆంకాలజీలో ప్రచురితమైన విశ్లేషణ ప్రకారం.. 2024లో ప్రపంచవ్యాప్తంగా నమోదైన కొత్త క్యాన్సర్ మరోవైపు, హెచ్ పైలోరి బ్యాక్టీరియా జీర్ణాశయంలోని లోపలి పొరలో దీర్ఘకాలిక వాపును కలిగించి జీర్ణాశయ క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతుంది. 2024లో ప్రపంచవ్యాప్తంగా ఈ బ్యాక్టీరియాతో సంబంధం ఉన్న క్యాన్సర్ కేసులు సుమారు 7.6 లక్షలుగా నమోదైనట్లు విశ్లేషణ అంచనా వేసింది. అలాగే హెపటైటిస్ బి, సి వైరస్‌ల వల్ల కాలేయం దీర్ఘకాలం దెబ్బతిని కాలేయ క్యాన్సర్ వచ్చే ముప్పు పెరుగుతుంది. హెపటైటిస్ బికి టీకా అందుబాటులో ఉండగా, హెపటైటిస్ సికి టీకా లేదు. అయితే సమర్థవంతమైన యాంటీవైరల్ మందులతో హెపటైటిస్ సి ఇన్‌ఫెక్షన్‌ను చాలావరకు పూర్తిగా నయం చేయవచ్చు.

నేటి చర్చ
జాతీయ తెలుగు దిన పత్రిక



# చివరి పరీక్షను ఇలా గెలుద్దాం!

**వరాహ ద్వాదశి**

జీవితంలోని ఆఖరి క్షణంలో చేసే ఆలోచన చివరి పరీక్షలాంటిది. ఈ చివరి పరీక్షకు జీవితాంతం సిద్ధం కావాలి. జీవితమంతా ఆ భగవతుణ్ణి స్మరించే సాధన చేయగలిగితే మన ఆఖరి క్షణాల్లో రాసే ఆ చిట్ట చివరి పరీక్షలో తప్పకుండా ఉత్తీర్ణులం అవుతాం. మనమందరం మన రోజువారీ జీవితాలలో తీరిక లేకుండా గడిపేస్తున్నాం. మనుగడ కోసం చేసే ఈ పోరాటంలో మనం ఎన్నో కష్ట సుఖాలను ఎదు ర్కొంటూ ఉంటాం. మన రోజువారీ విధులను నిర్వర్తిస్తూనే భగవంతుడికి చేరువయ్యే మార్గాన్ని 'భగవద్గీత' బోధించింది. అదే విధంగా మనకు ఎన్నో పండుగలు, విశేషమైన ఉత్సవాలు ఉన్నాయి. వాటిని జరుపుకోవడం ద్వారా భగవ న్నామస్మరణను మరింత ఎక్కువగా చేసు కోవచ్చు. భగవం తుణ్ణి, ఆయన దివ్య లీలల్లోని అంతరార్థాన్నీ పరిపూర్ణంగా అర్థం చేసుకున్న వారు మోక్షాన్ని పొందుతారని, భగవత్ సన్ని ధానాన్ని చేరుకుంటారనీ పెద్దలు చెప్పారు. అటువంటి ఒక అవకాశమే శ్రీ వరాహ ద్వాదశి. ఇది శ్రీ వరాహస్వామిగామహా విష్ణువు అవత రించిన రోజు.

**వరాహస్వామి వాగ్దానం**

శ్రీ వరాహావతార లీలను ప్రపంచవ్యాప్త



హరేకృష్ణ ఉద్యమ సంస్థా పకాచార్యుడైన శ్రీల ప్రభుపాదులు వివరిస్తూ"సృష్టి ఆరంభం నుంచి దేవతలు, దైత్యులు అనే ఇరు వర్గాల వారు విశ్వంలోని లోకాలన్నిటినీ శాసించేవారు. భగవంతుడు ఏర్పరచిన ఈ సృష్టిలో నిర్దిష్ట నియమానుసారం... గ్రహాలన్నీ అంతరిక్షంలో తేలియాడుతూ ఉండేవి. వాటిలో కొన్ని జలాలతో నిండి ఉండగా, మిగిలిన సగం అసంఖ్యాకమైన గ్రహాలతో కూడిన లోకాలతో నిండి ఉండేది. ఈ గ్రహాలు కక్ష్యలో తిరిగే క్రమానికి అసురుడైన హిరణ్యాక్షుడు విఘాతం కలిగించాడు. దీనితో భూలోకం తన భార రహిత స్థితిని కోల్పోయి జలాలలోకి జారి పోయింది. ఆ సమయంలో... ఈ జగత్తుకు స్థితికారకుడైన మహా విష్ణువు... భీకరమైన సూకర రూపాన్ని ధరించి, తన దంతాలతో భూమండలాన్ని జలాల నుంచి పైకి ఎత్తి పట్టాడు. ఆ సందర్భంలో వరాహస్వామిని హిరణ్యాక్షుడు అడ్డగించబోగా... స్వామి తన దంతాలతో అతణ్ణి గుచ్చి సంహరించాడు. భగవంతుడి అవతారాలకు ఉన్న విశిష్టత ఇదే. అసాధారణమైన పరిస్థితుల్లోనే ఆయన అవతరిస్తాడు. మనుష్యుడి ఆలోచనకైనా అందని పరమాద్భుతమైన రీతిలో తన లీలలను ప్రదర్శిస్తాడు. అటువంటి భగవంతుణ్ణి సదా స్మరించుకోవడమే ముక్తికి మార్గం అని పురాణాలు చెబుతున్నాయి. మరి మేము ప్రతిరోజూ భగవన్నామ స్మరణ చేస్తున్నాం. కానీ జీవితంలోని ఆఖరి క్షణంలో దేవుణ్ణి స్మరించుకోలేని ప్రమాదకర పరిస్థితిలో ఉంటే ఎలా? అని కొందరు భక్తులకు సందేహం కలుగవచ్చు. "ఒకవేళ నా భక్తుడు మరణ సమయంలో దేహానికి కలిగే అవాంతరాల కారణంగా నన్ను స్మరించలేకపోతే... నేనే నా భక్తుణ్ణి స్మరించి, నా దివ్య ధామానికి తీసుకువెళ్తాను" అని 'వరాహ పురాణం'లో శ్రీవరాహస్వామి చేసిన వాగ్దానం... ఆ సందేహానికి సమాధానం ఇస్తుంది. వరాహ ద్వాదశి రోజున... వరాహమూర్తిని స్మరించాలి. హరేకృష్ణ మంత్రాన్ని జపించాలి. అన్నదానం, గోసేవలను నిర్వహించడం వల్ల స్వామి అనుగ్రహం కలుగుతుంది.

## శనిదేవుడు మోసుకొస్తున్న లక్ష్మీ యోగం..ఈ రాశుల వారి జతకాలు మారిపోయినట్టే..!

భారతీయ జ్యోతిషశాస్త్రంలో శనిని ఒక ముఖ్యమైన గ్రహంగా పరిగణిస్తారు. దీనిని కర్మ కారకుడిగా, న్యాయానికి అధిపతిగా భావిస్తారు. శని వ్యక్తి యొక్క కర్మలను బట్టి ఫలితాలను ఇస్తాడు అని నమ్ముతారు. శని అనుగ్రహం ఉంటే, వ్యక్తికి కష్టపడే తత్వం, నిబద్ధత, మరియు ఓర్పు వంటి లక్షణాలు లభిస్తాయి. వారు జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకుం టారు మరియు సమాజంలో గౌరవం పొందు తారు. శని దోషం ఉంటే, వ్యక్తి అనేక సమస్య



లను ఎదుర్కోవలసి వస్తుంది. ఆర్థిక ఇబ్బందు లు, ఆరోగ్య సమస్యలు, కుటుంబ కలహాలు, మరియు ఉద్యోగంలో ఒత్తిడి వంటివి కలుగు తాయి. శనిదేవుని అనుగ్రహం ప్రధానం గా కొన్ని రాశుల వారి మీద చూపించనుంది. ఆ రాశులను ఓసారి పరిశీలిస్తే శని దేవుడికి అత్యంత ఇష్టమైన రాశులలో కుంభ రాశి కూడా ఒకటి. కుంభ రాశి వారికి శనిదేవుని అనుగ్రహం పుష్కలంగా ఉంటుంది. ఈ రాశి వారు ఎప్పుడు ఉల్లాసంగా ఉంటారు. ఈ రాశి వారు సాధారణంగా యాక్టివ్‌గా ఉంటారు. సమాజంలోమంచి పేరు గౌరవం పొందుతారు. పని ప్రదేశంలో ప్రశంసలు అందుతారు.

# స్థిరమైన బుద్ధి

మన జీవిత ప్రయాణం లో మనం ఎన్నో విషయాల ను వింటూ ఉంటాం. వాటిలో ఒకే అంశం గురించి విరుద్ధమైన అభిప్రాయాలు ఉంటాయి. ఇది మనకు కలవరపాటు కలిగి స్తాయి. వార్తలు కావచ్చు, ఇతరుల అనుభవాలు కావచ్చు, నమ్మకాలు కావచ్చు. వాటి మీద వివిధ అభిప్రాయాలు, వాదనలు విన్నప్పుడు కూడా మన బుద్ధి స్థిరంగా ఉన్నప్పుడే అత్యున్నతమైన యోగ స్థితిని పొందుతామని 'భగవద్గీత'లో శ్రీకృష్ణుడు బోధించాడు. దీనిలోని అంతరార్థాన్ని అవగాహన చేసుకోవడానికి చెట్టు సరైన ఉదాహరణ. చెట్టు పైభాగం మనకు కనిపిస్తుంది. దాని కింది భాగం వేర్ల మూల వ్యవస్థతో కూడి ఉంటుంది. అది బయటకు కనిపించదు. పైభాగం తీవ్రమైన గాలులకు ఊగుతూ ఉంటుంది. కానీ దానివల్ల వేర్ల వ్యవస్థ ప్రభావితం కాదు. ఎగువ భాగం బాహ్య శక్తుల



ప్రభావంతో ఊగిపోతూ ఉంటే... దిగువ భాగం నిశ్చలంగా, సమాధి స్థితిలో ఉన్నట్టు ఉంటుంది. అది స్థిరంగా ఉడడంతోపాటు మొత్తం చెట్టుకు పోషకాహారాన్ని అందించే బాధ్యతను నిర్వహిస్తుంది. బాహ్యాభాగం ఊగిసలాడుతూ... అంతర్గతంగా నిశ్చలంగా ఉండడమే చెట్టుకు యోగ స్థితి. అజ్ఞాన స్థితిలో ఉన్నప్పుడు మన బుద్ధి చంచలంగా ఉంటుంది. అది బయటి విషయాల ప్రభావానికి గురై దానంతట అదే ఊగిసలాడుతూ ఉంటుంది. తాత్కాలికమైన స్పందనలు, ఉద్వేగాలు, కోపాల రూపంలో ఈ ఊగిసలాట మన నుంచి బయటకు వస్తుంది. మన జీవితాలను సమస్యాత్మకం చేస్తుంది. మన వ్యక్తిగత జీవితాలనే కాదు, మన కుటుంబ సభ్యుల జీవితాలను, మనం పని చేసే చోట తోటి వారి జీవితాలను కూడా ఇది సమస్యాత్మకంగా మారుస్తుంది. కొందరు ఈ ఊగిసలాటను అణచివెయ్యడం కోసం ముఖానికి ఒక ముసుగు తొడుక్కుంటారు. అందరిముందూ ధైర్యంగా, ఆహ్లాదంగా ఉన్నట్టు ప్రవర్తిస్తారు. కానీ ఇది ఎక్కువకాలం సాగదు. ఈ బాహ్యమైన ఊగిసలాటలు అనిత్యమైనవని తెలుసుకొని... నిశ్చలంగా ఉన్న అంతరాత్మను చేరుకోవడమే దీనికి పరిష్కారమని శ్రీకృష్ణుడు స్పష్టం చేశాడు.

# శాంతిపథంలో తొలి మెట్టు

మనం చదువుకోవాలంటే బడికి వెళ్ళాలి. ఆడుకోవాలంటే ఆట వస్తువులు బజార్లో దొరుకుతాయి. ఇలా మనకు కావలసింది ఏదైనా మన దగ్గర లేదనే విషయాన్ని ప్రపంచం మనకు నేర్పుతుంది. శాంతి విషయంలోనూ ఇలాగే ఆలోచిస్తాం. కానీ అది ఎక్కడో బయట ఉండదు. మన లోపలే ఉంటుంది. ఇది మనం తెలుసుకోవలసిన అతి ముఖ్యమైన విషయం. శాంతి పథంలో ఇదే తొలిమెట్టు.

**శాంతి మీలోనే ఉంది :** మీరు తొలి అడుగు వెయ్యవలసింది ముందుకు కాదనీ, వెనక్కి అనీ నేను చెప్పినప్పుడు చాలామంది 'ఎప్పుడూ ముందుకే అడుగు వెయ్యాలి కదా!' అని ఆలోచిస్తూ ఉంటారు. కానీ మనం ముందుకు కాదు, లోపలివైపు అడుగు వెయ్యాలి. ఎందు కంటే మీకు అవసరమైన శాంతి మీలోనే నిక్షిప్తం అయి ఉంది. ఇప్పుడు కూడా ఉంది. మీరు కోపంతో రగిలిపోతున్న సమయంలో కూడా ఉంటుంది. అలాగే మీరు దుఃఖంలో విల విలలాడిపోతున్న సమయంలో, సుఖసంతో షాలతో తులతూగుతున్న సమయంలో కూడా ఉంటుంది. ప్రపంచంలో ఎవరు ఎక్కడ ఉన్నా, కటిక పేదవారైనా, గొప్ప ఐశ్వర్య వంతులైనా ప్రతి ఒక్కరూ దాన్ని స్వయంగా అనుభూతి పొందవచ్చు.

**అది అసాధ్యం కాదు**

ఎవరికో దాహంగా ఉందని తెలిసి... నేను నాలుగు గ్లాసుల నీరు ఇచ్చి వచ్చాను. "అతని దాహం తీరిపోయి ఉంటు oదా?" అని



ఎవరైనా అడిగిత "నేను నాలుగు గ్లాసుల నీరు ఇచ్చి వచ్చాను, తప్పకుండా తీరిపోయి ఉంటుంది" అని చెబుతాను. కానీ ఆ వ్యక్తి నీరు తాగకుండా ఉంటే దాహం ఎలా తీరుతుంది? శాంతి విషయంలో కూడా ఇలాగే జరుగుతుంది. యుద్ధాలు జరగకపోతే శాంతి ఏర్పడుతుందని భావిస్తారు. కానీ శాంతిగా ఉన్నప్పుడు యుద్ధం ఎలా మొదలైంది? కాబట్టి ఏవైతే జరుగుతున్నాయో వాటన్నిటికీ కారణం శాంతి లోపించడం. 'ఇంతమందిని శాంతి పథంలో నడిపించడం అసాధ్యం' అని మీకు అనిపించవచ్చు.

కానీ ఈ ప్రపంచంలో యాభై శాతం మంది శాంతిపథంలో అడుగు పెట్టినా మిగిలిన వారిపై ఆ ప్రభావం తప్పకుండా ఉంటుంది. మీరు గడిపే ఏ క్షణమైన మళ్ళీ తిరిగిరాదని గుర్తించి, ప్రతి రోజునూ కాపాడు కోవాలి. వృథాగా గడిచి పోకుండా చూసుకోవాలి.

# భీష్మ ఏకాదశి.. ఆ రోజు ఏం చేస్తే మంచిదంటే..?

ఏడాదికి 12 మాసాలు వాటిలో అత్యంత పవిత్రమైన మాసాల్లో ఒకటి మాఘమాసం. ప్రత్యక్ష నారాయణుడు సూర్య భగవానుడికి ప్రీతికరమైన మాసం ఇది. ఈ మాసంలో చేసే నదీ, సముద్ర స్నానం కానీ పూజలకు కానీ ఎంతో ప్రత్యేకత ఉంటుంది. అటువంటి మాఘ మాసంలో శుక్లపక్ష ఏకాదశిని.. భీష్మ ఏకాదశిగా జరుపుకొంటారు. భీష్మ ఏకాదశి రోజు విష్ణు సహస్రనామాలు చదివితే అద్భుత మైన ఫలితం ఉంటుందని శాస్త్ర పండితులు వివరిస్తున్నారు. ఈ భీష్మ ఏకాదశిని జయ ఏకాదశి, అంతర్వేది ఏకాదశి అని కూడా పిలుస్తారని చెబుతున్నారు.

**భీష్మ ఏకాదశి రోజు.. వీటిని తప్పక పాటించాలి :**



భీష్మ ఏకాదశి రోజు ఇంటిని శుభ్రంగా ఉంచుకోవాలి. గడపకు పసుపు, కుంకుమ రాసి గుమ్మానికి తోరణాలు కట్టాలి. తల స్నానం చేసి పసుపు రంగు దుస్తులు లేదంటే సుచిగా ఉన్న దుస్తులను ధరించి శ్రీమహా విష్ణువును ఆరాధించాలి. ఉపవాసం ఉండాలి. రాత్రి జాగరణ చేస్తే ఇంకా మంచిది. భీష్ముడు తండ్రికి ఇచ్చిన మాటని నిలబెట్టుకోవాలని జీవితాంతం బ్రహ్మచారిగా ఉన్నారు. విష్ణు సహస్రనామాలు చదవడం వల్ల దు:ఖాల నుంచి బయట పడవచ్చు. కురుక్షేత్ర యుద్ధంలో భీష్ముడు గాయపడతాడు. ఆయన అంపశయ్యపై ఉన్నప్పుడు ధర్మరాజుకు విష్ణు సహస్రనామాన్ని బోధిస్తాడు. ఈ పరమ పవిత్రమైన రోజుని భీష్మ ఏకాదశిగా ప్రజలంతా జరుపుకొంటారు. విష్ణు సహస్రనామాల జపించడం వల్లే.. కురుక్షేత్ర యుద్ధంలో పాండవులు విజయాన్ని అందుకున్నారని చెబుతారు. అదీకాక విష్ణు సహస్రనామ పారాయణం చాలా విశిష్టమైనది. ఇది ప్రతి రోజు పారాయణం చేయడం వల్ల విశేష ఫలితం సంప్రాప్తిస్తుందని చెబుతారు.

# మహా కుంభమేళాలో నాగ సాధువులు.. వారి గురించి ఈ ఆశ్చర్యకర విషయాలు తెలుసా?

ప్రస్తుతం ప్రయోగరాజ్‌లో జరుగుతున్న కుంభ మేళాలో తొలి రోజు పవిత్ర స్నానం ఆచ రించిన నాగ సాధువులు సాధారణ భక్తులను మంత్రముగ్ధులను చేశారు. నాగసాధువులు స్నానం చేయడం వల్ల పుణ్య జలాలకు మరింత పవిత్రత వస్తుందని అందరూ భావిస్తారు. అందుకే కుంభమేళా సమయంలో తొలి స్నానా న్ని నాగసాధువులకు కేటాయిస్తారు. తల నుంచి కాలి వరకు బూడిద.. త్రిశూలాలు, కత్తులు, ఢమరకం ధరించి విచిత్ర ఆహార్యం.. వాళ్లకు బంధాలు, అనుభంధాలు ఉండవు. సర్వం పరి త్యజించిన సన్యాసులు. చలి కాలమైనా, వేసవి కాలమైనా దిగంబరులుగానే ఉంటారు. జనావాసాలకు దూరంగా సాధనే ప్రపంచంగా



గడుపుతారు. కుంభమేళా సమయంలో మాత్ర మే జన సామాన్యంతో కలుస్తారు. ప్రస్తుతం ప్రయోగరాజ్ లో జరుగుతున్న కుంభమేళా లో తొలి రోజు పవిత్ర స్నానం ఆచరించిన నాగ సాధువులు సాధారణ భక్తులను మంత్ర ముగ్ధుల ను చేశారు నాగసాధువులు స్నానం చేయడం వల్ల పుణ్య జలాలకు మరింత పవిత్రత వస్తుందని అందరూ భావిస్తారు. అందుకే కుంభమేళా సమయంలో తొలి స్నానాన్ని నాగ సాధువులకు కేటాయిస్తారు. బూడిద, భస్మం, గంధం మొదలైన అలంకరణలతో వచ్చే నాగ సాధువులు పవిత్ర స్నానం తర్వాత తిరిగి జన సామాన్యులకు దూరం అయిపోతారు.

ప్రపంచం లోనే అతి పెద్ద మత సమ్మేళనం అయిన కుంభమేళా ప్రారంభం కాగానే, నాగ సాధువుల గురించి చర్చ మళ్లీ మరోసారి తెర పైకి వచ్చింది. దేవాలయాలలో పూజారులు లేదా మఠాలలో నివసించే సన్యాసుల వలే కాకుండా, నాగ సాధువులు పవిత్ర స్నానం తర్వాత మళ్లీ కనిపించరు.

# లక్ష్మీదేవికి గుడ్లగూబ, విష్ణుమూర్తికి గరుత్మంతుడు వాహనం ఎలా అయ్యిందంటే..

నారదుడు గానబంధు వద్ద సంగీతం వెయ్యేళ్ల పాటు నేర్చుకున్నాడట. కఠోర దీక్షతో నారదుడు 3,60.006 రాగాలలో మంచి ప్రావీణ్యం గడించాడు. సహ పాఠకులంతా పొగిడేస్తుంటే సంగీతంలో తనకు తిరుగులేదనే గర్వంతో ఉబ్బి పోయాడు. నారదుడి ఆనందానికి అవధు ల్లేకుండా పోయాయి. ఇక ఆనందంతో గురువు ఉలూకపతి వద్దకు వెళ్లి గురు దక్షిణగా ఏం కావాలో కోరుకోమన్నాడు. దీనికి ఉలూకపతి ఈ ధరాతలం ఉన్నంత వరకూ సంగీత కళతో పాటు తాను కూడా గుర్తుండిపోయే వరాన్ని ప్రసాదించమని కోరాడు. అలా తన మనసు లోని మాట బయట పెట్టాడు. నారదుడు మాత్రం అది చాలా చిన్న కోరిక అని.. అది తను తీర్చాల్సిన అవసరం లేదని.. ఉలూకపతికి ఉన్న సంగీత పాండిత్యమే తీర్చుతుందని చెప్పాడు. భూమిపై సంగీతకళ నిలిచియున్నంత వరకు మీ కీర్తికి ఢోకా లేదని తెలిపాడు. తనకు





సంగీత విద్యను నేర్చినందుకు ప్రతిగా తానే గురుదక్షిణ చెల్లిస్తానని చెప్పాడు. గురుదక్షిణగా లక్ష్మీనారాయణుల కటాక్షము, వారి సేవా భాగ్యమును, శాశ్వత సన్నిధానమును ప్రసాధి స్తున్నానని నారదుడు వెల్లడించాడు. అలాగే ప్రళయం సంభవించినవేళ శ్రీ మహావిష్ణువునకు గరుత్మంతునివలె శ్రీమహాలక్ష్మికి నీవు వాహనమై తరిస్తావని చెప్పాడు. నారదుడు ఇచ్చిన వరంతో ఉలూకపతి.. శ్రీ మహావిష్ణువునకు గరుత్మంతు నివలె శ్రీమహాలక్ష్మికి వాహనంగా మారాడు.

# థార్ ఎడారి సమీపంలోని ఈ ఆలయాల గురించి తెలిస్తే..

రాజస్థాన్‌లోని బార్మర్ నుంచి 35 కి.మీ దూరంలో, థార్ ఎడారి సమీపంలో ఉన్న పట్టణంలో ఐదు దేవాలయాలున్నాయని తెలుసు కున్నాం కదా. ఇప్పటికే బార్మర్ కొండపై ఉన్న రెండు ఆలయాల గురించి తెలుసుకున్నాం కదా.. ఇప్పుడు మిగిలిన మూడు ఆలయాల గురించి తెలుసుకుందాం. 3వ శతాబ్దంలో నిర్మించబడిన అతి పురాతన ఆలయం శ్రీ నకోడ జైన్ దైవాలయం. ఈ ఆలయాన్ని చాలా సార్లు పునర్నిర్మాణం జరిగింది. ఈ ఆలయాన్ని 13వ శతాబ్దంలో ఆలంషా ఆక్రమించి దోచుకున్నాడు. అయితే ఈ ఆలయంలోని విగ్ర హాన్ని స్థానికులు దాచడంతో ఆలంషాకు చిక్కలేదు. ఆ తరువాత 15వ శతాబ్దంలో విగ్ర



హం తిరిగి తీసుకొచ్చి ఆలయాన్ని పునరుద్ధరిం చారు. ఈ ఆలయాల్లో మిగిలిన రెండు దేవాల యాల్లో ఒకటి.. దేవక-సూర్య దేవాలయం. ఈ ఆలయాన్ని 12వ లేదా 13వ శతాబ్దంలో బార్మర్ నుండి 62 కి.మీ.ల దూరంలో బార్మర్-జైసల్మేర్ రోడ్డు వెంబడి ఉన్న దేవ్కా అనే చిన్న గ్రామంలో ఉన్న ఈ ఆలయ నిర్మాణం జరిగింది. ఈ ఆలయం అద్భుతమైన వాసు శిల్పకళకు నిలువెత్తు నిదర్శనం. ఈ గ్రామంలో గణేశుడి రాతి శిల్పాలున్న మరో రెండు దేవాలయాల శిధిలాలు కూడా ఉన్నాయి. జసోల్‌లో రాణి భటియాని అనే ఆలయం ఉంది. రాణి భటియాని మంగనియార్‌కు దివ్య దర్శనం ఇచ్చినట్లు చెబుతారు.

కాబట్టి రాణి భటియాని.. మంగనియర్ బార్డ్ కమ్యూనిటీ ప్రత్యేకంగా పూజిస్తారు. ఈ దేవతను మజిసా లేదా తల్లి అని కూడా పిలుస్తారు. రాజపుత్ర రాణి అయిన ఆమె తర్వాతి కాలంలో దేవతగా మారిందట.

# తిరునల్లార్ శని దేవాలయంలోని నల పుష్కరిణి విశిష్టత

తమిళనాడు రాష్ట్రంలోని తంజావూర్ జిల్లాలో రెండు నదుల మధ్య తిరునల్లార్ శని దేవా లయం ఉంది. ఈ ఆలయంలో శనితో పాటు శివుడు కూడా కొలువై ఉన్నాడు. ఇక్కడ ముందుగా శనీశ్వరుడిని దర్శించుకున్న మీదట శివుడిని దర్శించుకుంటారు. ఇక్కడ ఉన్న నల పుష్కరిణిలో స్నానమాచరిస్తే సకల శని దోషాలు తొలగిపోతాయని చెబుతారు. అందుకే భక్తులు తప్పనిసరిగా ఇక్కడకు వస్తే నలపుష్కరిణిలో స్నానమాచరిస్తారు. నలపుష్కరిణి విశిష్టతను తెలిపే కథ ఒకటుంది. అదేంటో ఇప్పుడు తెలుసుకుందాం. విదర్భ చక్రవర్తి భీమునికి దమయంతి అనే కూతురు ఉంది. ఆమె అపు రూపమైన అందగత్తె. ఆమె ముగ్ధ మనోహర రూపానికి రాజులు, దేవతలంతా దాసోహమై ఆమెను వివాహం చేసుకునేందుకు యత్నిం చారు. దమయంతి మాత్రం వారం దరినీ కాదని నల మహారాజును వివాహం చేసు కుంది. తమను కాదని నల మహారాజును దమ యంతి వివాహం చేసుకోవడం దేవతలకు అస్సలు నచ్చలేదట. వారంతా శని దేవుని వద్దకు వెళ్లి ఆ జంటను ఇబ్బందులు పెట్టమని



వేడుకున్నారంట. సరేనన్న శనీశ్వరుడు నలుడిని అష్టకష్టాల పాలు చేశాడట. రాజ్యం, సిరి సంపదలు అన్నీ పోవడంతో బంధువులు కూడా దూరం పెట్టారట. చివరకు నలుడికి భార్య కూడా దూరమైందట. దుర్భర దారిద్ర్యాన్ని అనుభవించాడు. దేశదేశాలు తిరిగి తిరునల్లార్ శని దేవాలయానికి వచ్చి అక్కడి పుష్క రిణిలోస్నానమాచరించి శివుడిని పూజించాడట.

అంతే నలునికి శని బాధలు తొలగిపోయి ఆయన రాజ్యం ఆయనకు దక్కిందట. అందుకే ఈ పుష్కరిణికి 'నలతీర్థం' అని పేరు వచ్చింది.

# అనుమతి లేకుండా నా పేరు వాడతారా?



## - వరల్డ్ టీ20 కాంటినెంట్ కప్ నిర్వాహకులపై శిఖర్ ధావన్ ఆగ్రహం.. చట్టపరమైన చర్యలకు సిద్ధం

**న్యూఢిల్లీ, అక్టోబర్ 14:** టీమిండియా మాజీ క్రికెటర్ శిఖర్ ధావన్ తన అనుమతి లేకుండానే 'వరల్డ్ టీ20 కాంటినెంట్ కప్' టోర్నమెంట్‌లో తన పేరును ఉపయోగించారని ఆరోపించారు. ఈ వ్యవహారంపై నిర్వాహకుల తీరును తప్పుబట్టిన ఆయన, సమస్యను పరిష్కరించేందుకు తమ బృందం తగిన చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు వెల్లడించారు. తనకు తెలియకుండా, తన సమ్మతి లేకుండా టోర్నీలో పాల్గొనే ఆటగాళ్ల జాబితాలో తన పేరును చేర్చడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా స్పందించారు.

**అనధికార ప్రకటనలను నమ్మొద్దు**

వరల్డ్ టీ20 కాంటినెంట్ కప్‌లో తాను పాల్గొంటున్నట్లు ప్రచారం జరగడంపై ధావన్ స్పష్టత ఇచ్చారు. తన పేరు టోర్నమెంట్‌లో పాల్గొనే ఆటగాళ్ల జాబితాలో ఉన్నట్లు గుర్తించానని, అయితే ఇందుకు తన అనుమతి తీసుకోలేదని పేర్కొన్నారు. ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నామని, తమ బృందం తగిన న్యాయపరమైన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. తన అభిమానులు, మీడియా సంస్థలు అధికారిక అనుమతి లేని ప్రకటనలను నమ్మవద్దని, వాటి ఆధారంగా వార్తలు ప్రచారం చేయవద్దని కోరారు.

**ఆసియా వారియర్స్ జట్టుతో వివాదం**

వరల్డ్ టీ20 కాంటినెంట్ కప్‌కు సంబంధించి ఆసియా వారియర్స్ జట్టులో ధావన్ పేరు ప్రకటించడంతో ఈ వివాదం తెరపైకి వచ్చింది. ఈ జట్టులో భారత్‌తో పాటు పాకిస్థాన్, బంగ్లాదేశ్, శ్రీలంక తదితర దేశాలకు చెందిన ఆటగాళ్ల పేర్లు కూడా ప్రచారంలోకి వచ్చాయి. అయితే తన భాగస్వామ్యంపై వచ్చిన ప్రకటనను ధావన్ ఖండించడంతో టోర్నమెంట్ నిర్వహణ, ఆటగాళ్ల అనుమతి వంటి అంశాలపై చర్చ మొదలైంది.

**అంతర్జాతీయ క్రికెట్‌లో విశేష గుర్తింపు**

శిఖర్ ధావన్ భారత క్రికెట్ జట్టులో కీలక ఓపెనర్‌గా గుర్తింపు పొందారు. ముఖ్యంగా వన్డే క్రికెట్‌లో తనదైన ముద్ర వేశారు. భారత్ తరఫున 167 వన్డేలు ఆడి 6,793 పరుగులు సాధించారు. ఇందులో 17 శతకాలు, 39 అర్ధశతకాలు ఉన్నాయి. టెస్టు క్రికెట్‌లో 34 మ్యాచ్‌ల్లో 2,315 పరుగులు చేయగా, టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో 68 మ్యాచ్‌లు ఆడి 1,759 పరుగులు సాధించారు.

**తదుపరి పరిణామాలపై ఆసక్తి**

ప్రముఖ క్రికెటర్ల పేర్లను టోర్నమెంట్ల ప్రచారంలో ఉపయోగించే ముందు వారి అనుమతి తీసుకోవాల్సిన అవసరంపై ఈ ఘటన చర్చకు దారితీసింది. ధావన్ ప్రకటించిన చట్టపరమైన చర్యలు ఏ రూపంలో ముందుకు సాగుతాయి? నిర్వాహకులు ఈ ఆరోపణలపై ఎలాంటి వివరణ ఇస్తారు? అనే అంశాలు ఆసక్తికరంగా మారాయి. ఈ వ్యవహారంలో తదుపరి పరిణామాలు వెల్లడికావాల్సి ఉంది.

### పిచ్‌ను అర్థం చేసుకోకపోవడంతోనే

# సంజూ శాంసన్ ఔట్!



## - అభిషేక్ శర్మ నెమ్మదిగా ఆడటంతో ఒత్తిడికి గురయ్యాడు.. మాజీ క్రికెటర్ పుజారా విశ్లేషణ

**న్యూఢిల్లీ, అక్టోబర్ 14:** వెస్టిండీస్‌తో జరుగుతున్న టీ20 సిరీస్‌లో భారత వికెట్ కీపర్ బ్యాటర్ సంజూ శాంసన్ తక్కువ పరుగులకే ఔట్ కావడానికి గల కారణాలను మాజీ భారత క్రికెటర్ ఛతేశ్వర్ పుజారా విశ్లేషించారు. పిచ్ పరిస్థితులను అర్థం చేసుకోవడానికి సంజూ మరికొంత సమయం తీసుకోవాల్సిందని అభిప్రాయపడ్డారు. మరో ఓపెనర్ అభిషేక్ శర్మ కూడా క్రీజులో కుదురుకునేందుకు సమయం తీసుకోవడంతో సంజూపై ఒత్తిడి పెరిగిందని పేర్కొన్నారు. ఈ కారణంగా వేగంగా పరుగులు సాధించాలనే ప్రయత్నంలో సంజూ వికెట్ కోల్పోయాడని వివరించారు.

**పిచ్ పరిస్థితులను అర్థం చేసుకోవాల్సింది**

వెస్టిండీస్‌తో జరిగిన రెండో టీ20 మ్యాచ్‌లో సంజూ శాంసన్ అద్భుతంగా బ్యాటింగ్ చేసి 82 పరుగులు సాధించాడు. అయితే మూడో టీ20లో మాత్రం ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాడు. కేవలం ఆరు బంతులు ఎదుర్కొని మూడు పరుగులకే వెనుదిరిగాడు. ఈ ప్రదర్శనపై స్పందించిన పుజారా.. బ్యాటర్ క్రీజులోకి వచ్చిన వెంటనే దూకుడుగా ఆడటం కంటే, పిచ్ స్వభావాన్ని అంచనా వేసుకోవడం ముఖ్యమని సూచించారు. అభిషేక్ శర్మ కూడా ప్రారంభంలో వేగంగా పరుగులు చేయలేకపోవడంతో సంజూపై ఒత్తిడి పెరిగిందని చెప్పారు. జట్టు తరఫున పరుగుల వేగాన్ని పెంచాల్సిన పరిస్థితి ఏర్పడటంతో సంజూ ముందుగానే దూకుడుగా ఆడేందుకు ప్రయత్నించాడని, అదే అతడి వికెట్ కోల్పోవడానికి కారణమైందని విశ్లేషించారు. బౌలర్ వేసిన బంతి కూడా బాగుందని, అయినప్పటికీ క్రీజులో మరికొంత సమయం గడిపి ఉంటే సంజూ మెరుగైన ఇన్నింగ్స్ ఆడే అవకాశం ఉండేదని అభిప్రాయపడ్డారు.

**ఇషాన్ కిషన్‌పై ప్రశంసలు**

భారత బ్యాటర్ ఇషాన్ కిషన్ ప్రదర్శనను పుజారా ప్రశంసించారు. మూడో స్థానంలో బ్యాటింగ్‌కు వస్తున్న ఇషాన్.. జట్టు అవసరాలకు అనుగుణంగా ఆడుతున్నాడని పేర్కొన్నారు. టాప్ ఆర్డర్‌లో దూకుడుగా ఆడే బ్యాటర్లకు సహకరిస్తూ పవర్‌ప్లేలో వీలైనన్ని పరుగులు సాధించేందుకు ప్రయత్నిస్తున్నాడని తెలిపారు. ప్రతి మ్యాచ్‌లోనూ బ్యాటర్ భారీ స్కోరు సాధించాల్సిన అవసరం లేదని పుజారా అభిప్రాయపడ్డారు. జట్టు పరిస్థితులకు తగ్గట్టుగా ఆడి 30 నుంచి 40 పరుగులు సాధించినా అది విలువైన సహకారమేనని చెప్పారు. వ్యక్తిగత రికార్డుల కంటే జట్టు విజయానికి ఉపయోగపడే ఇన్నింగ్స్‌లు ఆడటం ముఖ్యమని వివరించారు.

**సిరీస్‌లో భారత్ ఆధిక్యం**

వెస్టిండీస్‌తో జరుగుతున్న ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భారత్ కీలక ఆధిక్యాన్ని సాధించేందుకు ప్రయత్నిస్తోంది. సంజూ శాంసన్ రెండో మ్యాచ్‌లో అద్భుతంగా రాణించినప్పటికీ, తదుపరి మ్యాచ్‌లో తక్కువ పరుగులకే ఔట్ కావడం చర్చనీయాంశమైంది. బ్యాటర్లు పిచ్ పరిస్థితులను అర్థం చేసుకొని, పరిస్థితులకు అనుగుణంగా తమ ఆటతీరును మార్చుకోవాలని పుజారా చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. టీ20 క్రికెట్‌లో దూకుడైన బ్యాటింగ్ ఎంత ముఖ్యమో, సరైన సమయంలో సంయమనం పాటించడం కూడా అంతే అవసరం. ఆరంభంలో వికెట్లు కోల్పోకుండా జాగ్రత్తగా ఆడుతూ, అనంతరం పరుగుల వేగాన్ని పెంచగలిగితే జట్టుకు మెరుగైన ఫలితాలు సాధించే అవకాశం ఉంటుందని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# మళ్లీ ముంబై ఇండియన్స్ కెప్టెన్‌గా రోహిత్ శర్మ!

### ఒక్క సామాజిక మాధ్యమ పోస్ట్‌తో అభిమానుల్లో జోష్.. 2027 ఐపీఎల్‌పై భారీ అంచనాలు

**ముంబై, అక్టోబర్ 14:** ఐపీఎల్‌లో అత్యంత విజయవంతమైన జట్లలో ఒకటైన ముంబై ఇండియన్స్‌లో కెప్టెన్సీ మార్పుపై మరోసారి చర్చ మొదలైంది. భారత స్టార్ క్రికెటర్, హిట్‌మ్యాన్ రోహిత్ శర్మ తిరిగి జట్టు పగ్గాలు చేపట్టనున్నాడనే ప్రచారం క్రికెట్ అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది. 2027 ఐపీఎల్ సీజన్‌లో ముంబై ఇండియన్స్ నాయకత్వ బాధ్యతలను రోహిత్‌కు అప్పగించే అవకాశం ఉందంటూ వార్తలు వెలువడుతున్నాయి. జట్టు సామాజిక మాధ్యమ ఖాతాలో చేసిన ఓ పోస్టు ఈ ఊహాగానాలకు మరింత ఊతమిచ్చింది. అయితే, కెప్టెన్సీ మార్పుపై జట్టు యాజమాన్యం నుంచి అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

**ఒక్క పోస్టుతో మొదలైన చర్చ**

ముంబై ఇండియన్స్ తన సామాజిక మాధ్యమ ఖాతాలో ఆటగాళ్లను ప్రత్యేక పేర్లతో పరిచయం చేస్తూ ఓ పోస్టు చేసింది. అందులో రోహిత్ శర్మను 'కింగ్'గా పేర్కొనడం అభిమానుల దృష్టిని ఆకర్షించింది. ఈ పోస్టును చూసిన అభిమానులు రోహిత్ తిరిగి కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టనున్నాడనే సంకేతంగా భావిస్తున్నారు. దీంతో సామాజిక మాధ్యమాల్లో రోహిత్ కెప్టెన్సీ పునరాగమనంపై చర్చ జోరందుకుంది. అయితే, ఓ పోస్టులో రోహిత్‌కు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వడం మాత్రమే కెప్టెన్సీ మార్పునకు నిర్ధారణ కాదని గమనించాలి. 2027 సీజన్‌కు సంబంధించి ముంబై ఇండియన్స్ యాజమాన్యం తీసుకునే నిర్ణయమే ఈ అంశంపై స్పష్టత ఇవ్వనుంది.



**ఐదు ఐపీఎల్ టైటిళ్లు అందించిన నాయకుడు**

ముంబై ఇండియన్స్ విజయాల్లో రోహిత్ శర్మ పాత్ర ఎంతో కీలకం. అతడి నాయకత్వంలో జట్టు 2013, 2015, 2017, 2019, 2020 సంవత్సరాల్లో ఐదు ఐపీఎల్ టైటిళ్లను కైవసం చేసుకుంది. ఒత్తిడితో కూడిన పరిస్థితుల్లోనూ ప్రశాంతంగా నిర్ణయాలు తీసుకోవడం, ఆటగాళ్లలో ఆత్మవిశ్వాసాన్ని నింపడం రోహిత్ నాయకత్వ ప్రత్యేకతలుగా నిలిచాయి. ఈ విజయాల కారణంగా ముంబై ఇండియన్స్ అభిమానుల్లో రోహిత్‌కు ప్రత్యేక స్థానం ఉంది. అతడు మళ్లీ కెప్టెన్‌గా బాధ్యతలు చేపడితే జట్టు పూర్వ వైభవాన్ని తిరిగి అందుకుంటుందని అభిమానులు ఆశిస్తున్నారు. రోహిత్ అనుభవం, నాయకత్వ సామర్థ్యం జట్టుకు ఉపయోగపడతాయని వారు భావిస్తున్నారు.

**హార్దిక్ పాండ్యా భవిష్యత్తుపై ఉత్కంఠ**

ప్రస్తుతం ముంబై ఇండియన్స్ కెప్టెన్‌గా హార్దిక్ పాండ్యా కొనసాగుతున్నాడు. ఈ నేపథ్యంలో తదుపరి సీజన్‌కు ముందు జట్టు నాయకత్వంలో మార్పులు చోటుచేసుకుంటాయా? హార్దిక్‌నే కొనసాగిస్తారా? లేక రోహిత్‌కు మరోసారి సారథ్య బాధ్యతలు అప్పగిస్తారా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. గత కొన్ని సీజన్లలో ముంబై ఇండియన్స్ ప్రదర్శనలో నిలకడ లేకపోవడం కూడా కెప్టెన్సీపై చర్చకు కారణమవుతోంది. జట్టు యాజమాన్యం భవిష్యత్తు ప్రణాళికల్లో భాగంగా నాయకత్వంపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనేది ఆసక్తికరంగా మారింది. అయితే, హార్దిక్‌ను తప్పిస్తారనే వార్తలకు లేదా రోహిత్ తిరిగి కెప్టెన్ అవుతాడనే ప్రచారానికి ఇప్పటివరకు అధికారిక నిర్ధారణ లేదు.

**అధికారిక ప్రకటన కోసం ఎదురుచూపులు**

2027 ఐపీఎల్ సీజన్‌కు ముందు ముంబై ఇండియన్స్ తీసుకునే నిర్ణయాలపై అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. రోహిత్ శర్మ తిరిగి కెప్టెన్సీ బాధ్యతలు చేపడితే జట్టు వ్యూహాల్లో మార్పులు రావడంతో పాటు అభిమానుల్లో కొత్త ఉత్సాహం నెలకొనే అవకాశం ఉంది. మరోవైపు, ప్రస్తుత నాయకత్వాన్ని కొనసాగించాలని యాజమాన్యం నిర్ణయిస్తే దానికి అనుగుణంగా జట్టు భవిష్యత్తు ప్రణాళికలు రూపొందించనుంది. మొత్తానికి, ఒక్క సామాజిక మాధ్యమ పోస్టుతో మొదలైన ఈ చర్చ ఇప్పుడు ఐపీఎల్ అభిమానుల్లో ఆసక్తికర అంశంగా మారింది. అయితే, ఊహాగానాలకు తెరపడాలంటే ముంబై ఇండియన్స్ యాజమాన్యం నుంచి అధికారిక ప్రకటన రావాల్సిందే.



# కోహ్లీకి ధోనీలా.. స్మృతికి హర్మన్‌ప్రీత్ అండగా నిలవాలి!

### ● భారత మహిళా జట్టు కొత్త కెప్టెన్‌కు సీనియర్ క్రీడాకారిణి మార్గదర్శనం అవసరం: బీసీసీఐ అధ్యక్షుడు మిథున్ మన్హాస్

**న్యూఢిల్లీ, అక్టోబర్ 14:** భారత మహిళా క్రికెట్ జట్టు నాయకత్వ మార్పుపై భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) అధ్యక్షుడు మిథున్ మన్హాస్ కీలక వ్యాఖ్యలు చేశారు. కొత్త కెప్టెన్ స్మృతి మంధానకు మాజీ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ అండగా నిలవాలని ఆకాంక్షించారు. పురుషుల జట్టులో విరాట్ కోహ్లీ కెప్టెన్‌గా ఎదిగే సమయంలో మహేంద్రసింగ్ ధోనీ ఎలా మార్గదర్శనం చేశాడో, అదే విధంగా మహిళా జట్టులో హర్మన్‌ప్రీత్ తన అనుభవాన్ని స్మృతితో పంచుకోవాలని సూచించారు. కెప్టెన్సీ బాధ్యతల నుంచి తప్పుకున్నంత మాత్రాన సీనియర్ ఆటగాళ్లు జట్టుకు దూరం కావాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.

**సీనియర్ల అనుభవం ఎంతో కీలకం**

కెప్టెన్సీ బాధ్యతలను కొత్తవారికి అప్పగించే సమయంలో జట్టులో అనుభవజ్ఞులైన ఆటగాళ్లు ఉండటం ఎంతో అవసరమని మిథున్ మన్హాస్ అభిప్రాయపడ్డారు. నాయకత్వం అనేది అంత సులభమైన విషయం కాదని, ఎంత ప్రతిభ ఉన్న ఆటగాడైనా కొన్ని సందర్భాల్లో క్లిష్టమైన నిర్ణయాలు తీసుకోవాల్సి వస్తుందని పేర్కొన్నారు. అలాంటి సమయంలో సీనియర్ల సలహాలు, సూచనలు కొత్త కెప్టెన్‌కు ఎంతో ఉపయోగపడతాయని వివరించారు. భారత పురుషుల జట్టులో గతంలో అనుసరించిన సంప్రదాయమే మహిళా జట్టులోనూ కొనసాగాలని బీసీసీఐ భావిస్తోందని ఆయన వ్యాఖ్యలను బట్టి స్పష్టమవుతోంది. కొత్త కెప్టెన్ ఒత్తిడిని అధిగమించి జట్టును సమర్థంగా నడిపించేందుకు సీనియర్ ఆటగాళ్ల సహకారం కీలకమని పేర్కొన్నారు.

**గంగూలీ నుంచి ధోనీ.. ధోనీ నుంచి కోహ్లీ**

భారత పురుషుల క్రికెట్ జట్టులో నాయకత్వ మార్పుల సందర్భంగా సీనియర్ ఆటగాళ్లు అందించిన సహకారాన్ని మిథున్ మన్హాస్ ఉదాహరణగా ప్రస్తావించారు. సౌరవ్ గంగూలీ కెప్టెన్సీ నుంచి తప్పుకున్న తర్వాత మహేంద్రసింగ్ ధోనీ నాయకత్వ బాధ్యతలు చేపట్టాడు. ఆ సమయంలో గంగూలీ అనుభవం ధోనీకి ఉపయోగపడింది. అనంతరం ధోనీ కెప్టెన్సీ నుంచి తప్పుకున్నప్పటికీ జట్టులో కొనసాగుతూ విరాట్ కోహ్లీకి మార్గదర్శకత్వం వహించాడు. మైదానంలో ఫీల్డింగ్ ఏర్పాట్లు, బౌలర్ల మార్పులు, నిర్ణయ సమీక్ష విధానం (డీఆర్‌ఎస్) వంటి కీలక సందర్భాల్లో ధోనీ సలహాలు కోహ్లీకి ఉపయోగపడ్డాయి. రోహిత్ శర్మకు కూడా ధోనీ అనుభవం తోడ్పడింది. ప్రస్తుతం శుభ్‌మన్ గిల్ నాయకత్వ బాధ్యతల్లో స్థిరపడేందుకు కోహ్లీ, రోహిత్ వంటి సీనియర్లు తమ అనుభవాన్ని పంచుకుంటున్నారని మిథున్ వివరించారు.

**స్మృతికి హర్మన్‌ప్రీత్ విలువైన ఆస్తి**

భారత మహిళా జట్టు కొత్త కెప్టెన్‌గా స్మృతి మంధాన బాధ్యతలు చేపట్టగా, మాజీ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ జట్టులో సీనియర్ ఆటగాళ్లలో ఒకరిగా కొనసాగుతోంది. ఈ పరిణామం జట్టుకు ప్రయోజనకరమని మిథున్ మన్హాస్ భావిస్తున్నారు. మ్యాచ్ సమయంలో అనూహ్య పరిస్థితులు ఎదురైనప్పుడు కొత్త కెప్టెన్ కొంత అయోమయానికి గురయ్యే అవకాశం ఉంటుందని, అలాంటి సందర్భాల్లో హర్మన్‌ప్రీత్ అనుభవం స్మృతికి అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. సుదీర్ఘకాలంగా అంతర్జాతీయ క్రికెట్‌లో ఆడుతున్న హర్మన్‌ప్రీత్‌కు ఒత్తిడితో కూడిన మ్యాచ్‌లను ఎదుర్కొన్న అనుభవం ఉంది. ఆ అనుభవాన్ని స్మృతితో పంచుకుంటే జట్టు నిర్ణయాలు తీసుకోవడంలో మరింత స్పష్టత ఏర్పడుతుందని క్రికెట్ వర్గాలు భావిస్తున్నాయి. సీనియర్ ఆటగాళ్లు తమ వ్యక్తిగత ప్రదర్శనతో పాటు యువ ఆటగాళ్లకు మార్గనిర్దేశనం చేసినప్పుడు జట్టు సమష్టి విజయాలకు బాటలు పడతాయని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

# బుమ్రాపైనే ఆధారపడతారా?: భారత బౌలింగ్‌పై శ్రీకాంత్ విమర్శలు

న్యూఢిల్లీ: భారత బౌలింగ్ విభాగంపై మాజీ క్రికెటర్ కృష్ణమాచారి శ్రీకాంత్ విమర్శలు చేశారు. జస్ప్రీత్ బుమ్రాపైనే ఆధారపడకుండా, మరింత మంది నాణ్యమైన బౌలర్లను తయారు చేసుకోవాలని సూచించారు. ఒక్క మ్యాచ్‌లో విఫలమైనంత మాత్రాన కుల్దీప్ యాదవ్‌పై నమ్మకం కోల్పోకూడదని అభిప్రా యపడ్డారు. యువ బౌలర్లకు అవకాశాలు కల్పించి, వారిని ప్రోత్సహించాలని పేర్కొన్నారు. కీలక సమయా ల్లో వికెట్లు తీసే బౌలర్లు జట్టుకు అవసరమని స్పష్టం చేశారు.





# ఏడేళ్ల వైవాహిక బంధానికి ముగింపు!

**- భర్త హరి వినయ్‌తో విడాకులు తీసుకున్న బుల్లితెర నటి ఐశ్వర్య పిస్సే**

బెంగళూరు, అక్టోబర్ 14: కన్నడ, తెలుగు బుల్లితెర నటి ఐశ్వర్య పిస్సే తన వైవాహిక జీవితానికి ముగింపు పలికారు. భర్త హరి వినయ్‌తో పరస్పర అంగీకారంతో విడాకులు తీసుకున్నట్లు ఆమె వెల్లడించారు. గత ఏడాదిన్నర కాలంగా తామిద్దరం వేర్వేరుగా ఉంటున్నామని తెలిపారు. తమ వ్యక్తిగత జీవితంపై వస్తున్న వదంతులకు ముగింపు పలికేందుకే ఈ ప్రకటన చేసినట్లు పేర్కొన్నారు.తమ నిర్ణయాన్ని గౌరవించి, వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగించవద్దని ఐశ్వర్య అభిమానులు, సామాజిక మాధ్యమ వినియోగదారులను కోరారు. వీక్షణలు, ఇష్టాలు పెంచుకోవడానికి తప్పుడు కథనాలు సృష్టించడం, సీరియళ్లలోని సన్నివేశాలను నిజ జీవితానికి ముడిపెట్టి ప్రచారం చేయడం సరికాదని హెచ్చరించారు. నిరాధారమైన ఆరోపణలు, పరువు నష్టం కలిగించే ప్రచారం కొనసాగితే చట్టపరమైన చర్యలు తీసుకుంటానని స్పష్టం చేశారు. ఐశ్వర్య పిస్సే కన్నడతో పాటు తెలుగు బుల్లితెరపై కూడా గుర్తింపు పొందారు. 'అగ్నిసాక్షి', 'సర్వమంగళ మాంగల్యం', 'అనురూప', 'గిరిజా కల్యాణం', 'సుందరి' వంటి సీరియళ్లతో ప్రేక్షకులకు చేరువయ్యారు. వ్యక్తిగత జీవితంపై ఊహాగానాలు చేయకుండా, తమ గోప్యతను గౌరవించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# 400 కుటుంబాలకు అండగా రష్మిక మందన్న!

## మూడు నెలలపాటు నిత్యావసర సరుకుల పంపిణీ.. 'అన్నపూర్ణ' పేరుతో సేవా కార్యక్రమం

హైదరాబాద్: ప్రముఖ నటి రష్మిక మందన్న తన గొప్ప మనసును చాటుకున్నారు. ఏకంగా 400 కుటుంబాలకు అండగా నిలుస్తూ, మూడు నెలలపాటు నిత్యావసర సరుకులు అందించనున్నట్లు ప్రకటించారు. 'అన్నపూర్ణ' పేరుతో ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టినట్లు వెల్లడించారు.విజయ్ దేవరకొండతో కలిసి నటించిన 'రణబాలి' సినిమా విడుదలకు సిద్ధమవుతున్న నేపథ్యంలో రష్మిక ఈ నిర్ణయాన్ని ప్రకటించారు. సినిమాలో తాను పోషించిన జయమ్మ పాత్ర తనపై ప్రభావం చూపిందని, అవసరంలో ఉన్నవారికి సాయం చేయాలనే ఆలోచన తనకు ఎప్పటి నుంచో ఉందని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా కుటుంబాల నిత్యావసరాల ఖర్చు తగ్గి, భవిష్యత్తు కోసం కొంత పొదుపు చేసుకునే అవకాశం ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



## నితిన్ సరసన ఆఫియా సయ్యద్.. 'అలియాస్ రుక్మిణి'లో కథానాయిక పరిచయం!

**హైదరాబాద్:** యువ కథానాయకుడు నితిన్ నటిస్తున్న తాజా చిత్రం 'అలియాస్ రుక్మిణి'లో కథానాయికగా బాలీవుడ్ నటి ఆఫియా సయ్యద్ నటిస్తున్నారు. ఈ చిత్రంతో ఆమె తెలుగు చిత్ర పరిశ్రమలోకి అడుగుపెడుతున్నారు. నాని నిర్మాణంలో, 'దండోరా' చిత్రంతో గుర్తింపు పొందిన మురళీకాంత్ దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కుతోంది. తాజాగా చిత్రబృందం రుక్మిణి పాత్రను పరిచయం చేస్తూ ఓ ప్రచార వీడియోను విడుదల చేసింది. అందులో "మా ఆవిడ రుక్మిణి.. చాలా క్రమశిక్షణతో ఉంటుందండీ!" అనే సంభాషణతో పాత్రపై ఆసక్తిని పెంచింది. నితిన్ పాత్రకు రుక్మిణికి మధ్య ఎలాంటి అనుబంధం ఉంటుంది? కథలో ఆమె పాత్రకు ఎంత ప్రాధాన్యం ఉంటుంది? అనే విషయాలపై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది.విభిన్న కథాంశంతో రూపొందుతున్న ఈ చిత్రానికి ఇప్పటికే విడుదలైన ప్రచార దృశ్యాల ద్వారా మంచి ఆసక్తి ఏర్పడింది. ప్రస్తుతం చిత్రీకరణ కొనసాగుతుండగా, డిసెంబర్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది.



# రాష్ట్రపతి భవన్‌లో 'రామాయణం' ప్రత్యేక ప్రదర్శన!

**- నవంబర్ 5న విడుదలకు సిద్ధం**



న్యూఢిల్లీ: ప్రముఖ దర్శకుడు నితేశ్ తివారీ తెరకెక్కిస్తున్న ప్రతిష్ఠాత్మక పౌరాణిక చిత్రం 'రామాయణం'పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రాన్ని నవంబర్ 5న రాష్ట్రపతి భవన్‌లో ప్రత్యేకంగా ప్రదర్శించే అవకాశాలున్నట్లు సమాచారం. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.ఈ చిత్రంలో రణ్‌బీర్ కపూర్ శ్రీరాముడిగా, సాయిపల్లవి సీతాదేవిగా, యశ్ రావణుడిగా నటిస్తున్నారు. సన్నీ డియోల్ హనుమంతుడి పాత్రలో కనిపించనున్నారు. భారతీయ ఇతిహాసమైన రామాయణాన్ని భారీ వ్యయంతో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తెరకెక్కిస్తున్నారు.రెండు భాగాలుగా రూపొందుతున్న ఈ చిత్రంలో మొదటి భాగంపై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. ప్రత్యేక ప్రదర్శనకు అనుమతి లభిస్తుందా? ప్రముఖుల సమక్షంలో చిత్రాన్ని ప్రదర్శిస్తారా? అనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది.



# 'జార్జ్ క్రిష్' చిత్ర బృందానికి పూరి జగన్నాథ్ సర్‌ప్రైజ్!

హైదరాబాద్: ప్రముఖ దర్శకుడు పూరి జగన్నాథ్ తన స్నేహితుడు, దర్శకుడు శ్రీను వైట్లకు అదిరిపోయే సర్‌ప్రైజ్ ఇచ్చారు. శర్వానంద్ కథానాయకుడిగా, శ్రీను వైట్ల దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'జార్జ్ క్రిష్' సినిమా చిత్రీకరణ స్థలానికి పూరి జగన్నాథ్ వెళ్లి చిత్ర బృందాన్ని ఆశ్చర్యపరిచారు.చాలా ఏళ్లుగా స్నేహబంధాన్ని కొనసాగిస్తున్న వీరిద్దరి కలయికతో శ్రీను వైట్ల ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. చాలా కాలం తర్వాత తన స్నేహితుడు చిత్రీకరణ స్థలానికి రావడం ఆనందంగా ఉందని సామాజిక మాధ్యమాల ద్వారా తెలిపారు.ఈ సందర్భంగా పూరి జగన్నాథ్ కూడా చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలియజేశారు. "ఎప్పటికీ నువ్వు నా బెస్ట్ ఫ్రెండ్‌వే భయ్యా.. ఈ సినిమాతో బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందుకోవాలి" అంటూ తన స్నేహితుడిపై అభిమానాన్ని చాటుకున్నారు.ఇద్దరు ప్రముఖ దర్శకుల మధ్య ఉన్న స్నేహబంధం, పరస్పర ప్రోత్సాహం సినీ అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. ఈ సంఘటనకు సంబంధించిన చిత్రాలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి.



# నిరసనలపై బ్రహ్మాజీ వ్యాఖ్యలు.. సామాజిక మాధ్యమాల్లో దుమారం!

**హైదరాబాద్:** ప్రముఖ నటుడు బ్రహ్మాజీ సామాజిక మాధ్యమాల్లో చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారితీశాయి. దేశవ్యాప్తంగా జరుగుతున్న నిరసనలు, ఆందోళనలను ఉద్దేశిస్తూ ఆయన చేసిన పరోక్ష వ్యాఖ్యలపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు."నిరసన తెలపడం ఇప్పుడు కొత్త వృత్తిగా మారిపోయింది" అంటూ బ్రహ్మాజీ చేసిన వ్యాఖ్య ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. నీట్ పరీక్షకు వ్యతిరేకంగా జరిగిన ఆందోళనలు, ఎన్నికల సంఘం ప్రధాన అధికారి జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలంటూ సాగుతున్న నిరసనలను ఎగతాళి చేసేలా ఆయన వ్యాఖ్యలు ఉన్నాయని పలువురు విమర్శిస్తున్నారు.ప్రజా సమస్యలపై విద్యార్థులు, నిరుద్యోగులు, ప్రజలు నిరసన తెలపడం ప్రజాస్వామ్యంలో వారి హక్కు అని నెటిజన్లు పేర్కొంటున్నారు. ఆందోళనకారుల పోరాటాలను తక్కువ చేసి మాట్లాడటం సరికాదంటూ కొందరు అభిప్రాయపడుతున్నారు. బ్రహ్మాజీ తన వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాలని, క్షమాపణ చెప్పాలని మరికొందరు డిమాండ్ చేస్తున్నారు.ఈ వ్యాఖ్యలతో బ్రహ్మాజీ మరోసారి సామాజిక మాధ్యమాల్లో చర్చకు కేంద్రంగా మారారు. అయితే, ఆయన వ్యాఖ్యలపై వస్తున్న విమర్శల